మహిళ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
23-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 173 పేజీలు: 16 వెల: 6.50

దేశంలో ముగిసిన ప్రజాస్వామ్యం: ప్రియాంక గాంధీ 5లో

ప్రధాని మోడీతో పవార్, సుప్రియ భేటీ

# దద్దరిల్లిన పార్లమెంటు



బుధవారం పార్లమెంటులో మాట్లాడుతున్న మంత్రి రిజిజు



మాట్లాడుతున్న ప్రతిపక్షనేత ఖర్గే

## 'నీట్'పై చర్చకు ఒప్పుకొన్న కేంద్రం

### మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేస్తేనే చర్చలన్న ఖర్గే

### విపక్ష సభ్యుల ఆందోళనలతో ఉభయ సభల్లో రభస.. నేటికి వాయిదా

**న్యూఢిల్లీ,జులై 22:** నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, అలాగే సోమవారం నిర్వహించిన బసంసద్ చలో నిరసన సందర్భంగా విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో బుధవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలు తీవ్ర తీవ్రస్థాయి నిరసనల హోరులో కొనసాగాయి. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై సుదీర్ఘ చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మరోసారి స్పష్టం చేసినప్పటికీ, నిరసనలు కొనసాగడంతో లోక్‌సభ, రాజ్యసభ రోజంతా వాయిదా పడ్డాయి. లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ అంశంపై >>2



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్‌వర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు

# భోగాపురానికి రండి

### ఆగస్టు 1న ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించడానికి ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు

### తాజా రాజకీయ పరిస్థితిపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

### జాతీయ మత్స్యబోర్డు కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలని వినతి

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోడీతో సుమారు అరగంటకు పైగా సమావేశమయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజుఅంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానిని సిఎం ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రానికి చెందిన పలు అంశాలను, సమస్యలను సిఎం చంద్రబాబు ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్లారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర దశదిశను మారుస్తుందని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీకి వివ >>2

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ 2లో



# ఇదేం పాలన!

**● గత పదేళ్లలో 152 పేపర్లు లీక్ ● ఒక్కరినైనా శిక్షించలేక పోయారు.. ● విద్యార్థులు న్యాయంగా పోరాడుతుంటే అణిచేస్తారా? ● ధర్మేంద్రను తొలగించండి ● మీడియాతో రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ, జులై 22:** గత పదేళ్లలో 152 పేపర్లు లీక్ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఒక్కరికికూడా శిక్ష పడలేదని ఆయన విమర్శించారు. దేశంలోని విద్యా వ్యవస్థను లోపభూయిష్టంగా తీర్చిదిద్దారంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నీట్ లీక్‌పై సిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రమవుతున్న తరుణంలో బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. విద్యార్థులు న్యాయమైన కారణంతోనే నిరసన తెలుపుతున్నారని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అవినీతిపరుడు, >>2

## చర్చలకు కేంద్ర మంత్రులే రావాలి

### 'కాక్రోచ్' నేతల డిమాండ్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్రంతో చర్చలకు మేము సిద్ధమేనని సిజెపి మరోసారి స్పష్టం చేసింది. అయితే చర్చల కోసం తాము ఎవరి ఇంటికి వెళ్లబోమని తెలిపింది. ఈ మేరకు ఇవాళ కాక్రోచ్ జనతా పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడుతూ రెండో విడత చర్చల కోసం బుధవారం ఉదయం పోలీసులు మళ్లీ మమ్మల్ని సంప్రదించారని >>2



## నీతి ఆయోగ్ కొత్త సిఇఒ అనురాగ్ జైన్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ కొత్త సిఇఒగా మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 1989బ్యాచ్ ఐఎఎస్ అధికారి అనురాగ్ జైన్‌ను నియమించింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ నియామకాలకమిటీ ఆమోదం తెలిపినట్లు సిబ్బంది, శిక్షణ శాఖ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. డిఒపిటి విడుదల చేసిన ఉత్తర్వులప్రకారం.. అనురాగ్ జైన్ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచే ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం ఆయనకు మంజూరైన సేవా పొడిగింపు పూర్తయ్యే వరకు, అనంతరం మొత్తం రెండేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏది ముందుగా వస్తే అంత వరకు ఆయన నీతి ఆయోగ్ సిఇఒగా కొనసాగనున్నారు. అలాగే ఆయన నియామకం తనకు ముందు ఈ పదవిలో ఉన్న సిఇఒకు వర్తించిన అదే నిబంధనలు, షరతుల ప్రకారమే >>2

## తూ.గోలో 4కు చేరిన కొవిడ్ కేసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జులై 22,ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోవిడ్ కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా కొవిడ్ సోకిన ఇరువురు మహిళలకి రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఇందులో ఒకరు అప్పుడే డెలివరీ పోసుకున్న పసిబాలింత.అయితే తల్లికి పోజిటివ్ అయినా పసికందుకి మాత్రం నెగిటివ్. వారం కిందట జిహెచ్‌లోని మాతా శిశు విభాగంలో ఆమె పురుడు పోసుకున్నారు. ఆమెకు జ్వరం జలుబు తగ్గకపోవడంతో కొవిడ్ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. దీంతో ఆమెను ప్రత్యేక వార్డులోఉంచి చికిత్స అందిస్తున్నారు. కాగా మరొకరు 54 యేళ్ల మహిళ.నాలుగు రోజుల నుంచి దగ్గు తగ్గిపోవడంతో జిజిహెచ్ ఓపికి వచ్చారు. వైద్యులు ఆర్టిపిసిఆర్ చేయగా పాజిటివ్ అని తెలిసింది. 8 మందికి ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయగా ఇద్దరు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలినట్లు నిర్ధారణ అయింది.

కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో జిజిహెచ్‌లో ప్రత్యేక వార్డులను కేటాయించారు. మాస్కులు ధరించాలని జన సమూహాల్లోకి వెళ్లవద్దని నిత్యం చేతులు శుభ్రం చేసుకోవడంతో పాటు శాని టైజర్ వాడాలని భౌతిక దూరం పాటించాలని వైద్యులు సూచించారు.కాగా రాజమండ్రిలో మొదటి కరోనా 21 ఏళ్ల యువకుడిక పాజిటివ్. రాజమండ్రి జిల్లా ఆస్పత్రిలో చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడడంతో ఆ యువకుడు డిస్ చార్చి అయ్యారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

### వేతన సవరణ కమిషన్, ఐఆర్, పెండింగ్ డిఎలు తదితర డిమాండ్లపై సుదీర్ఘ చర్చలు

### 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఐదుగంటలు పైగా చర్చించిన మంత్రుల బృందం



బుధవారం సచివాలయంలో ఉద్యోగ సంఘాల భేటీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్,మంత్రులు అనగాని, సత్యకుమార్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలను సాధ్యమైనంత వరకూ పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక,వాణిజ్య,శాసన సభ వ్యవహారాలశాఖామంత్రి పయ్యావుల కేశవ్ ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. బుధవారం ఎపి సచివాలయంలో 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆయన నేతృత్వంలోని మంత్రుల బృందం సమావేశమై సుమారు 5గం.ల పాటు ఉద్యోగుల సమస్యలను తెలుసుకుంది. సమావేశ అనంతరం ఆర్థిక మంత్రి మాట్లాడుతూ 21 ఉద్యోగ సంఘాల నుండి అన్ని సమస్యలను తెలుసుకున్నామని వాటన్నిటినీ క్రోడీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకూ ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా వేతన సవరణ కమీషన్‌ను ఏర్పాటు, ఐఆర్ ప్రకటన,పెండింగ్ డిఎలు,ఇతర పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలనే డిమాండ్లు అన్ని ఉద్యోగ సంఘాల నుండి వచ్చాయని వాటన్నిటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

ఉద్యోగులు వేరు ప్రజా ప్రతినిధులు వేరు కాదని ఇరువురు కలిసి పని చేస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిపథంలో ముందుకువెళుతుందని అన్నారు. ఉద్యోగులపై చేసే ఖర్చును ప్రభుత్వం భారంగా పరిగణించడం లేదని పెట్టుబడిగానే భావించడం జరుగుతోందని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల ధృక్పదంతోనే కంట్రిబ్యూటరీ ఫెన్సన్ స్కీమ్ నుండి ఓల్డ్ ఫెన్సన్ స్కీమ్‌కు మార్చిందని అన్నారు.అదే విధంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా 60 నుండి 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును పెంచిందని చెప్పారు. గత ప్రభుత్వంనుండి వారసత్వంగా పెద్ద ఎత్తునవచ్చిన అప్పులభారంనుండి రాష్ట్రాన్ని ఏవిధంగా బయటకు తేవాలనే దానిపై ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని ఇందుకు కేంద్ర ప్రభుత్వంకూడా తగిన సహాయం అంది స్తోందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయంటేనే ఈప్రభుత్వ వచ్చాక రాష్ట్రం ఆర్థికంగా ఏవిధంగా ముందుకు వెళుతుందో అర్థం అవుతోందని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ >>2



## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్టు

### కుమారుడు ఆరవ్‌వర్మ కేసు

**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త :** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కాశీబుగ్గ జిఎంఇ కాలనీలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పలరాజు కుమారుడు సీదిరి ఆరవ్ వర్మ ఇటీవల కాశీబుగ్గలో టూవీలర్‌తో గొర్రెల కాపరిని ఢీకొట్టి ఆయన మృతికి కారణమైన కేసులో రిమాండ్‌లో ఉన్నారు. తన కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించిన అభియోగాలపై అప్పలరాజుపై కేసు నమోదుచేశారు. మాజీ మంత్రి సీదిరి కుమారుడు హిట్ అండ్ రన్ కేసులో అప్పలరాజు ఎ3గా ఉన్నారు. సీదిరి ఆరవ్ వర్మ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సోంపేట కోర్టు తిరస్కరించింది. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఇంటిని పోలీసులు చుట్టుముట్టి అరెస్ట్ చేశారు.

# నీటి ఎద్దడి రానివ్వొద్దు

### అమరజీవి జలధార మెగా మంచినీటి పథకాల అమలు

### వేగంపుంజుకొన్న పల్నాడు-ప్రకాశం జల్‌జీవన్ మిషన్: డి.సిఎం పవన్



**విజయవాడ,జులై 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ఈసారి రాష్ట్రవ్యాప్తంగా అధిక ప్రాంతాలు మంచినీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిఎద్దడి తీవ్రంగాఉండే పల్నాడు-ప్రకాశం లాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు-ప్రకాశం ప్రాంతాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు.

బుధవారం పల్నాడు-ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పురోగతిని ఆర్.డబ్ల్యూ.ఎస్. >>2



బుధవారం మంగళగిరిలో లబ్ధిదారులకు పట్టాలు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి నారా లోకేష్

## 3 వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు

### మంగళగిరి, తాడేపల్లి మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి లోకేష్

### నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**విజయవాడ. జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, రాష్ట్రమంతా ఈ నియోజకవర్గం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. 'మన ఇల్లుమన లోకేష్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన బుధవారం మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది లబ్ధిదారులకు >>2



బుధవారం విజయవాడలో పరస్పరం దాడులు చేసుకుంటున్న బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు

# కాంగ్రెస్, బిజెపి బాహాబాహీ

### ఢిల్లీ ఘటనలకు ప్రతిస్పందనగా విజయవాడలో ఆందోళనలు జరిపిన రెండు పార్టీల నేతలు

### కర్రలతో కొట్టుకొన్న రెండు వర్గాలు

### ఆంధ్రరత్న భవన్ ముట్టడికి యత్నం

**విజయవాడ, జులై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక నివాసం లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనల ప్రభావం ఎపిలోనూ ప్రతిధ్వనించింది. దీనికి నిరసనగా విజయవాడలో బిజెపి నాయకులు భారీఎత్తున రోడ్లపైకివచ్చి ధర్నా నిర్వహించారు. వారిని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో తీవ్రస్థాయిలో ఘర్షణ చెలరేగింది. నడిరోడ్డు మీద బాహాబాహికి దిగారు. కర్రలతో కొట్టుకునేంత వరకూ వెళ్లింది. కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ విజయవాడలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీశారు. ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ హింసాత్మక వాతావరణానికి కారణమైందంటూ ఆరోపించారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు

# దద్దరిల్లిన పార్లమెంటు

>> ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చర్చ ఏ నిబంధన కింద, ఎప్పుడు, ఎంతసేపు నిర్వహించాలన్నది అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సంప్రదించిన అనంతరం స్పీకర్ నిర్ణయిస్తారని చెప్పారు. ఈ అంశంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని, అందుకే సమగ్ర చర్చకు సిద్ధమని రిజిజు పేర్కొన్నారు. యువతకు సంబంధించిన కీలక అంశాలను పార్లమెంట్‌లోనే చర్చించాలే తప్ప వీధుల్లో ఆందోళనలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. అంతకుముందు కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఉదయం స్పీకర్ ఓంబిర్లాను ఆయన ఛాంబర్‌లో కలిసి చర్చలు జరిపారు. ఇక కాంగ్రెస్ నాయకుడు కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, నీట్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి సమయంలో సభలోని ఇతర కార్యక్రమాలన్నింటినీ పక్కనపెట్టి ఈ అత్యవసర అంశానికే ప్రాధాన్యం ఇవ్వాలని వేణుగోపాల్ పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలిపిందని, ప్రతిపక్షం సభా కార్యక్రమాలను అడ్డుకోవడం కంటే చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత ప్రయోజనాలు దెబ్బతింటే ప్రతిపక్షం ప్రజల మధ్యకు వెళ్లి నిరసనలు చేపట్టడం సహజమేనన్నారు. నిరసనల్లో ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆడబిడ్డలు దుస్తులు చించేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇదేనా మనం ఆడబిడ్డలకు ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. హౌస్‌లో బిజెపి, కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతుండగా తనను మాట్లాడనివ్వలేదని అఖిలేశ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగితే, ప్రతిపక్షాలు కూడా వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టక తప్పదని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష ఎంపీలు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ హక్కులను అడుగుతున్నారని ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. ఇదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించడంతో లోక్‌సభను రోజంతా వాయిదా వేశారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు జంతర్ మంతర్ తదితర ప్రాంతాల్లో నిరసనకారులపై పోలీసులు తీసుకున్న చర్యలకు నిరసనగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి సభకు హాజరయ్యారు. రాజ్యసభలో కూడా కిరెన్ రిజిజు ప్రభుత్వం వైఖరిని పునరుద్ఘాటించారు. నీట్ పేపర్ లీక్‌తో పాటు అన్ని ముఖ్యమైన అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే ఏ నిబంధన కింద చర్చ నిర్వహించాలన్నది సభాపతి నిర్ణయిస్తారని తెలిపారు. సభ ప్రారంభమైన నాటి నుంచే ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని చెబుతోందని, అయితే ప్రతిపక్షం వరుసగా సభను అడ్డుకోవడం వల్ల పేపర్ లీక్ తర్వాత ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించే అవకాశం లేకుండా పోతోందని రిజిజు ఆరోపించారు. సభా నాయకుడు జెపి నడ్డా కూడా ప్రతిపక్ష తీరును తీవ్రంగా విమర్శించారు. ఇండియా కూటమి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ పార్లమెంట్ గౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. నీట్ పేపర్ లీక్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, ఈ అంశంపై రూల్ 267 కింద చర్చ జరగాలని, అంతకుముందే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమ ఏకైక డిమాండ్ ధర్మేంద్రప్రధాన్ రాజీనామా అని చెపుతూ మంత్రి రాజీనామా తర్వాతనే చర్చకు స్పందిస్తామని స్పష్టంచేసారు. ఉప సభాపతి హరివంశ్ స్పందిస్తూ, గత నాలుగుదశాబ్దాల్లో అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే రూల్ 267ను ఉపయోగించారని గుర్తుచేశారు. అయినా ప్రతిపక్ష సభ్యుల నిరసనలు కొనసాగడంతో రాజ్యసభను కూడా రోజంతా వాయిదా వేశారు.

## చర్చలకు కేంద్ర మంత్రులే రావాలి

>> చెప్పారు. కేంద్ర మంత్రి జెపి నడ్డా మీతో మాట్లాడాలనుకుంటున్నారని చెప్పి ఆయన నివాసానికి రమ్మని ఆహ్వానించినట్లు తెలిపారు. కానీ ఈ ఆహ్వానాన్ని తాము స్పష్టంగా తిరస్కరించినట్లు సౌరవ్ దాస్ వెల్లడించారు. మేము ఎవరి ఇంటికి, ఆఫీస్‌కు వెళ్లేదే లేదని కేంద్ర మంత్రులు, ప్రభుత్వం మాతో చర్చలు జరపాలంటే ఇకపై జంతర్ మంతర్ వద్దకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక్కడ జనతా దర్బార్ జరుగుతోందని ప్రజల ముందుకు వచ్చి చర్చలు జరపాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సౌరవ్ దాస్ తాము చదువుకున్న వ్యక్తులమేనని తాము పట్టుదలకు పోయే వ్యక్తులం కాదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు చర్చల కోసం జంతర్ మంతర్ వద్దకు వస్తే తమ భద్రతపై ఏదైనా ఆందోళన ఉంటే జంతర్ మంతర్ సమీపంలోని ఏదైనా తటస్థవేదికగా సమావేశమయ్యేందుకు మేము సిద్ధమేనన్నారు. ఈ విషయంలో కేంద్రం సమాధానం కోసం వేచి చూస్తున్నామని వెల్లడించారు. అలాగే మా డిమాండ్లను ఆమోదించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉండాలని అర్థం లేని చర్చల కోసం మమ్మల్ని పిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మా సమయం చాలా విలువైనది. వేలాది మంది ప్రజలు ఇప్పటికీ ఈ నిరసనలో పాల్గొంటున్నారు, వారిని సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కూడా మాపై ఉందని తెలిపారు. .ప్రభుత్వం నిజంగా మాతో చర్చలు జరిపే ఉద్దేశంతో ఉందో లేదో ముందుగా స్పష్టం చేయాలని సౌరవ్ దాస్ డిమాండ్ చేశారు.

## నీతి ఆయోగ్ కొత్త సిఇఓ అనురాగ్ జైన్

>> ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పరిపాలనా సేవలో విస్తృతమైన అనుభవం ఉన్న అనురాగ్ జైన్ ప్రస్తుతం మధ్యప్రదేశ్ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జైన్ పదవీ విరమణ ఆగస్టు 31, 2025న జరగాల్సి ఉంది. అయితే ఆయన అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఒక సంవత్సరం పొడిగింపును మంజూరు చేసింది. ఈ పొడిగింపుతో ఆయన పదవీకాలం ఆగస్టు 31, 2026 వరకు కొనసాగుతుంది. నీతి ఆయోగ్ సిఇఓగా ఆయన నియామకాన్ని దేశ విధాన రూపకల్పన ప్రక్రియలో ఒక ముఖ్యమైన పరిపాలనా మార్పుగా పరిగణిస్తున్నారు.

# భోగాపురానికి రండి

>> రించారు. గతంలో వెనుకబడిన ఈ ప్రాంతం అనుహ్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎపిలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు ఎప్పటికప్పుడు సహకారం అందించేందుకు వీలుగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. అమరావతిలోని నెక్కల్లు గ్రామంలో 7.89 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఎఫ్‌డిబి ప్రాంతీయ కార్యాలయం, శిక్షణ కేంద్రం, పార్క్, ప్రజల సందర్శనార్థం అక్వేరియం ఏర్పాటు కోసం కేటాయించామన్నారు. తక్షణం ఈ భూమిని స్వాధీనం చేసుకుని నిర్మాణాలు ప్రారంభించాలని సిఎం కోరారు. 2028 నాటికల్లా ప్రాంతీయ కార్యాలయం, అక్వేరియం, శిక్షణా కేంద్రాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ ప్రాంతీయ కేంద్రం బ్లూ ఎకానమీ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారుతుందన్నారు. డిజిఎఫ్‌టి ద్వారా క్రమబద్ధీకరించాలని కోరారు. ఈక్వెడార్ నుంచి అమెరికా, చైనా, యూరోప్ లాంటి దేశాలకు ఎగుమతులు పెరగటంతో అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు గణనీయంగా పడిపోయాయని తెలిపారు. దేశంలో ఫిష్ మీల్ లభ్యతను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని సిఎం కోరారు. ప్రస్తుతం రొయ్యల ఫీడ్‌లో ఉపయోగించే చేప పొడిని 5శాతం ప్రోత్సాహకాలతో ఎగుమతికి అనుమతిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కారణంగా దేశీయ ఫీడ్ తయారీ దారులు ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. డిజిఎఫ్‌టి ద్వారా ఎగుమతులను నియంత్రించాలన్నారు. దేశీయ రొయ్యల ఫీడ్ తయారీ దారుల అవసరాలు తీరిన తర్వాతే ఎగుమతులకు అనుమతించాలని కోరారు. జిఎం సోయాబీన్ మీల్ దిగుమతికి కూడా అనుమతి ఇవ్వాలన్నారు. ఎపి నుంచి ఎఫ్‌సివి పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. లక్షలాది మంది రైతు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించేందుకు దోహదపడుతోందని సిఎం వెల్లడించారు. దేశంలోని పొగాకు ఉత్పత్తిలో ఎఫ్‌సివి పొగాకు 70 శాతం మేర ఎగుమతి అవుతోందని సిఎం వెల్లడించారు. జింబాబ్వే, టాంజానియా లాంటి దేశాల్లోని ఎగుమతి దారులకు ఆయా దేశాలు రాయితీలు, సుంకాల మినహాయింపు ఇస్తున్నాయని తెలిపారు. భారతీయ పొగాకు ఎగుమతిదారులకు ఎలాంటి మద్దతు లేకపోవటంతో తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగస్టు 2021లో రోడ్‌టెప్ పథకం కింద టీ, కాఫీ, మసాలా దినుసులు లాంటి వ్యవసాయ వస్తువులను చేర్చినప్పటికీ... ప్రాసెస్ చేయని పొగాకును (హెచ్ఎస్ కోడ్ 2401) మాత్రం ఈ జాబితాలో చేర్చలేదన్నారు. సమాన వడ్డీ పథకం, నిర్యాత్ ప్రోత్సాహన్ లాంటి పథకాల కింద ఎఫ్‌సివి పొగాకుకు సబ్సిడీ లేకపోవటంతో ఎగుమతిదారులకు భారం పడుతోందని సిఎం వివరించారు. తక్షణమే ప్రాసెస్ చేయని పొగాకు (హెచ్ఎస్ కోడ్ 24012401 10, 2401 20,2401 30) రకాలను ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో పాటు,ఇతరప్రయోజనాలు వర్తింపజేయాలని సిఎం కోరారు. ప్రధాని మోడీకి తన పాటుగా వచ్చిన ఎంపీలను సిఎం చంద్రబాబు పరిచయం చేసారు.పోలవరం ప్రాజెక్ట్,అమరావతి నిర్మాణం వేగంగా జరిగేందుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందివ్వాలని కోరారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఉన్న లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అంటూ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధానికి సిఎం పరిచయం చేయగా అప్పలనాయుడు నాకు తెలుసు. అయన రోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారని ప్రధాని బదులిచ్చారు. ఈ సమావేశంలో సిఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్, శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రధానిని కలిశారు.

## నీటి ఎద్దడి రానివ్వొద్దు

>> అధికారులు వివరించారు. రెండు మెగా ప్రాజెక్టుల అంచనా వ్యయం దాదాపు రూ. 2,500 కోట్లు కాగా, అందులో రూ. 1,290 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో, 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పనులు 40 శాతానికి పైగా పూర్తయ్యాయి.

119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్ రిజర్వాయర్ పనులు పురోగన్నాయి. ప్రకాశం వాటర్ గ్రిడ్ పథకం కింద ఇప్పటి వరకు 53 కిలోమీటర్ల మేర పైపు లైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు.రూ. 1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకాన్ని 235 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించగా, ఇప్పటికే 152 కిలోమీటర్ల మేర పైపు లైన్ నెట్వర్క్ పూర్తయ్యింది. ఇన్ టేక్ వెల్స్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ. 95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు వివరించారు.

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులుపడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారంగా మారనున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు చాలా కీలకమైనవి. వీటి నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ మంచి నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి. గ్రామాల మధ్య పైపు లైన్ల నిర్మాణం, అటవీ అనుమతులు లాంటి సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయండి. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ కార్యకలాపాలను సాధ్యమైనంత వేగంగా ముందుకు తీసుకువెళ్లాలి. భుజం శస్త్ర చికిత్స నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత పనుల పురోగతిని పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి పర్యటనలు చేపడతాను. స్వయంగా పనుల నాణ్యతను పరిశీలిస్తా. జల్ జీవన్ మిషన్ పనుల్లో అలసత్వానికి తావివ్వొద్దు. పల్నాడు, ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు పూర్తయితే ఈ రెండు ప్రాంతాల పరిధిలోని సుమారు 10 నియోజకవర్గాల పరిధిలో 16 లక్షల మందికి పైగా ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత ఏర్పడుతుంద"న్నారు.

## ఇదేం పాలన!

>> అసమర్థుడని రాహుల్ గాంధీ ఆరోపించారు. మన అతిపెద్ద ఆస్తి అయిన భారతదేశ విద్యా వ్యవస్థను విద్యాశాఖ మంత్రి నాశనం చేస్తున్నారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇది న్యాయమైన డిమాండ్. ప్రధాన్ ఒక అవినీతిపరుడు, అసమర్థుడు. ఈ గందరగోళం మొత్తానికి ప్రతీక. ఆయనను తప్పక తొలగించాలని అన్నారు. మరోవైపు గత 10 ఏళ్లలో కనీసం 152 పేపర్ లీక్‌లు జరిగాయని, వాటిపై ఎటువంటి జవాబుదారీతనం లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ లీక్‌లు కోట్లాది మంది విద్యార్థులపై ప్రభావం చూపాయి. గత పదేళ్లలో పేపర్ లీక్ కేసుల్లో ఎవరికీ శిక్ష పడలేదు. విద్యార్థులు దీనిని ప్రశ్నిస్తున్నారు అని అన్నారు. అయితే పేదలు, మధ్యతరగతి ప్రజలకు విద్యా వ్యవస్థ అందుబాటులో లేకుండా పోయిందని రాహుల్ అన్నారు. నీట్ కోచింగ్ కోసం దేశవ్యాప్తంగా అభ్యర్థులు ఏటా రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దేశ వార్షిక విద్యా బడ్జెట్ అయిన రూ. 1.4 లక్షల కోట్లతో ఇది దాదాపు సమానమని గుర్తు చేశారు.

### వారం - వర్జ్యం

23-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
నవమి ఉ.7.04, విశాఖ రా.1.43
వర్జ్యం : లేదు
దు.ఉ.10.04-ఉ.10.56,
2) మ.3.15-సా.4.07
శుభసమయం : ఉ.8.00-9.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:** ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు జాగ్రత్తలు పాటించడం వలన లాభపడతారు. వాహన సౌలభ్యం కలదు.

**మిథునం:** పంతాలు వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగిన సూచన. బంధువుల కలయిక.

**కర్కాటకం:** రెండు మూడు విధాలుగా ధనలాభం పొందుతారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**సింహం:** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు. పెండింగ్ లోని కోర్టు వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి.

**కన్య :** బంధువులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించవలసి వస్తుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**తుల:** మీరు ఏర్పరచుకున్న సౌకర్యాలను కలుషితం చేసే యత్నాలు జరుగుతాయి. జాగ్రత వహించండి. ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి తో మాట్లాడే టప్పుడు సంయమనం పాటించండి. వ్యాపారానుకూలత బాగుంటుంది.

**ధనుస్సు:** ఎంత ప్రయత్నించినా పనులు అనుకున్న విధంగా పూర్తికావు. ఆర్థిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు.

**మకరం:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆస్తి వివాదాలు చికాకుకలిగిస్తాయి.

**కుంభం:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. అనాథ బాలలకు డబ్బు రూపేణా మీ వంతు సహాయాన్ని అందిస్తారు.

**మీనం:** అధిక శ్రమను పంచుకొనడానికి నమ్మకస్తులైన వారిని ఎన్నుకొని బాధ్యతలను అప్పగిస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం మనిలాలో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి పెన్నీవాంగ్‌తో భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్

## కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి భేటీ

**విజయవాడ, జూలై 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం చంద్రబాబునాయుడు అయ్యారు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం చంద్రబాబు చర్చించారు. సముద్రంలో వృథాగా పోయే నీటిని వాడుకోవడం ఉత్తమమని సిఎం సూచించారు. శ్రీశైలం నుంచి అనుసంధానిస్తే గ్రావిటీ ద్వారా కావేరికి నీరు చేరి ఖర్చు తగ్గుతుందన్నారు. అది కుదరకపోతే బనకచర్ల నుంచి ప్రాజెక్టు చేపట్టాలని కోరగా, అధికారులు సానుకూలత తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ అనుసంధాన భారం తగ్గుతుందని సిఎం వివరించారు. అలాగే పోలవరం ఎడమ కాలువను శ్రీకాకుళం వరకు పొడిగించాలని ఆయన కోరారు. అయితే మహానది వంశధారతో ఆ ప్రాంతానికి ప్రయోజనం ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ నదుల అనుసంధానంపై మిగతా రాష్ట్రాలను ఒప్పించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. దీనిపై రెండు మూడు వారాల్లోనే భాగస్వామ్య రాష్ట్రాల సిఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తామని మంత్రి పాటిల్ హామీఇచ్చారు. అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రాల ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమని, సముద్రంలోకి నీరు వృథాగా పోయే కంటే ఉపయోగించుకుంటే మంచిదని సిఎం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అన్ని రాష్ట్రాలతో భేటీ ప్రతిపాదనను కేంద్రమంత్రి సి.ఆర్.పాటిల్ అంగీకరించారు.

## కాంగ్రెస్, బిజెపి బాహాబాహీ

>> రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పార్టీ భవనంలోకి దూసుకెళ్లడానికి ఎగబడ్డారు. పోలీసులు అడ్డుకున్నా లెక్క చేయలేదు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చాయి. పార్టీ కార్యాలయం ముట్టడిని అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. కాంగ్రెస్ నాయకులు ప్రతిఘటించడంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇది కాస్తా పరస్పర తోపులాటకు దారితీసింది. ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు నెట్టుకుంటూ భౌతిక దాడులకు దిగారు. పార్టీ జెండాలను పట్టుకున్న కర్రలతో పరస్పరం కొట్టుకున్నారు.పరిస్థితి చేజారిపోతుండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న విజయవాడ నగర పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. ఘర్షణ పడుతున్న ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను విడదీసేందుకు పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. గొడవ మరింత పెరగకుండా నిరసనకారులను బలవంతంగా చెదరగొట్టారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని నగర పోలీసు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్, బిజెపి కార్యాలయాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

>> ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను వీలైనంత వరకూ చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.వివిధ ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించి ప్రభుత్వ స్థాయిలో వీలైనంత మేరకు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు పాల్గొనగా, రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు,వినియోగ దారుల వ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వర్చువల్‌గా పాల్గొన్నారు.ఇంకా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు శశి భూషణ్ కుమార్,యంటి.కృష్ణబాబు,ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,కార్యదర్శులు వాడ్రేవు వినయ్ చంద్,వీరపాండ్యన్ తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల తరపున ఎపి ఎన్జిజిఓ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.రామకృష్ణ,ఎపి రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.సూర్యనారాయణ,ఎస్టియు ఎపి అధ్యక్షులు సాయి శ్రీనివాస్,ఎపి యుటిఎఫ్ ఎన్. వెంకటేశ్వర్లు,ఎపి పిఆర్టియు ఎం.కృష్ణయ్య,ఎపిటిఎఫ్ జి.హృదయరాజు తదితరులు పాల్గొన్నారు.

### అమరావతి రైల్వే లైన్:

## భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు

### - మంత్రి నారాయణ

**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైల్వేలైన్‌కు భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు కేటాయిస్తామని మంత్రి నారాయణ అన్నారు. రైల్వే లైన్, అవుటర్ రింగ్ రోడ్, కొండవీటి వాగు విస్తరణకు భూములు సమీకరించేందుకు గుంటూరు జిల్లా తాడికొండలో గ్రామసభ నిర్వహించారు. 3 ప్రాజెక్టులకు కలిపి తాడికొండ గ్రామ పరిధిలో 4,000 ఎకరాలకుపైగా సమీకరించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిపై రైతుల అభిప్రాయాలు, అభ్యంతరాలను మంత్రి నారాయణ తెలుసుకున్నారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై రైతులు సందేహాలు లేవనెత్తారు. భూసమీకరణతో పాటు భూసేకరణకు కూడా అవకాశం కల్పిస్తే తమ ఇష్టం వచ్చిన విధానాన్ని ఎంచుకుంటామని కొందరు రైతులు తెలిపారు. ఇద్దరు రైతులు గ్రామసభలోనే భూసమీకరణకు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ పత్రాలు అందజేశారు. అమరావతి రైల్వేలైన్‌కు భూములిచ్చే రైతులకు రాజధాని సమీపంలో ప్లాట్లు కేటాయిస్తామని మంత్రి నారాయణ అన్నారు. రైతుల అభ్యంతరాలన్నింటినీ నోట్ చేసుకున్నామని మంత్రి నారాయణ ఈ సభలో స్పష్టం చేశారు.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు కేసు తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**విజయవాడ, జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రతిపాదిత సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ రహదారి నిర్మాణంపై గతంలో విధించిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పూర్తయింది. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం, తుది తీర్పు వెలువడే వరకు వివాదాస్పద భూమి విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది.ఈ పిటిషన్‌పై జస్టిస్ రవీంద్రనాథ్ తిలకరి, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలువినిపిస్తూ.. కోర్టు విధించిన మధ్యంతర ఉత్తర్వుల వల్ల కీలకమైన రహదారి నిర్మాణపనులు నిలిచిపోయాయని, దీనివల్ల ప్రాజెక్టు ఆలస్యమవుతోందని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్టే ఉత్తర్వులను తొలగించాలని ఆయన కోరారు.

## దేశ వ్యతిరేక శక్తులకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్

### బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్తప్రతినిధి:** నీట్ పరీక్ష అంశంపై ప్రారంభమైన ఢిల్లీ నిరసనలు దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తోందని విమర్శించారు. విజయవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఢిల్లీలో సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన నిరసనల్లో అర్బన్ నక్సల్స్, దేశ విద్రోహ శక్తులు చొరబడ్డాయని మాధవ్ ఆరోపించారు. ఆర్టికల్-370 రద్దును వ్యతిరేకించడం, పార్లమెంట్ దాడి కేసు నిందితుడు అఫ్జల్ గురు ఉరితీతను ప్రశ్నించడం, దేశాన్ని ముక్కలు చేస్తామంటూ నినాదాలు చేసే శక్తులకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అండగా నిలవడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంపై దాడి యత్నం దేశంపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని మాధవ్ పేర్కొన్నారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాల ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చిందన్నారు. విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు గుడ్లతో, కర్రలతో దాడి చేయడం వారి హింసాత్మక రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో 150కు పైగా పేపర్ లీకులు జరిగిన విషయాన్ని కాంగ్రెస్ మరచిపోయిందని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన వెలుగులోకి రాగానే బాధ్యులపై మోదీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని అరెస్టులు చేసిందన్నారు.

# 3 వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు

>> శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**భారీ మెజారిటీతోనే భారీ అభివృద్ధి**

ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు 91 వేల ఓట్ల భారీ మెజారిటీ కట్టబెట్టారని, ఆ విజయమే తనకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసేందుకు కొండంత బలాన్ని ఇస్తోందని లోకేష్ అన్నారు. "మీరిచ్చిన ఈ అఖండ విజయం వల్లే నేను కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి నిధులు తీసుకురాగలుగుతున్నా. మంగళగిరి ప్రజలే నా కుటుంబం. ఇక్కడ నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేకపోయినా, మీ అందరినీ చూస్తుంటే నా సొంతవారిని చూసినట్లే ఉంటుంది"అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు.

**మోడల్ నియోజకవర్గమే లక్ష్యం**

మంగళగిరిని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు లోకేష్ తెలిపారు. నియోజకవర్గంలోని భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూ.1800 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కేంద్రం నుంచి ఛాలెంజ్ ఫండ్, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ నిధులతో ఈ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. దీంతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, మూసేసిన అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, పైప్‌లైన్ గ్యాస్ వంటి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నిడమర్రు స్కూలులో సీటు కోసం ఒక తల్లి తనతో వాదించడం ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

**మలివిడతలో 2,634మందికి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్..**

'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో భాగంగా వరుసగా రెండోరోజు కూడా మంత్రి లోకేష్ 6 గంటలపాటు నిలబడి పట్టాలు పంపిణీ చేశారు. రెండో రోజున ఉదయం 9.30గంటలనుంచి మధ్యాహ్నం 3.30గంటలవరకు 6గంటలపాటు సికె కన్వెన్షన్ వేదికపైనుంచి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. తొలిరోజున 1331మందికి, రెండోరోజున 1303మందికి మొత్తంగా 2,634 మందికి నూతన పట్టాలు అందజేసారు.మలివిడతలో మంత్రి లోకేష్ అందజేసిన పట్టాల మార్కెట్ విలువ సుమారు రూ.1000 కోట్లుగా ఉంది. రెండోరోజు కూడా ఓపికగా నిలబడి పట్టాలు అందించిన లోకేష్... పలువురు దివ్యాంగ లబ్ధిదారులకు వేదిక కిందకు దిగి వెళ్లి పట్టాలను అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి లబ్ధిదారు, వారి కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. తొలివిడత గత ఏడాది ఏప్రిల్ నెలలో 3,003 మందికి పట్టాలు అందజేశారు. 2029లోగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న ప్రతి లబ్ధిదారుడికి పట్టాలు అందజేస్తానని గత ఎన్నికల సమయంలో యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవిన్యూ, అటవీ, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రైల్వే తదితర శాఖలకు చెందిన భూముల్లో పేదలు దాదాపు మూడు దశాబ్దాలకు పైబడి ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. నాడు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు వివిధ శాఖలకు చెందిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ పలుమార్లు సంప్రదింపులు జరిపి, శాఖలవారీగా స్థలాల సమస్యను పరిష్కరించారు. కేంద్రప్రభుత్వంతో ముడిపడివున్న మరికొన్ని భూముల సమస్యను పరిష్కరించాల్సి ఉంది. వాటిపై కూడా కేంద్ర పెద్దలతో మంత్రి లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు.

23-7Pg3exHMNWJQEKGOLT.qxd:23-7Pg3exHMNWJQEKGOLT.qxd 1/1/02 6:58 AM Page 1



## పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపిలో పలువురు డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు, పోస్టింగ్స్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అనుసరించి అనకాపల్లి జిల్లా అడ్డరోడ్డు ఆర్డీఓగా కె.వి.రామలక్ష్మి, ధర్మవరం ఆర్డీవోగా రామభూపాల్ రెడ్డి, అమలాపురం ఆర్డీవోగా డి.ధర్మరాజు, పీలేరు ఆర్డీవోగా కె.విజయలక్ష్మి, మడకశిర ఆర్డీవోగా నాగప్రసన్న లక్ష్మి, అనంతపురం ఆర్డీఓగా ప్రేమ్‌నాథ్ కుమార్ నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తక్షణమే సంబంధిత స్థానాల్లో విధుల్లో చేరాలని సిఎస్ సాయిప్రసాద్ సూచించారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో భారీ మోసం

### ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతుల అరెస్ట్

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురు నిరుద్యోగులను నమ్మించి మోసం చాటేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతులు విజయవాడ పోలీసులకు పట్టుబడ్డారు. దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి రూ.11.46 కోట్లు వసూలు చేసినట్లు దంపతులపై ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్‌లో నిందిత దంపతులను విజయవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు సౌజన్య, శ్రీనివాస్ దంపతులు వలవేసారు. డబ్బులు తీసుకుని ఉద్యోగాలు చూపించకుండా మోసం చేసి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు మాచవరం, సైబర్ క్రైమ్, సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కొంతకాలంగా పరారీలో ఉన్న సౌజన్య, శ్రీనివాస్ దంపతులు ఎట్టకేలకు అత్యంత చాచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సొమ్మును స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. కంకిపాడు ప్రాంతంలో దంపతుల పేర్లతో పలు స్థలాల కొనుగోలు చేసారు. స్థలాల లావాదేవీల విలువ సుమారు రూ.1.42 కోట్లుగా గుర్తించిన పోలీసులు. మరిన్ని ఆస్తుల వివరాల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోలీసుల ఆరా తీస్తున్నారు. సంస్థ కార్యాలయంలో సోదాలు చేసారు. ల్యాప్‌టాప్‌లు, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సల్టెన్సీలో దంపతులిద్దరూ నిర్వాహకులుగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఉద్యోగాల నెట్‌వర్క్‌పై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# భూ రికార్డుల శాశ్వత భద్రతకు బ్లాక్‌చెయిన్

- నేడు సిఎం చంద్రబాబు చేతుల మీదుగా 'మీ భూమి- బ్లాక్‌చెయిన్స్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం
- 7 జిల్లాల పరిధిలోని 7 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు
- భూ రికార్డులకు 'సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌'గా 'మీ భూమి-బ్లాక్ చెయిన్స్ ప్రాజెక్ట్
- భూ మోసాలకు చెక్.. వేగవంతమైన, పారదర్శక సేవలే లక్ష్యం

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో విడివిడిగా ఉన్న భూ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, రాష్ట్రంలోని భూ రికార్డులకు సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్‌గా నిలిచే ఖీమీభూమి-బ్లాక్ చెయిన్ఖీ వ్యవస్థను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డులు డిజిటలైజ్ అయినప్పటికీ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల్లో సమాచారం వేర్వేరుగా ఉండటం వల్ల డేటా వ్యత్యాసాలు, రికార్డుల్లో మార్పులను గుర్తించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మీ భూమి-బ్లాక్ చెయిన్ వ్యవస్థను రూపొందించారు. విఐది ఆంధ్రప్రదేశ్, విఐది బెంగళూరులోని




సెంటరాఫ్ ఎక్స్ లైన్స్ ఇన్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్ టెక్నాలజీతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఈ వ్యవస్థలో ప్రతి భూ పార్సెల్‌కు ప్రత్యేక బ్లాక్‌చెయిన్ గుర్తింపు కల్పిస్తారు. ప్రతి లావాదేవీ టాంపర్‌ప్రూఫ్, సెక్యూర్టీతో జరగనుంది. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పు చేయాలన్నా ప్రభుత్వం నిర్దేశించిన ఆన్‌లైన్ సేవల ద్వారానే ఇకపై సాధ్యమవుతుంది.

ఒక భూ పార్సెల్‌కు సంబంధించిన అన్ని రకాల లావాదేవీలు, వాటి ప్రతి వెర్షన్‌తో సహా శాశ్వతంగా నమోదయ్యేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఇక ప్రతి లావాదేవీని ఏ అధికారి, ఎప్పుడు నిర్వహించారనే వివరాలు కూడా శాశ్వతంగా రికార్డుల్లో ఉంటాయి. రికార్డుల్లో ఏమైనా వ్యత్యాసం ఉంటే లావాదేవీ వెంటనే ఆగిపోయేలా వ్యవస్థను రూపొందించారు. రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న ఈ వ్యవస్థలో ప్రస్తుతం ఆటో మ్యూటేషన్, సబ్‌డివిజన్, ఎక్స్‌టెంట్ కరెక్షన్ సహా ఎనిమిది పౌర సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం, మత్స్యశాఖ, గనులు, పరిశ్రమలు, విద్యుత్ శాఖ, సీఆర్‌డీఏ, ఆర్థిక సంస్థలు వంటి విభాగాలు కూడా అవసరమైన మేరకు ఈ సమాచారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలోని అస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్షీ ్మపురం, కొత్తవలస మండలాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో 89 రీసర్వే గ్రామాలు, 1,37,763 ల్యాండ్ పార్సెల్ మ్యాప్‌లు కవర్ అవుతున్నాయి.



## తగ్గిన బొప్పాయి ధరలు... భగ్గుమన్న రైతులు

- కోతకు వెళ్లే లారీలను ఆపి రోడ్డుపై గడ్డి కాలుస్తూ నిరసన

**రైల్వేకోడూరు రూరల్, జులై 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలంలో బుధవారం బొప్పాయి ధరలు తగ్గడంతో ఒకసారిగా బొప్పాయి రైతులు రోడ్ల పైకి వచ్చి వరిగడ్డి కాలుస్తూ నిరసనను వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామునే కోతకు వెళ్లే లారీలను ఆపి వరిగడ్డి తెచ్చి ప్రధాన రహదారిపై వేసి బొప్పాయి రైతులు ధరలను తగ్గిస్తే ఇదే నిరసనను కొనసాగిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా బొప్పాయి ద్వారా కిలోకు రూ.18 లుండగా ఒక్కసారిగా దళారుల చేతుల్లో 14కు తగ్గిపోవడంతో ఉక్కిరిబిక్కిరి అయిన బొప్పాయి రైతులు పూర్తిగా పలుచోట్ల నిరసనలను వ్యక్తం చేశారు. అదేవిధంగా ధరలు తగ్గింపును వ్యతిరేకిస్తూ ప్యాకింగ్ కేంద్రాల వద్ద ఆందోళన ఉద్రిక్తం చేస్తామని రైతులు పేర్కొన్నారు. బొప్పాయి రైతులు తమ పొలాల్లో ఉన్న బొప్పాయి కోత (కట్టింగ్) చేపట్టవద్దని నిర్ణయించడంతో పలు గ్రామీణ ప్రాంతాల్లో బొప్పాయి లోడింగ్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో లోడు చేయవలసిన లారీలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ఒకసారిగా కోడూరు పట్టణంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు సిఐ చంద్రశేఖర్, ఎస్ఐలు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి సంబంధిత వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో వేగవంతంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ రైల్వేకోడూరు మండలంలో రైతులతో చర్చలు జరిపి, ఆందోళన విరమింపజేశారు.

# వైమానిక ప్రస్థానంలో సరికొత్త శకం!

- అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధమైన భోగాపురం ఎయిర్‌పోర్ట్



**విజయనగరం, జులై 22 ప్రభాతవార్త:** భారతీయ విమానయాన రంగంలో మరో అద్భుతమైన చరిత్రను ఆవిష్కరించేందుకు రంగం సిద్ధమైంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుస్తూ, భోగాపురం వద్ద అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఖిఅల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంఖి ఆగస్టు 1న జాతికి అంకితం కానుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదు ఇది ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల సృష్టికి ఒక తిరుగులేని వారధిగా నిలవనుంది.

**అత్యుత్తమ మౌలిక వసతులు-ప్రత్యేకతలు:** ప్రముఖ విమానాశ్రయ సంస్థ జీఎంఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంది. భారీ విమానాలు సైతం సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 3,800 మీటర్ల పొడవు గల ఖికోడ్ 4ఈఖి రన్‌వేను ఏర్పాటు చేశారు. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యంతో ప్రారంభమవుతుండగా, భవిష్యత్తులో దశలవారీగా దీనిని 4 కోట్ల మందికి పైగా విస్తరించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక కార్గో సదుపాయాలు ఉండటం వల్ల స్థానిక ఎగుమతులకు ఎంతో ఊతం లభిస్తుంది.

**చట్టబద్ధమైన అనుమతులు పూర్తి:** ప్రారంభోత్సవం అనంతరమే కాకుండా, తక్షణమే వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ఈ విమానాశ్రయం అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులను సాధించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆమోదాలు, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్, కస్టమ్స్ నోటిఫికేషన్‌లు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి క్లియరెన్స్‌లు జారీ అయ్యాయి.

**ప్రాంతీయ అనుసంధానం ఆర్థిక విప్లవం:** భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో బాటు దక్షిణ ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్‌లోని సరిహద్దు జిల్లాల ప్రజలకు ప్రధాన విమానయాన మార్గంగా మారుతుంది.

**రహదారుల అనుసంధానం:** ప్రయాణీకులు సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నం నుంచి ఇప్పటికే 7 అప్రోచ్ రోడ్లతో కూడిన అధునాతన హైవే కనెక్టివిటీని అందుబాటులోకి తెచ్చాయి. ఇతర జిల్లాలనుంచి కూడా అనుసంధానానికి ప్రణాళికలను రూపొందించారు.

ఇన్నాళ్ళూ వెనుకబడ్డ జిల్లాగా ముద్ర పడ్డ విజయనగరం జిల్లా ఆ ముద్రను తుడిచేసుకుని, రాష్ట్రానికి వెన్నుముక జిల్లాగా మారేందుకు భోగాపురం విమానాశ్రయం సరికొత్త బాటను వేస్తుందనడంలో సందేహం లేదు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అమెరికన్ బృందం

## శాంతిపురంలో అటల్ ల్యాబ్‌ను సందర్శించిన అమెరికన్ విద్యార్థులు

**శాంతిపురం(చిత్తూరు), జులై 22 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ఉన్న అటల్ ల్యాబ్‌ను అమెరికాలోని లిహై యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా వారు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆవిష్కరణ నైపుణ్యాలు పరిశీలించారు. ఇక్కడ అమలవుతున్న అభ్యసన విధానాలు, ల్యాబ్‌లో జరుగుతున్న కార్యకలాపాల గురించి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, సైన్స్ ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి, అక్షత, సంపత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయంలో ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్

**గన్నవరం(కృష్ణా), జులై 22 ప్రభాతవార్త:** న్యూఢిల్లీ వెళ్ళేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికుడి బ్యాగులో డబుల్ బా ్యరెల్ గన్ బుల్లెట్ కనిపించటంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయి ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని గన్నవరం పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం న్యూఢిల్లీ వెళ్ళేందుకు నలుగురు ప్రయాణికులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయ భద్రతా సిబ్బంది ప్రయాణికుల లగేజీని స్కానర్‌లో తనిఖీ చేయగా వీరిలో ఒ ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్ కనిపించింది. దీంతో భద్రతా సిబ్బంది ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం గన్నవరం పోలీసులకు అప్పగించారు. గన్నవరం సిఐ శివప్రసాద్ ప్రయాణికుడిని విచారించి అతని వివరాలు రాబట్టారు. బుల్లెట్‌తో వచ్చిన ప్రయాణికుడు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఆనందకుమార్‌గా నిర్ధారించారు.

ఆనందకుమార్ సోదరుడు అశీష్ యాదవ్‌కు, అమరావతిలోని విట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్వ్యూ నిమిత్తం వీరు అమరావతి వచ్చారు. అశీష్‌కు గురువారం ఉత్తరప్రదేశ్‌లో మరో ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి ఉండగా వెళ్ళేందుకు వీరు విమానాశ్రయానికి వచ్చినట్లు తెలిపారు. కాగా ఆనందకుమార్ పెదనాన్న నందాజీసింగ్ యాదవ్ మిలటరీలో పనిచేసి రిటైర్ అయిన అనంతరం ఎస్‌బిఐలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. పెదనాన్న వద్ద బ్యాగు తీసుకురాగా అందులో బుల్లెట్ ఉందని, బ్యాగ్‌ను పూర్తిగా పరిశీలించకుండా దుస్తులు పెట్టుకుని రావటంతో ఇలా జరిగిందని ఆనంద్‌కుమార్ పోలీసులకు వివరించారు. పూర్తిస్థాయి విచారణం అనంతరం వాస్తవాలు వెల్లడిస్తామని సిఐ శివప్రసాద్ మీడియాకి తెలిపారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

### సభా స్థలం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

**భోగాపురం(విజయనగరం), జులై 22 ప్రభాతవార్త:** ఆగస్టు 1న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తున్న నేపథ్యంలో, పర్యటనా ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ముందుగా ప్రధాని పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడి వేదిక ఏర్పాట్లు, వివిధ గ్యాలరీలు, మీడియా సెంటర్, గ్రీన్ రూమ్స్ తదితర వాటి గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలిం చారు. వాహనాల రాకపోకలపై ఆరా తీశారు. ట్రాఫిక్ కి ఎక్కడా అంత రాయం కలగకుండా చూడాలని, పటిష్టమైన ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలను ఖరారు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు టెర్మినల్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి, కంట్రోల్ రూమ్‌కి భవనాన్ని ఖరారు చేశారు. ఈ పర్యటనలో జేసి సేధు మాధవన్, జిసిసి ఎండీ ఎస్ ఎస్ శోభిక, ట్రైనీ ఐఏఎస్ హరి ఓం పాండ్య, జిఎంఆర్ ప్రాజెక్ట్ హెడ్ రామరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సిఎంతో మంత్రి కొండపల్లి భేటీ



**విజయనగరం, జులై 22 ప్రభాతవార్త:** రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం ఢిల్లీ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన వివరాలను మంత్రి సిఎంకు వివరించారు. స్త్రీ నిధి ద్వారా పిఎంఎఫ్ఎంఇ పథకం అమలుపై కేంద్ర కార్యదర్శితో చర్చించడం, పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద స్త్రీ నిధి ద్వారా ఎస్‌హెచ్‌జి మహిళలకు అందించే రుణాలకు కూడా వడ్డీ రాయితీ ఇచ్చే అంశాలపై చర్చించినట్టు మంత్రి సీఎంకు తెలిపారు. అలాగే కడప జిల్లాలోని కొప్పర్తిలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు, ఎస్‌కె యూనివర్సిటీ, విజయనగరం జెఎన్‌టియులో ఎంఎస్ఎంఇ ఎక్స్‌టెన్షన్ సెంటర్ల ఏర్పాటు కార్యాచరణను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రులు జితన్ రామ్ మాంఝీ, శోభా కరంద్లాజేను కలిఇ విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా మంత్రి సిఎం దృష్టికి తీసుకువచ్చారు.

# దానయ్య కుటుంబానికి అండగా ప్రభుత్వం

- ఆర్థిక సాయమందించిన మంత్రి పార్థసారథి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస (శ్రీకాకుళం జిల్లా), జులై 22 ప్రభాతవార్త:** ఇటీవల రహదారి ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన దుబ్బ దానయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నాయకులు అన్నివిధాలా అండగా ఉంటారని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన జరిగిన మోటారు బైక్ ప్రమాదంలో దుబ్బ దానయ్య మృతి చెందిన నేపథ్యంలో బుధవారం పలాసలోని మృతుడి నివాసానికి వెళ్లిన మంత్రి, ఇచ్చాపురం, పలాస శాసన సభ్యులు బాధితులను స్వయంగా పరామర్శించి తీవ్ర సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారిలో ధైర్యం నింపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే పార్టీ స్పందించి ఆర్థిక పరిహారాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఆర్థిక సాయానికి అదనంగా, బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో తమ తండ్రి, మాజీ పార్లమెంట్ సభ్యులైన కొలుసు పెదరెడ్డయ్య యాదవ్ ఛారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.2 లక్షలు, యాదవ సంఘం నుండి రూ.3 లక్షలు ఈ 5 లక్షలు పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులతో మాట్లాడుతూ 'నేను కూడా ఒక గొర్రెల కాపరి కుటుంబం నుంచే వచ్చి, భగవంతుని, సమాజపు ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు. సోదరి గౌతు శిరీష వ్యక్తపరిచిన ఆవేదనను, బాధను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఒక సెంట్ భూమి కూడా లేకుండా, కూలీతో బతుకుతున్న ఒక నిరుపేద కుటుంబంలో ప్రమాదం వల్ల జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు. ఇక్కడికి వచ్చి, నిరుపేద కుటుంబం గురించి కనీస ప్రస్తావన చేయకుండా, ప్రమాదం చేసి మరణానికి కారణమైన 18 సంవత్సరాలు నిండిన మేజర్ యువకుడి గురించి మాట్లాడారంటే, ఆ పార్టీ



డిఎన్‌ఏ ఎటువంటిదో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి అని ఘాటుగా విమర్శించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కానీ ఒక తండ్రిగా తన కొడుకుని తప్పించేందుకు వేరే వ్యక్తిని తెచ్చి నిలబెట్టడం చట్టానికి ఆమోదయోగ్యమా అని మంత్రి ప్రశ్నించారు. అటువంటి వ్యక్తులు రేపు అధికార స్థానాల్లోకి వస్తే పరిస్థితులు ఎంత ఘోరంగా ఉంటాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. 'సెంట్ భూమి లేని గొర్రెల కాపరి కుటుంబానికి తప్పు జరిగింది, ఆదుకోవాలి' అని కనీసం ఒక్క మాటైనా అనకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ సహాయ చర్యలను వివరిస్తూ 'ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కుటుంబాన్ని వదిలేయదని, వారికి ఇల్లు, భూమి లేకపోవడంతో, ఎమ్మెల్యే శిరీష స్థలం కేటాయించగానే గృహ నిర్మాణ శాఖ ద్వారా వెంటనే పక్కా ఇల్లు నిర్మిస్తామన్నారు. పిల్లల చదువుల పూర్తి బాధ్యతను మేమందరం చూసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బలహీన వర్గాల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

అనంతరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ దానయ్య చనిపోయింది ఒక కటిక నిరుపేద అని తెలిసి ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఒక ప్రాణం తీసి, రోడ్డుపై అనాథ శవంలా పడేసి వెళ్లిపోయారన్నారు. ఇద్దరు కొడుకులను పోగొట్టుకున్న ముసలి తల్లి, భర్తను కోల్పోయి అనాథగా మారిన భార్య, తండ్రి పేరే తెలియని చిన్న పిల్లల బాధలు వారికి కనిపించడం లేదా? సరిగా ప్రింటింగ్ కూడా రాని కొన్ని పేపర్లు, యూట్యూబ్ ఛానళ్లు నిజాన్ని కప్పిపుచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు చెప్పారు. ఒక యూట్యూబ్ ఛానళ్లలో కూడా విలువలు లేకుండా కథనాలు రాయడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ, జన సైనికులు, యాదవ సంఘాలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నాయని, స్వయంగా వచ్చి తన సొంత నిధుల నుంచి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించిన మంత్రి పార్థసారథికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో ఇచ్ఛాపురం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ, యాదవ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధికి హార్టికల్చర్ అనుసంధానం... జీవనోపాధికి భరోసా

- పవన్ కల్యాణ్ చొరవతో రెండేళ్లలో దాదాపు రెండు లక్షల ఎకరాల పండ్ల తోటల సాగు
- లక్ష మందికి పైగా రైతులకు లబ్ధి, ఆపరేషన్ చైతన్యంలో కీలక పాత్ర పోషిస్తోన్న డి.సిఎం నిర్ణయం

**విజయవాడ, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడం, మౌలిక వసతుల కల్పనకు నిర్దేశించిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రైతుల జీవనోపాధి మెరుగుపర్చేందుకు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలను నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉపాధి హామీ పథకానికి హార్టికల్చర్ అనుసంధానం ద్వారా



గడచిన రెండేళ్లలో దాదాపు రెండు లక్షలకు పైగా ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ఆయన ఊతం ఇచ్చారు. దాదాపు రూ. 500 కోట్ల ఉపాధి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా లక్ష 10 వేల మందికి పైగా రైతులకి పవన్ కళ్యాణ్ నిర్ణయం మేలు చేసింది. విబి జీ రాం జీ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రజలకు స్థిరమైన జీవనోపాధి కల్పనతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ రెండేళ్ల క్రితమే ఈ సంస్కరణలు తీసుకువచ్చారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం ఎక్కువగా ఉండే అల్లూరి, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాల్లో రైతుల పాలిట ఉపాధి హామీ పథకానికి హార్టికల్చర్ అనుసంధానం వరంగా మారింది.

గడచిన రెండేళ్ల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పండ్ల తోటల సాగు అల్లూరి జిల్లా పరిధిలోని గిరిజన రైతాంగానికి స్థిరమైన ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు తోడ్పాటునిచ్చింది. ఏజెన్సీ ప్రాంతాలను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించింది. గంజాయి సాగును నివారించేందుకు చేపట్టిన ఆపరేషన్ చైతన్యంలో ఉప ముఖ్యమంత్రి నిర్ణయం కీలక భూమిక పోషించింది. ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పండ్ల తోటల సాగును ఒక్క అల్లూరి జిల్లా పరిధిలోనే సుమారు 46 వేల మందికి పైగా రైతులు వినియోగించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిపొందిన రైతుల్లో అత్యధిక శాతం ఈ జిల్లాకి చెందిన వారే కావడం గమనార్హం. అల్లూరి జిల్లా పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాయంతో రాష్ట్రంలోనే అత్యధికంగా 48 వేలకు పైగా ఎకరాల్లో పండ్ల తోటలు సాగయ్యాయి. అందులో కాఫీ తోటలు కూడా ఉన్నాయి. గిరిజన రైతులకి మొదట సిల్వర్ ఓక్ మొక్కలు అందించి, అవి పెరగడం మొదలైన తర్వాత కాఫీ మొక్కలు పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించారు. సిల్వర్ ఓక్ మొక్కల నీడ కాఫీ తోటల సాగుకి అత్యంత అనుకూలంగా ఉంటుంది. ఆ సిల్వర్ ఓక్ మొక్కలను ఆధారంగా చేసుకుని మిరియాలు అంతర పంటగా కూడా సాగు చేస్తారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్య సాధనలోనూ పవన్ కళ్యాణ్ నిర్ణయం కీలక పాత్ర పోషించింది. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే అనంతపురం, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, కడప, చిత్తూరు, తిరుపతి నంద్యాల జిల్లాల్లో కలిపి రెండేళ్లలో 62,106 ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ఉపాధి హామీ పథకం ఊతం ఇచ్చింది. ఈ పథకం కింద పండ్ల మొక్కలు నాటడంతో సరిపుచ్చకుండా, మొక్క చెట్టుగా మారే వరకు దాదాపు మూడేళ్లపాటు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆర్థిక సాయం అందించనున్నారు. ఏటా దుక్కి దున్నడం, గుంతలు తవ్వడం, భూమిని చదును చేయడం, మొక్కల రవాణా, నాటడం, కంచెలు ఏర్పాటు, నీటిపారుదల సదుపాయాలు, ఎరువుల వినియోగం, అంతర పంటల సాగు వంటి అంశాలకు దశలవారీగా ఆర్థిక మద్దతు అందిస్తున్నారు. హార్టికల్చర్ సాగు ద్వారా రైతులు ఎకరాకి ఏడాదికి రూ. లక్ష ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందించి, ఆయా ప్రాంతాలను అనువైన మొక్కలు సాగు చేసే ఏర్పాటు చేశారు. రైతు క్షేమమే రాష్ట్ర క్షేమంగా తలంచి పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన సంస్కరణలు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయి.

23-7pg4.qxd:23-7pg4.qxd 1/1/02 6:32 AM Page 1



వార్త

అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం. ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించడమే నిజమైన తపస్సు.

న- గురజాడ

# దేనికోసమీ పంతం?

పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాల తరుణంలో కేంద్ర ప్రభుత్వానికి ఒక తలనొప్పి కాదు, పలు నిరసనలు ముప్పేట దాడి చేస్తున్నాయి. 'నీట్' ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యత వహించాల్సిన వారెవరూ ధైర్యంగా నైతిక బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా లేరు. కొత్తగా వెలుగులోకి వచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఇదే అంశాన్ని చేపట్టి జంతర్ మంతర్‌లో అగ్గి పుట్టిస్తోంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అన్న ఒకే ఒక డిమాండ్‌తో 'కాక్రోచ్' పార్టీ గల నెల మొదటి వారంలో ఢిల్లీలో నిరసనలు చేపట్టింది. ఆనాటి నుంచి ఈనాటివరకు 'నీట్' బాధిత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కేంద్ర ప్రభుత్వ నిర్వాకాన్ని వ్యతిరేకించేవారు, పేపర్ లీక్‌పై విరుచుకుపడినా హస్తినలో ఏలినవారు, 'కాక్రోచ్'లదేముందిలే అని ఆ అంశాన్ని ఎటూ తేల్చకుండా నాన్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆయా శాఖల వ్యవహారాలు చూసే మంత్రులు తమ శాఖ పరిధిలోకి వచ్చే అంశాల విషయంలో విమర్శలు వెల్లువెత్తినప్పుడు, అవకతవకలు బయటపడినప్పుడు నైతిక బాధ్యత వహిస్తూ ఎంతో హుందాగా రాజీనామాలు చేసేవారు. ఇప్పుడలాంటిదేమీ లేదు సరి కదా! వర్షాకాల పార్లమెంటు సమావేశాల ప్రారంభం నాడు ఢిల్లీలో విపక్షాల నేతృత్వంలో కాక్రోచ్ జనతాపార్టీ కార్యకర్తల ఆందోళన చేపట్టేవరకు పట్టించుకోలేదు. కొత్తవిద్యార్థి ఉద్యమం ఊపందుకుంటున్నా ప్రభుత్వ పెద్దలకు చీమ కుట్టినట్లనిపించడం లేదు. నీట్ పేపర్ లీక్ మహాపాపమని ప్రధాని నరేంద్రమోడీ కూడా అంటున్నారు. కానీ ఆ శాఖ మంత్రి మీద ఈగవాలనివ్వడం లేదు. 'కాక్రోచ్' ఉద్యమానికి మద్దతు బాగా పెరుగుతోంది. వర్షాకాలపు పార్లమెంటు సమావేశాల సందర్భంగా 'కాక్రోచ్' ఉద్యమకారులు పార్లమెంటు ఎదుట ధర్నా నిర్వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం పట్టుబట్టారు. కానీ విద్యార్థుల ఉద్యమం సిజెపి ర్యాలీపై లాఠీచార్జి, కొందరు విద్యార్థులకు గాయాలు తగలడంతో ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఈ వ్యవహారం రాజధానిని కుదిపేసింది. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో మిత్రపక్షాలు వెంటరాగా గురువారం సాయంత్రం లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసాన్ని ముట్టడించారు. దాంతో కేంద్ర మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్న డిమాండ్ కాస్తా ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనే డిమాండ్‌గా మారిపోయింది. ఈ ఆకస్మిక పరిణామానికి హస్తినలో రాజకీయ పక్షాల వారు ఆశ్చర్యం చెందారు. ఇదే సందర్భంలో కాక్రోచ్‌జనతా పార్టీ, కాంగ్రెస్ తదితర మిత్రపక్షాల లక్ష్యాలు మారిపోవడం చర్చించదగినది. సిజెపి తమను రాజకీయ రొచ్చులోకి లాగొద్దని రాజకీయ పక్షాలను కోరుతోంది. సిజెపి విద్యార్థుల నిరసనకు మద్దతుగా 24రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ ఇంకా వైద్యసేవల్లోనే ఉన్నారు. అయినా సిజెపి తన పట్టు వీడడం లేదు. అలాగే ప్రధాని కూడా 'నీట్'విషయంలో అలా జరిగి ఉండకూడదని అంటూనే బాధ్యుల్ని నిర్ణయించడంలో కప్పదాటు వైఖరి అవలంబిస్తున్నారనే అపప్రధ పొందారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ఉన్నట్లయితే సిజెపి ఆగ్రహం మొదట్లోనే చల్లారిపోయి ఉండేది. వారు జంతర్ మంతర్ వరకు వచ్చే అవకాశమే ఉండేది కాదు. ఈ ఉద్యమంలో కాంగ్రెస్ మిత్రపక్షాలు నిర్వహించే ఉద్యమం మరింత ముందుకు పోకుండా అక్కడే నిలబడి పోయి ఉండేది. కానీ పార్లమెంట్‌లో రచ్చరచ్చవుతోంది. లోక్‌సభ రాజ్యసభలో మూడో రోజు బుధవారం కూడాకాంగ్రెస్ తదితర విపక్షాల సభ్యులంతా నల్లదుస్తులు ధరించి వచ్చారు. ఇంతక్రితం మంగళవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతోబిజెపి మంత్రి జితేంద్ర సింగ్ భేటీ అయ్యారు. విషయాన్ని సంయమనంతో పరిశీలించాలని అనుకున్నారో ఏమో! కర్ర విరగకుండా, పాము చావకుండా సమస్యను ఒకొలిక్కి తీసుకురావాలన్న ప్రయత్నం జరిగింది. మరోపక్క కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు సిజెపి అంగీకరించింది. ఈ చర్చల్లో ఎవరున్నా 'నీట్' గురించి ఏదైనా అడగండి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తప్ప అనే ధోరణిలో ఉంటే సిజెపి ఉద్యమాన్ని ఆపలేరు. విద్యార్థులు,నిరుద్యోగులేఅత్యధిక మంది ఉన్న సిజెపి నిరసనలను ఆపకపోతే ఆ ఉద్యమం కేంద్ర ప్రభుత్వపాలనపై ప్రభావం చూపిస్తుంది. గతంలో ఉన్న అంశాలకు తోడు తాజాగా విద్యార్థులపైపోలీసుల లాఠీచార్జి కొత్తగా వచ్చి చేరింది. ఎన్నో దేశాల్లో 'జెన్‌జి' ఉద్యమాలు పెరిగిపోతున్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే మరింత ఇరకాటంలో చిక్కుకుంటుంది. రాహుల్, జితేంద్ర సింగ్‌ల మధ్య భేటీలో'నీట్' పరీక్షల వైఫల్యాలపై సభలో చర్చించేందుకు అంగీకారం కుదిరినా కాంగ్రెస్ ఆ మాటకు కట్టుబడి ఉండలేదని బిజెపి ఆరోపిస్తోంది. ఇంతకూ ఎవరి పంతాలు వారివన్నట్లు ఉన్న ఈ వ్యవహారంలో సమస్యల ముడి వీడితేనే తప్ప పరిష్కారం దొరకదు. ప్రశ్నపత్రాల లీకేజీలు నివారించడంజాతీయ బాధ్యత అని చెబుతున్న ప్రధాని నిరసనలు చేపడ్తున్న యువత డిమాండ్‌లపట్ల సానుకూల స్పందన వ్యక్తం చేయలేకపోయారు. పైగా పిల్ల ల్ని రెచ్చగొట్టవద్దని యువతను సరైన మార్గంలో నడిపించే అంశంలో సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలంటూ కాంగ్రెస్,తదితర పక్షాలకు హితవు చెప్పారు. అంతేతప్ప సిజెపి సమస్యను పరిష్కరించే బాధ్యత,అవకాశం తనకే ఉందన్న విషయాన్నిపక్కన పెట్టినట్లుంది. రాహుల్ గాంధీ అరెస్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు నింపింది. దేశవ్యాప్తంగా బిజెపి, కాంగ్రెస్ శ్రేణుల మధ్య దాడులు మొదలయ్యాయి.'నీట్' పేపర్‌లీక్‌జీ అంశంపై విద్యార్థిల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి నుంచి బయటవేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం చేతిలోనేఉంది. తక్షణమే ఈ సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయాలి.



చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆపనిని నిస్సారంగా మార్చి వేస్తుంది.

జె.ముర్రే



దేవుడు మనకు రెండు చెవులు, రెండు కళ్లు, ఒక నాలుక ఇచ్చింది ఎక్కువ చూడమని, వినమని, తక్కువగా మాట్లాడమని.

జి. ఇలియెట్

# ప్రజావాక్కు



### జ్యోతిష్కులకు సవాల్..

జాతకాలు జ్యోతిష్యం చెప్తామనేవారిని నమ్మవద్దు. మోసం, అబద్ధం, బూటకం. జ్యోతిష్యం చెప్పడం మా తాత ముత్తాతలనుండి వారసత్వంగా వస్తుంది. మేము కొండ జాతివారము, మీజీవితాలను మారుస్తాము, మీ వివాహ సమస్యలు, ఆర్థిక సమస్యలు, కోర్టుసమస్యలు ఇట్టే తీరుస్తాము, దిష్టి నర దిష్టి లేకుండా చేస్తాము, దుష్టగ్రహ శక్తులనుండి రక్షి స్తాం,ఈ నంబరుకు ఫోన్ చేయండి, ముందుగా ఇంత డబ్బులు పంపండి, పని జరగక పోతే మీ డబ్బు వాపసు అంటూ టీవీలలో తెగ ప్రకటనలు వస్తున్నాయి. వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నది. కానీ అవి ఆ పని చెయ్యటం లేదు. పైగా అరికట్టవలసిన వారేదొంగబాబాల చుట్టూ తిరుగుతున్నా రు. మూఢ నమ్మకాలను పెంచీ పోషిస్తున్నారు. జ్యోతి ష్యం అబద్ధం.మోసం,దగా,ప్రపంచంలో జ్యోతిష్యం నిజ మని ఇంతవరకు ఋజువు కాలేదు. జ్యోతిష్యం నిజమని నిరూపిస్తే కోట్ల రూపాయలు బహుమతిగా ఇస్తామని హేతువాదులు ప్రపంచమంతా సవాళ్లు చేస్తున్నారు. ఒక జ్యోతిష్కుడి వలన 2001లో నేపాల్ రాజ కుటుంబం మొత్తం హత్యగావింపబడ్డారు.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఎక్కడవేసిన గొంగళి అక్కడే..

కొన్ని గ్రామాల్లో పాలకవర్గం కొలువుదీరి ఏడు నెలలైనా ఎక్కడిగొంగడి అక్కడే వేసినట్లే ఉంది గ్రామాల్లో పరిస్థితి. ఎన్నికలప్పుడు పెద్ద పెద్ద హామీలిచ్చిన్న లీడర్లు అమలు చేయకుండా అటకెక్కించారు. వీళ్ల మీదా వాళ్ళు వాళ్ళ మీద వీళ్ళు మాయమాటలు చెప్పి అభివృద్ధి చేయకుండా అధోగతి పాలు చేస్తున్నారు. వీళ్లను ఎక్కడిక్కడ లెక్క లెక్కఅడిగి నిలదీస్తేనే అభివృద్ధి జరుగుతుంది. లేదంటే వీళ్ళునాటకాలు ఆడుతూనే ఉంటారు పదవీకాలం అంత.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏపిలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ప్రజల ఫిర్యాదులు వివిధ శాఖలకుసంబంధించి ప్రత్యక్షంగా జిల్లా మేజిస్ట్రేట్ ,కలెక్టర్ వారు స్వీకరణ చేస్తూ వారికి రసీదు ఇవ్వడం ఎంతో తృప్తికరం. వారు సమస్య స్థితిని వ్యక్తంచేయడం కూడా కొంత ఉపశమనం ఉంటుంది. ఐతే ఫిర్యాదుల సంఖ్యశాఖలవారీ ప్రకటనతోపాటు, దీర్ఘకాల సమస్యలకు పరిష్కారానికి హెచ్చు ప్రాధాన్యత ఉంటుంది.

### పని లేని పథకం

వీబీజీరామ్‌జీలో ఎక్కువ పని దినాలు తప్ప కూలీలకు పని లేదు అని, కాంట్రాక్టర్స్ లూటీ ఉంటుందని ఒక విమర్శ ఉంది. దానికి ప్రభుత్వం చెప్పే సమాధానం ఏమిటి అంటే స్థిరమైన ఆస్తుల సృష్టి చేయడమే లక్ష్యం అని ప్రభుత్వం చెపుతుంది. ప్రభుత్వం పెంచిన 125 రోజుల లక్ష్యం చేరుకో గ లమా అనేది కొంత మంది అభివృద్ధి ఆధారిత ఆర్థిక వేత్తల మాట. వాళ్లవాదన నిజమే. ఎందుకుఅంటే సగటు కూలీలకు పని దినాలు కల్పించడంలో చాలా రాష్ట్రాలు 40 నుండి 50 మధ్యనే కొట్టుమిట్టడుతూ ఉన్నాయి. పైపెచ్చు తెలంగాణ లాంటి రాష్ట్రాలలో వనమహోత్సవం పేరుతో చెట్లను పెంచే బృహత్తార కార్యక్రమాలుపెడుతున్న నేపథ్యంలో గ్రామపంచా యితీలు తమ లక్ష్యాలు చేరుకోవడంలో మునుగా లాంటివి ఇతోధికంగా పనిచేస్తాయి. 60శాతం కూలికి 40శాతం గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూరుతుంది. అంటే మునుగా పెట్టె రైతు ఏడాది పొడుగునా తానుమాత్రమే లబ్ది పొందడం కాదు గ్రామపంచాయితీకి లబ్ది చేకూరుస్తున్నాడు అన్నమాట.

- భారత అవినాష్, జనగామ

### అలవాట్లు మార్చుకోవాలి

ఆధునిక సమాజం ఎంతో పురోగమిస్తున్నకొద్దీ రోగాలు కూడా ముసురుకుంటున్నాయి. సామాన్యుడి నుండి కోటీ శ్వరుడి వరకు జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పాతకాలం రోజులే బాగుండే అని తాత ముత్తాతలను గుర్తుచేసుకొంటు న్నారు. కానీమారిన జీవన శైలిని మార్చుకొనేందుకు ఇష్ట పడట్లేదు. మనం తినేఆహారం, తాగే పానీయాలు, శారీరక శ్రమ తగ్గడం, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం,ప్లాస్టిక్ భూతం, మద్యపానం ధూమపానం లాంటి వ్యసనాలు ఆరో గ్యాన్ని కాటేస్తున్నాయి. ఇలాంటి వ్యసనాలకు ఎంత దూరం గా ఉంటే అంత మంచిది. కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

- టి. మురళీ మోహన్, హైద్రాబాద్

### సాంకేతిక లోపం

మీసేవ మొబైల్ యాప్‌లోని టెంపుల్ ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలో ఆన్‌లైన్ సేవలు ఓపెన్ కావడం లేదు. తరుచూ సాంకేతిక లోపాలు ఎదురవుతున్నాయి. ఈ ట్యాబ్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన పూజావివరాలు, సేవల సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తు తం ఈలోపం కారణంగా అనేకమంది భక్తులు, వినియోగ దారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

# వర్సిటీల చుట్టూ వివాదాలెందుకు?

*ప్రజా సంస్థలకు సంబంధించిన నిర్ణయాలు తక్షణ అవసరాల దృష్టితో మాత్రమే కాకుండా, దీర్ఘకాల సామాజిక ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలి. నాంపల్లి ప్రాంగ ణాన్ని దాని విద్యా, పరిశోధనా, సాంస్కృతిక స్వరూపంతో పరి రక్షి ంచడం. బాచుపల్లిని భవిష్యత్ విస్తరణకు, ప్రపంచ స్థాయి తెలుగు సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేయడం, పురావస్తు సంపదకు అత్యాధునిక సంరక్షణ, ప్రదర్శన వేదికలను కల్పించడం, అంకిత భావంతో కృషి చేస్తే ఈ మూడు లక్ష్యాలు ఒకేసారి సాధ్యమే. నిజానికి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విషయం లో తెలంగాణ ప్రభుత్వం ముందున్నది సమస్య కాదు. భవిష్యత్ తరాలను నిర్మించడానికి సమస్య రూపంలో ఎదురైన, సంస్కృతి, భాష, విద్యారంగాల పరిరక్షణకోసం ప్రణాళిక బద్ధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుని మంచి పేరు తెచ్చుకునే చక్కటి అవకాశం.*



మల్లాది వేంకట గోపాలకృష్ణ

సమాజం తన భవిష్యత్తును నిర్మించుకోవడానికి రహదారులు, పరిశ్రమలేకాదు సాంకేతికత కూడా అవసరమే. అదే సమాజం తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలంటే జ్ఞానాన్ని, సంస్కృతిని, చరిత్రను తరతరాలకు అందించే బలమైన విద్యాసంస్థలు కూడా చాలా అవసరం. అందుకే ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు కేవలం విద్యను బోధించే కేంద్రాలే కాదు అవి సమాజపు మేధో సంపదను, సాంస్కృతిక స్మృతిని, పరిశోధనా సంప్రదాయాలను సంరక్షి ంచే సంస్థలుగా భావిస్తారు. సుర వరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఒక సాధారణ విశ్వవిద్యాలయం కాదు. తెలుగు భాష, సాహిత్యం, సంగీ తం, నృత్యం, జానపద సంప్రదాయాలు, శాసనాలు, ప్రాచీ న గ్రంథాలు, భాషా పరిశోధన వంటి అనేక అంశాలను, రంగాలను ఒకే విద్యా వేదికపై సమన్వయం చేసిన అరు దైన సంస్థ. అందువల్ల నాంపల్లి ప్రాంగణంపై జరుగుతున్న చర్చను కేవలం 'స్థల వినియోగం' అనే కోణంలో చూడడం సరిపోదు. ఇది ఒక సాంస్కృతిక నిర్ణయం. అంతకంటే ముఖ్యంగా, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను నిర్వ చించే నిర్ణయం. భాషలు కేవలం జన బాహుళ్యంలో ప్రచా రంలో ఉండడం వల్ల మాత్రమే జీవించవు. వాటిని పరిశో ధించే విశ్వవిద్యాలయాలు, ప్రచురించే ప్రచురణా కేంద్రాలు, భద్రపరిచే గ్రంథాలయాలు, అభ్యసించే విద్యార్థులు, బోధించే అధ్యాపకులు, ప్రోత్సహించే ప్రభుత్వాలు అన్నీ కలిసి విస్తృత స్థాయిలో కృషి చేసినప్పుడే ఒక భాష సజీవంగా ఉంటుంది. తెలుగు విశ్వవిద్యాలయం అలాంటి బాధ్యతను భుజంపై వేసుకుని సజావుగా, సక్రమంగా నిర్వహిస్తున్న సంస్థ. తెలుగు భాషకు సంబంధించిన జ్ఞానాన్ని సృష్టిస్తారు. సాహిత్యాన్ని విశ్లేషిస్తారు. కళలను సంరక్షి స్తారు. అంతరించిపోతున్న జానపద సంప్రదాయాలను నమోదు చేస్తారు. పరిశోధకులను తీర్చిదిద్దుతారు. భవిష్యత్ తరాలకు ఒక సాంస్కృతిక నిరంతరత్వాన్ని అందిస్తారు. అందుకే ఇటువంటి విశ్వవిద్యాలయాల గురించి తీసుకునే ప్రతి నిర్ణ యం తక్షణ అవసరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని కాకుండా, కనీసం మరో నూరు సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాలి. కొన్ని ప్రదేశాలు కేవలం భౌగోళికపరమైన గుర్తింపులు కావు. అవి కొన్ని ఆలోచనలకు ప్రతీకలు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణం కూడా అలాంటి ప్రదేశమే. 1975లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషకు ఒక శాశ్వత విద్యా, సాంస్కృతిక కేంద్రం అవసరమనే ఆలోచనకు బీజం వేశాయి.ఆ ఆలోచనకు రూపం దాల్చినప్రాంగణమే నాంపల్లి. తెలుగు భాష, సాహిత్యం,కళలు, సంస్కృతికి ఒక విశిష్ట విశ్వవిద్యాలయం ఉండాలన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు దూరదృష్టికి ఇది ప్రతిరూపం. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు తమ చరిత్రను కేవలం పుస్తకాలలోనే కాదు, తమ ప్రాంగణాల్లో కూడా సంరక్షి ంచుకుంటాయి. ఎందుకంటే సంస్థాగత నిరం తరత్వం కూడా విద్యా నాణ్యతలో ఒక భాగమే. నాంపల్లి ప్రాంగణం విషయంలో కూడా ఇదే దృక్పథం చాలా అవస రం. ఉన్నత విద్యాసంస్థలను బలోపేతం చేయడం కూడా ప్రభుత్వ బాధ్యతే. ఈ రెండు లక్ష్యాలు పరస్పర విరుద్ధాలు కావు. ఆ రెండింటినీ సమన్వయం చేసే మార్గాన్ని అన్వేషిం చడం కూడా అదే దూరదృష్టిని ప్రదర్శించే అవకాశం ఉంది. ప్రజా జీవితంలో ప్రతి సమస్యకు రెండు రకాల పరిష్కారా లు ఉంటాయి. ఒకటి తక్షణ అవసరాన్ని తీర్చేది. మరొకటి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునేది.



మంచి పాలన రెండో మార్గాన్ని ఎంచుకుంటుంది. నాంపల్లి ప్రాంగణానికి సంబంధించిన అంశంలో కూడా అలాంటి దూరదృష్టి అవసరం. ఒకవైపు చారిత్రక పురావస్తువులు మరోవైపు తెలుగు భాషా, సాంస్కృతిక అధ్యయనానికి అంకితమైన విశ్వవిద్యాలయం. ఈ రెండూ తెలంగాణ గర్వించదగ్గ సంపదలే. ఒకదానిని కాపాడాలంటే మరొకటి బలహీనపడాల్సిన అవసరం లేదు. ప్రజాసంస్థల నిర్వహణలో ఇదే ప్రాథమిక సూత్రం. పురావస్తువులు చరిత్రను భద్రపరుస్తాయి. విశ్వవిద్యాలయాలు ఆ చరిత్రకు అర్థం చెప్పే పరిశోధకులను తయారు చేస్తాయి. మ్యూజియంలు వారసత్వాన్ని ప్రదర్శిస్తాయి. విశ్వవిద్యాలయాలు ఆ వారసత్వాన్ని అధ్యయనం చేస్తాయి, కొత్త తరాలకు పరిచయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మధ్య సంఘర్షణ కాదు, సమన్వయం ఉండాలి. నిత్యం వేలాదిమంది విద్యార్థులు సమున్నతమైన విద్యను ఆర్జించే విద్యాలయాన్ని పురాతన వస్తువులను భద్రపరచే జీవం లేని సౌధంగా మార్చాలనుకోవడం పూర్తిగా పొరపాటు నిర్ణయమే అవుతుంది. అటువంటి నిర్ణయానికి తగిన మూల్యాన్ని ఏ ప్రభుత్వమైనా దీర్ఘకాలంలో చెల్లించుకుని తీరక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.బాచుపల్లి ప్రాంగణం గురించి ఇప్పటివరకు ప్రధానంగా విశ్వవిద్యాలయ విస్తరణ కోణంలోనే చర్చ జరిగింది. కానీ తెలంగాణ ప్రభుత్వం మనసు పెట్టి చూస్తే దాన్ని తెలంగాణ సాంస్కృతిక భవిష్యత్తుకు ఒక విశాలమైన అవకాశంగా తోస్తుంది. తెలంగాణ ప్రభుత్వం తలచుకుంటే బాచుపల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక సమగ్ర తెలుగు సాంస్కృతిక ప్రాంగణాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఆధునిక మ్యూజియం, డిజిటల్ హెరిటేజ్ ఆర్కైవ్, పురావస్తు పరిరక్షణ కేంద్రం, జానపద కళల గ్రామం, కళాకారుల శిక్షణా కేంద్రాలు, పరిశోధనా ప్రయోగశాలలు, విద్యార్థులు, పరిశోధకుల కోసం ఆధునిక అధ్యయన వేదికలు మొదలైన వాటన్నింటినీ ప్రభుత్వం పూనుకుని బాచుపల్లి ప్రాంగణంలో ఓ చక్కటి ప్రణాళికతో అభివృద్ధి చేస్తే, అది కేవలం తెలంగాణకే కాదు, దేశవ్యాప్తంగా ఒక ఆదర్శ సాంస్కృతిక నమూనాగా నిలిచే అవకాశం ఉంది. అలా చేస్తే నాంపల్లి తన చారిత్రక, విద్యా పాత్రను కొనసాగిస్తుంది. బాచుపల్లి భవిష్యత్ విస్తరణకు కేంద్రంగా ఎదుగుతుంది. రెండు ప్రాంగణాలూ పరస్పరం ఒకదానిని మరొకటి బలపరుస్తాయి.నాంపల్లి ప్రాంగణానికి సంబంధించిన నిర్ణయం ఈ తరం అవసరాలకే పరిమితం కాదు. ఇది రాబోయే దశాబ్దాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సి న నిర్ణయం. తెలుగు భాషపై పరిశోధన మరింత విస్తరిస్తుంది. డిజిటల్‌ఆర్కైవింగ్కు కొత్త అవకాశాలు వస్తాయి. జానపద విజ్ఞానాన్ని భద్రపరచాల్సి న అవసరం పెరుగుతుంది. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు అధ్యయనాలపై ఆసక్తి మరింత పెరగవచ్చు. ఈ అవసరాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, ఇప్పటికే ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఒక చారిత్రక విద్యా ప్రాంగణాన్ని మరింత బలోపేతం చేయడమే దీర్ఘకాల ప్రజా ప్రయోజనానికి అనుకూలమైన నిర్ణయం. ఒక భాషకు, ఒక సంస్కృతికి, ఒక సమాజానికి నిరంతరత్వాన్ని అందించగల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంపై జరిగే చర్చను ఒక స్థల వివాదంగా కుదించలేం. అది తెలంగాణ తన భాషా సాంస్కృతిక సంస్థల వల్ల ఎంత బాధ్యతతో వ్యవహరిస్తుందనే విషయానికి ఒక ప్రమాణంగా మిగిలిపోతుంది. నేటి నిర్ణయం ఏదైనా కళారూపాలను సంరక్షించే కళాకారులపై ప్రభావం చూపుతుంది. భాషా అధ్యయనాన్ని ఎంచుకునే భావితరాలపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రజా సంస్థలకు సంబంధించిన నిర్ణయాలు తక్షణ అవసరాల దృష్టితో మాత్రమే కాకుండా, దీర్ఘకాల సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోవాలి. నాంపల్లి ప్రాంగణాన్ని దాని విద్యా, పరిశోధనా, సాంస్కృతిక స్వరూపంతో పరి రక్షి ంచడం. బాచుపల్లిని భవిష్యత్ విస్తరణకు, ప్రపంచ స్థాయి తెలుగు సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేయడం, పురావస్తు సంపదకు అత్యాధునిక సంరక్షణ, ప్రదర్శన వేదికలను కల్పించడం, అంకిత భావంతో కృషి చేస్తే ఈ మూడు లక్ష్యాలు ఒకేసారి సాధ్యమే. నిజానికి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విషయం లో తెలంగాణ ప్రభుత్వం ముందున్నది సమస్య కాదు. భవిష్యత్ తరాలను

# తగ్గుతున్న జననాలతో మారుతున్న జనాభా చిత్రం

సి.హెచ్. ప్రతాప్

భారత్ జనాభా నిర్మాణంలో నిశ్శబ్దంగా ఒక కీలక మార్పు చోటు చేసుకుంటోంది. ఒకవైపు మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) తగ్గుతుండగా, మరోవైపు వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతోంది. ఈ రెండు పరిణామాలు భవిష్యత్ ఆర్థికవ్యవస్థ, ఆరోగ్యరంగం, సామాజిక భద్రతపై గణనీయ ప్రభావం చూపనున్నాయి. జనాభా పెరుగుదల మాత్రమే కాదు, జనాభా నాణ్యత, వయో నిర్మాణం కూడా అభివృద్ధికి కీలకమనే విషయాన్ని విధాన నిర్ణేతలు గుర్తించాల్సి న సమయం ఆసన్నమైంది. ఒక మహిళ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందో తెలిపే సూచికనే మొత్తం సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) అంటారు.సాధారణంగా 2.1ను ప్రత్యామ్నాయ జననాల రేటు (రిప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ)గా పరిగణిస్తారు. ఈ స్థాయిలో జననాలు కొనసాగితే జనాభా దీర్ఘకాలంలో స్థిరంగా ఉంటుంది. అంతకంటే తక్కువగా ఉంటే భవిష్యత్‌లో యువజనాభా తగ్గేఅవకాశం ఉంటుంది. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారత్‌లో 2019-21 నుంచి 2023-24 వరకు మొత్తం సంతానోత్పత్తి రేటు 2.0 వద్దే స్థిరంగా కొనసాగింది. ఇది ప్రత్యామ్నాయ స్థాయి కంటే తక్కువ. దాదాపు ప్రతి రాష్ట్రంలో టీఎఫ్ఆర్ తగ్గడం లేదా స్థిరంగా ఉండడం గమనార్హం. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్ రాష్ట్రాల్లో మాత్రం స్వల్ప పెరుగుదల నమోదైంది. మరోవైపు బీహార్‌లో దేశంలోనే అత్యధిక టీఎఫ్ఆర్ 2.7గా ఉన్నప్పటికీ, గతంలో నమోదైన 3.0తో పోలిస్తే తగ్గుముఖం పట్టడం విశేషం. సంతానోత్పత్తి రేటు తగ్గడం అంటే కుటుంబ నియంత్రణ విజయవంతమైందనిమాత్రమే అర్థం కాదు. విద్యావకాశాల పెరుగుదల, మహిళలఉపాధి, పట్టణీకరణ, వివాహాల ఆలస్యం, జీవన వ్యయంపెరగడం వంటి అనేక సామాజిక ఆర్థిక అంశాలు దీనికి కారణమవుతున్నాయి. అయితే దీర్ఘకాలంలో యువ జనాభా తగ్గిపోవడం వల్ల శ్రామిక శక్తి క్షీ ణించే ప్రమాదం కూడా ఉంది. అదే సమయంలో భారత్‌లో వృద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు,తూర్పు ఆసియా దేశాలు అధిక ఆదాయ స్థాయికి చేరుకున్న తర్వా త వృద్ధాప్య సమాజాలుగా మారాయి. కానీ భారత్‌మాత్రం దిగువమధ్య ఆదాయ దేశంగానే కొనసాగుతూనే వృద్ధాప్య సమాజం వైపు అడుగులు వేస్తోంది. ఇది దేశానికి కొత్తసవా లుగా మారనుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వృద్ధులకు అవసరమైన బహుళ వ్యాధులచికిత్సకు పూర్తిస్థాయిలో సిద్ధంగా లేవు. గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు, కీళ్ల వ్యాధులు,మతిమరుపు వంటిసమస్యలు ఒకేసారి ఎదుర్కొనే వృద్ధులకు ప్రత్యేక జెరియాట్రిక్ కేర్ అవసరం.అధికశాతం వృద్ధులు ఇప్పటికీ స్వల్పమొత్తంలోని ప్రభుత్వ పింఛన్లపైనే ఆధారపడుతున్నారు. ఇదివారి ఆర్థిక భద్రతకు సరిపోదు.ఈ పరిస్థితులను దృష్టిలోఉంచుకుని ప్రభుత్వం సమగ్ర జనాభా విధానం రూపొందించాలి. ప్రతిజిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక జెరియాట్రిక్ వార్డులు ఏర్పాటు చేయడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వృద్ధులకుఅనుకూల సేవలు విస్తరించడం,లాంగ్‌టర్మ్ కేర్ వ్యవస్థను అభివృద్ధి చేయడం అవసరం. సామాజిక భద్రతా పింఛన్లను పెంచడంతోపాటు, హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని విస్తరించాలి. యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళల ఉపాధి, కుటుంబాలకు శిశు సంరక్షణ సౌకర్యాలు కల్పించడం ద్వారా సమతుల్య జనాభా నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. జనాభా మార్పులను కేవలం గణాంకాలుగా కాకుండా భవిష్యత్

# ఇక కొత్త సంస్కరణలతో 'ఒసిఐ' కార్డులు!



యేచన్ చంద్ర శేఖర్

భారతదేశం 2005ఆగస్టులోపౌరసత్వ చట్టం 1955 సవరణ ద్వారా ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసిఐ) పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ కార్యక్రమాన్ని 2006 జనవరిలో హైదరాబాద్‌లో జరిగిన ప్రవాస భారతీయ దివస్ సదస్సులో లాంఛనంగా ప్రారంభించారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయుల నుండి 'ద్వంద్వ పౌరసత్వం'కోసం వస్తున్న నిరంతర డిమాండ్లను నెరవేర్చడానికి ఈ కార్డును ప్రవేశపెట్టారు. భారత రాజ్యాంగం ద్వంద్వ పౌరసత్వాన్ని ఖచ్చితంగా నిషేధించినందున, ఒక వారధిగా ఓసిఐని సృష్టించారు. ఇది భారతీయ సంతతికి చెందిన విదేశీయులకు (పిఐఐ పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్) భారతదేశంలో నిరవధికంగా నివసించేందుకు, ఉపాధి పొందేందుకు హక్కును, జీవితకాల వీసాను అందిస్తుంది. కానీ అసలు భారతీయ పౌరసత్వం లేదా ఓటింగ్ హక్కులను మంజూరు చేయదు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 53లక్షల మంది నమోదిత ఓసిఐ కార్డుదారులున్నారు. వీరిలో అత్యధికులు భారతీయులు అధికంగా నివసించే అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా కెనడాలలో ఉన్నారు. దరఖాస్తుదారు గతంలో భారత పౌరసత్వం కలిగి ఉన్నా, 1950 జనవరి 26 నాటికి భారతదేశ పౌరుడు లేదా పౌరురాలిగా మారడానికి అర్హత కలిగి ఉన్నా, లేదా అటువంటి అర్హత కలిగిన వ్యక్తి సంతానం, మనవలు లేదా మునిమనవలు అయి ఉన్నా, సాధారణంగా అటువంటి వ్యక్తులు ఓసిఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే, పాకిస్థాన్,బంగ్లాదేశ్ పౌరులు మాత్రం దీనికి అర్హులు కారు. ఓసిఐ కార్డుదారులకుప్రామాణిక వీసా అవసరం లేకుండా భారతదేశంలో పర్యటించడానికి నివసించడానికి బహుళప్రవేశ, జీవితకాల ప్రాప్యతను అందిస్తుంది. భారతదేశంలో ఎంత కాలం బస చేసినా ఫారిన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్ద నమోదు చేసుకోవలసిన అవసరం నుండి వీసాదారునికి మినహాయింపు లభిస్తుంది. దేశీయ విమాన ఛార్జీలుజాతీయ స్మారక చిహ్నాలలో సమాన ప్రవేశ రుసుములతో సహా, ప్రవాస భారతీయుల (ఎన్నారైల)తో సమానమైన ఆర్థిక, ద్రవ్య,విద్యా ప్రయోజనాలను ఓసిఐ కార్డుదారులకు అందిస్తుంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫేమా)ప్రకారం, ఓసిఐ కార్డుదారులు భారతదేశంలో వ్యవసాయ భూములు,తోటభూములు లేదా ఫామ్‌హౌస్‌లను చట్టబద్ధంగా కొనుగోలు చేయలేరు. అయితే, వీరు ఈ ఆస్తులను వారసత్వం ద్వారా లేదా భారతదేశంలో నివసిస్తున్న బంధువు నుండి బహుమతిగా పొందవచ్చు.అయితే, వాటిని మరొక ఓసిఐ కార్డుదారుకు గానీ లేదా విదేశీ జాతీయునికి గానీ అమ్మకూడదు. భారతదేశం ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదు కనుక ఓసిఐ కార్డు ద్వంద్వ పౌర




సత్వ అనుమతి పత్రం కాదు. ఓసిఐ కార్డుదారులు విదేశీ జాతీయులుగానే పరిగణించబడుతారు కనుక వారు భారత దేశ సందర్శనకు విధిగా తమ విదేశీ పాస్‌పోర్ట్‌ను ఉపయోగించాలి. భారత పౌరులకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించే ఓటు హక్కు వీరికి ఉండదు. అంతేకాదు, వీరు ఎలాంటి ప్రభుత్వ పదవులు లేదా రాజ్యాంగ పదవులను (ఉదా., రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి లేదా న్యాయమూర్తి) చేపట్టలేరు. మిషనరీ, జర్నలిస్టిక్ లేదా పర్వతారోహణ కార్యకలాపాలు చేపట్టడానికి లేదా నోటిఫైడ్ పరిమిత/రక్షి త ప్రాంతాలను సందర్శించడానికి వీరు తప్పనిసరిగా అధికారిక ముందస్తు అనుమతి పొందాలి. ఈ కార్డు, అర్హులైన విదేశీ పౌరులు తమ ఓసిఐ వివరాలను తమ మొబైల్ ఫోన్లలో సురక్షి తంగా నిల్వ చేసుకోవడానికి,ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ల వద్ద తమ పాస్‌పోర్ట్‌తో పాటు వాటిని సమర్పించడానికి అనుమ తిస్తుంది. ఈ వ్యవస్థ, కొత్త దరఖాస్తుదారులు ఇప్పటికే ఓసీఐ కార్డు పొందిన వారు ఇద్దరూ తమ డిజిటల్ కార్డు లను ఆన్‌లైన్ ఓసీఐ సర్వీసెస్ పోర్టల్,ఇండియన్ వీసానుమొబైల్ యాప్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవడానికి డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.ఇఓసిఐ పొందిన తర్వాత కూడా ఇప్పటికే ఉన్న భౌతిక ఓసీఐ కార్డులు చెల్లు బాటులో ఉంటాయి. అయితే, ఇఓసిఐ కార్డు పొందినప్ప టికీ, విదేశీ విమానయాన సంస్థల సిబ్బందికి ఈ నూతన ప్రక్రియ పట్ల పూర్తి అవగాహన ఏర్పడే వరకు భారతదేశ పర్యటన సందర్భంగా ప్రతిసారి కూడా ఫిజికల్ బుక్‌లెట్‌ను తమతో ఉంచుకోవాలి. 20ఏళ్ల పైబడిన కార్డుదారులు ఓసిఐ పోర్టల్‌లో తమ కొత్త పాస్‌పోర్ట్ వివరాలను మాత్రమే నమోదు చేయవలసి ఉంటుంది. భౌతిక ఓసిఐ కార్డు జారీ సమయంతో పోలిస్తే ఇఓసిఐ కార్డు జారీసమయానికి చాలా తక్కువ సమయం పడుతుంది. సాధారణంగా భౌతిక ఓసిఐ కార్డు జారీకి 6 నుండి 8 వారాలు పట్టేదానితో పోలిస్తే, ఇఓసిఐ కార్డు 15 పనిదినాలలోనే వేగవంతంగా జారీ చేయ బడుతుంది. ఇ ఓసిఐకి భౌతిక కార్డుతోపోలిస్తే,తక్కువ పత్రా లు అవసరమవుతాయి. అంతేకాదు, మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో దీనిని ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరమైనప్పుడు సంబంధిత అధికారులకు చూపించేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. భౌతిక ఓసిఐ కార్డును ఏ విధంగా పాడవకుండా సురక్షితంగా భద్రపర్చుకోవలసి ఉంటుంది. కానీ ఇఓసిఐ కార్డుతో ఇక అటువంటి బెంగ ఉండదు. ఆన్‌లైన్‌లో ఉండడంతో అది పూర్తిగా సురక్షితం.ఇఓసిఐ కార్డుతో భారతీయ విమానాశ్రయాలలో ఇమ్మిగ్రేషన్ ధృవీకరణ వేగవంతంగా పూర్తవుతుంది. భారత దేశ పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2026, ఓసిఐ దరఖాస్తు ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా దరఖాస్తులనుడూప్లికేట్‌లో (రెండుప్రతులు) సమర్పించాలనే మునుపటి నిబంధనను తొలగించింది. ఎవరైనా ఓసిఐకార్డు కలిగిన వ్యక్తి స్వచ్ఛందంగా తమ కార్డును రద్దు చేసుకోవాలనుకుంటే ప్రత్యేక ఓసిఐ పోర్టల్‌లో ఫారం ట్రిపుల్ ఎక్స్‌ని పూరించడం ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా రద్దు చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న భౌతిక ఓసిఐ కార్డులన్నీ చెల్లుబాటులోనే ఉంటాయి.కాబట్టి, తమ కార్డును ఇఓసిఐగా మార్చుకోవా ల్సి న అవసరంలేదు. చిరునామా, సంప్రదింపు నంబర్ లేదా ఇతర వివరాలలో మార్పుల కోసం తదుపరిసారి అప్‌డేట్ చేసినప్పుడు,సిస్టమ్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

23-7Pg5.qxd:23-7Pg5.qxd 1/1/02 6:29 AM Page 1



# దేశంలో ముగిసిన ప్రజాస్వామ్యం



## పార్లమెంటులో, వీధుల్లో అన్నీ అప్రజాస్వామిక పరిస్థితులే

## విపక్ష ఎంపీలు నల్లజెండాలతో పార్లమెంటు వద్ద ఆందోళన

**న్యూఢిల్లీ:** విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా నల్ల దుస్తులు ధరించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ముగిసిపోయిందని, పార్లమెంట్‌లోనూ, బయట వీధుల్లోనూ అప్రజా స్వామిక పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆరోపిం చారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, యువత, విద్యార్థులకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలపై చర్చ జరగకుండా ప్రభుత్వం పదేపదే అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు సభలో మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికా రిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ చేపట్టిన నిరసనను ప్రస్తావిస్తూ, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైనవని ప్రియాంక అన్నారు. శాంతియుత నిరసనలో ఎలాంటి అప్రజాస్వామికత లేదని, కానీ పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాలు, వీధుల్లో నిరసనకారులపై వ్యవహరిస్తున్న తీరు మాత్రం పూర్తిగా అప్రజాస్వామికమని విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇతర ప్రతిపక్ష సభ్యులు లేచి మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రతి సారీ వారిని అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపిం చారు. సభాపతికూడా చర్చ జరగాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పడం ఆశ్చర్యకరమని, "ఇదేనా ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యం ముగిసిపోయింది" అని ప్రియాంక వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు ప్రదర్శించిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్ వెలుపల ఆందోళన చేపట్టారు. ఈ నిర సనలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు.ప్రధానమంత్రి నివాసం వద్ద జరిగిన కాంగ్రెస్ నిరసన సందర్భంగా రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయంపై స్పందించిన ప్రియాంక, తమను అరెస్ట్ చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. "మేము విద్యార్థులకు అండగా నిలబడి వారి గొంతుకను వినిపిస్తున్నాం. అసలు ప్రశ్న ఏమిటంటే విద్యార్థులపై జరిగినది సరైందా కాదా అని ప్రశ్నించారు.

దేశంలోని ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి ఉపాధ్యాయుడు ఈ సమస్య ఎంత తీవ్రమైందో తెలుసునని ఆమె అన్నారు. విద్యార్థులు తమ హక్కులను మాత్రమే కోరుతున్నారని, ఎంతో కష్టపడి చదువుకుని భవిష్యత్తును నిర్మించుకో వాలనుకునే యువత భవిష్యత్తును ప్రభుత్వం నాశనం చేస్తోందని ఆరోపించారు.ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై కూడా ప్రియాంక విమర్శలు చేశారు. దేశ యువత విద్య కోసం కేవలం రూ.1.4 లక్షల కోట్లు మాత్రమే కేటాయి స్తున్న ప్రభుత్వం, అదానీ, అంబానీ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తోందని ఆరోపించారు. రైతులకు, పేదలకు, విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయడం లేదని విమర్శించారు. మంగళవారం జరిగిన ఘటనలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తదితరులు ప్రధానమంత్రి నివాసం వద్ద ఆకస్మిక ధర్నా చేపట్టి మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత భద్రత కలిగిన ప్రాంతంలో ఈ నిరసన జరగడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన కారులను అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరినా వారు వెనక్కి తగ్గలేదు.దీంతో సాయంత్రం పోలీసులు బలవంతంగా రాహుల్ గాంధీతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసు కున్నారు.

రాహుల్ గాంధీని మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి తరలించగా, ప్రియాంక గాంధీతో పాటు మరికొందరు ఎంపీలను మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ వారిని పోలీస్ స్టేషన్‌లో కలిశారు. విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, తమపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తున్నారని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ అంశం ప్రస్తుతం దేశంలో అత్యంత కీలకమైన సమస్యగా ప్రతిపక్షం భావి స్తోందని, అందుకే లోక్‌సభ, రాజ్యసభల్లో దీనిపై సమగ్ర చర్చ జరిపి తమ అభిప్రాయాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన శరద్ పవార్, సుప్రియా సూలే

# ప్రధాని మోడీతో పవార్, సుప్రియ భేటీ

## శరద్ ఎన్సీపి ఎన్డీయేలో చేరేందుకు రంగం సిద్ధం?

**న్యూఢిల్లీ,జులై 22:** ఒకవైపు నీట్ లీకేజీతో పాటు పలు అంశాలపై పార్లమెంట్ వెలుపల విపక్ష ఎంపీలు తీవ్ర స్థాయిలో నిరసనలు, నినాదాలతో హోరెత్తిస్తుంటే మరోవైపు ప్రధాని కార్యాలయంలో జరిగిన ఒక కీలక భేటీ దేశ రాజకీయాల్లో పెను దుమారాన్ని రేపుతోంది. ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలేలు ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోల్లో ప్రధాని మోడీ స్వయంగా శరద్ పవార్‌ను చిరునవ్వుతో చేతిని పట్టుకుని ఆహ్వానించడం, ఇద్దరు నాయకులు ఎంతోసంతోషంగా నవ్వుకుంటూ చర్చించుకోవడం కనిపించింది. రైతుల సమస్యలు, నీటిపా రుదల రంగానికి సంబంధించిన పలు అంశాలపై పవార్ ప్రధానికి వినతిపత్రం సమర్పించినట్లు సమాచారం. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ సమయంలో 8 మంది ఎంపీలు ఉన్న శరద్ పవార్ పార్టీ మద్దతు ప్రభుత్వానికి చాలా కీలకంగా మారింది. దేశవ్యాప్తంగా 50 శాతం సీట్ల పెంపుపై ప్రభుత్వం లిఖిత పూర్వక హామీ ఇస్తే ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఇటీవలే సుప్రియా సూలే సంకేతాలు ఇచ్చారు. ఈ పరిణామాల మధ్య శరద్ పవార్ పార్టీ ఎన్‌డిఎ కూటమిలో చేరుతుందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. మహారాష్ట్రలోని రెండు ఎన్సీపీ వర్గాలు (అజిత్ పవార్, శరద్ పవార్ వర్గాలు) మళ్లీ విలీనమైతేనే ఎన్డీఎలో అధికారికంగా భాగస్వామ్యం కల్పిస్తామని, వ్యక్తిగతంగా లేదా విడివిడిగా చేర్చుకునే ఉద్దేశం లేదని బిజెపి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. విపక్ష ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడిని తీవ్రతరం చేసిన సమయంలోనే, ఆ కూటమిలోని కీలక నేత శరద్ పవార్ ప్రధానితో భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది.

## నల్లదుస్తులతో పార్లమెంటుకు

# ఇండియా కూటమి ఎంపిలు

**న్యూఢిల్లీ,జులై 22:** ప్రధాని అధికారిక నివాసం వద్ద మంగళవారం జరిగిన హైడ్రామా తర్వాత రెండోరోజు బుధవారం కూడా ఇండియా కూటమి ఎంపీలు తమ నిరసనను తీవ్రతరం చేశారు. పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ఎంపీలందరూ నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్‌కు చేరుకున్నారు. పార్లమెంట్ వెలుపల గుమిగూడిన విపక్ష నేతలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన చలో సంసద్ మార్చ్‌కు మద్దతుగా నిన్న విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ క్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు ఇండియా కూటమి నేతలు ప్రధాని నివాసం వద్ద నిరసనకు యత్నించారు. పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని వ్యాన్లు, బస్సుల్లో తరలించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.

ఈ అరెస్టులు, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ విపక్ష ఎంపీలు నేడు నల్ల దుస్తుల్లో పార్లమెంట్‌కు వచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ సహా పలు పార్టీల ఎంపీలు మకర ద్వార్ వద్ద నిలబడి ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ నిన్న ప్రతిపక్ష నేతను సిగ్గులేకుండా అరెస్ట్ చేసి, గాయపరిచిన తీరు దారుణం. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనం. రాజ్యాంగం ఉనికిలో లేదు. ఈ ప్రభుత్వంతో శాంతియుతంగా పోరాడటమే మా ముందున్న ఏకైక మార్గమని తీవ్రంగా విమర్శించారు.

## నిరాహార దీక్ష విరమించండి

### వాంగ్‌చుక్‌కు సిజెపి విజ్ఞప్తి

### ఆస్పత్రిలో విపక్ష ఎంపిల పరామర్శ

**న్యూఢిల్లీ, జులై 22:** పరీక్షల గందరగోళానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిజెపిచేస్తున్న నిరసనకు బలాన్నిచ్చిన సోనమ్ వాంగ్‌చుక్ నిరా హార దీక్షను విరమించాలని బొద్దింక జనతా పార్టీ విజ్ఞప్తి చేసింది. "సోనమ్‌సార్‌కు సిజెపి విజ్ఞప్తి అని 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో సిజెపి పేర్కొంది. "అత్యంతగౌరవంతో, కృతజ్ఞతతో, దయచేసి మీ నిరా హార దీక్షను విరమించాలని తాము మిమ్మల్ని కోరుతున్నాము. మీ త్యాగం దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తిని చ్చింది. జులై 20న, యువత మీకు, ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రయాణించి వచ్చారు. ఈ పోరాటం ఏ ఒక్క వ్యక్తి కన్నా గొప్పదని, విద్యార్థులు న్యాయానికి అర్హులని మీరు నిరూపించారు. కానీ ప్రస్తుతం, మీరు మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీ నిరాహార దీక్షతో ఈ పోరాటం ముగిసిపోదని మేము వాగ్దానం చేస్తున్నాము. పరీక్షల న్యాయం కోసం మాడిమాండ్లు నెరవేరే వరకు తాము నిరస నలను కొనసాగిస్తాము, ఈ పోరాటాన్ని ముందుకు తీసుకువె ళ్తాము. దీనిని కొనసాగించడానికి తాము చేయగలిగినదంతా చేస్తాము. తాము ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తాము" అని సిజెపి శపథం చేసింది.

**విపక్ష ఎంపిలు పరామర్శ**

గురుగ్రామ్‌లోని మెదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్ చుక్‌ను విపక్ష ఎంపిలు పరామర్శించారు. వాంగ్‌చుక్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి వివేక్ తంఖా, టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరిక ఘోష్, సిపిఎం రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టాస్ ఉన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో విద్యా రంగంలో జవాబుదారీతనం అంశాన్ని చేపడతామని ఎంపిలు ఈ సంద ర్భంగా వాంగ్‌చుక్‌కు హామీనిచ్చాయి.

## దేశానికి మీరు ఎంతో అవసరం..

# దీక్ష విరమించండి



### వాంగ్‌ఛుక్‌ను కలిసిన అభిజిత్ దీప్కే

**న్యూఢిల్లీ,జులై 22:** ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను దీక్ష విరమించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే. ఈ మేరకు బుధవారం తన సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. దేశానికి సోనమ్ వాంగ్‌చుక్ అవసమరమని, అందువల్ల ఆయన దీక్ష విరమించాలని కోరారు. ఆయన ఆరోగ్యం ఇంకా క్షీణిస్తుండటంపై అభిజీత్ ఆందోళన వ్యక్తంచేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, దీక్ష విరమించాలని కోరారు. దేశానికి ఆయన అవసరం ఉందన్నారు. ఇదే సమయంలో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన కొనసాగిస్తామన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత ఆయన దీక్ష విరమించాలని అభిజీత్ దీప్కే కోరడం ఇదే మొదటిసారి. సోనమ్ ఆరోగ్యాన్ని ఇంకా ప్రమాదంలోకి నెట్టడం తమకు ఇష్టం లేదన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ దాదాపు 24 రోజులుగా వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

ఆయనను ఆస్పత్రికి తరలించినప్పటికీ అక్కడ కూడా దీక్ష చేస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరో వైపు నీట్ పేపర్ లీకేజ్, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి అంశాల్లో సిజెపితో చర్చలకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విష యాన్ని కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా తెలిపారు. ఈ విషయంలో సిజెపి నేతలకు మద్దతు లభిస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఉద్యమకారులు కూడా చర్చలకు సిద్ధంగానే ఉన్నారు.

# ఆడబిడ్డల బట్టలు చించేస్తారా!

### లోక్‌సభలో ఎంపి అఖిలేష్ యాదవ్ ఫైర్



**న్యూఢిల్లీ,జులై 22:** నీట్ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అంశం కాంగ్రెస్, బిజెపి లేదా సమాజ్ వాదీ పార్టీ ఇళ్లకు పరిమితమైనది కాదని, దేశంలోని కోట్లమంది విద్యార్థులు, యువత భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన స్పష్టం చేశారు. పేపర్ లీకేజీలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అఖిలేష్ డిమాండ్ చేశారు. సభలో ప్రతిపక్షాల గొంతుకను సరిగ్గా వినకపోతే, రోడ్లపైకి వచ్చి పోరాడటంతప్ప మరోమార్గం ఉండదని హెచ్చరించారు. నిరసనకా రులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, మహిళా విద్యార్థినులను ఈడ్చు కెళ్లడం వంటి అమానవీయ చర్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీరును ఆయన ఎండ గట్టారు. విద్యార్థుల కోసం తామందరం పోరాడుతున్నామని, వాళ్ల సమ స్యలు వినకపోతే ఇలాంటి పరిణామాలే సంభవిస్తాయని అఖిలేష్ పేర్కొ న్నారు. లాఠీఛార్జీ చేయడాన్ని తప్పుపట్టారాయాన. తమ గొంతుకను వినిపించడానికి రోడ్డెక్కిన విద్యార్థుల కాళ్లు చెతులు విరగ్గొట్టారని, తలలు పగులగొట్టారని గుర్తు చేశారు. ఆడపిల్లల బట్టలు చింపారని ఆవేదన వ్యక్తం చేశారు. అలా మీరు చేస్తారా అని స్పీకర్ ను ఉద్దేశించి నిలదీశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే తాము లోక్‌కల్యాణ్ మార్గ్ వద్ద బైఠాయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ సభ్యుడు కెసి వేణుగోపాల్‌కు ఎక్కువ సమయం పాటు మాట్లాడే అవకాశం ఇవ్వడం పట్ల అఖిలేష్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యులు కూర్చున్న వైపు వేలెత్తి చూపుతూ వారితో ఏవైనా లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకున్నారా అని స్పీకర్‌ను ప్రశ్నించారు. తమకు అవకాశం ఇవ్వాలంటూ పదే పదే అడుగుతున్నప్ప టికీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ఎంపిలతో మాట్లాడించడం సమంజసం కాదని చెప్పారు.

## జడ్జిల రిటైర్మెంట్ వయసు

# 61యేళ్లకు పెంపు

### ఈ విషయాన్ని పరిశీలించండి: రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై 22:** న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 యేళ్లకు పెంచే విషయాన్ని పరిశీలించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు కోరింది. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 యేళ్లకు ఏకరీతిగా పెంచాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ జరుపుతూ, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్‌లు జయమాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాన్ని జారీ చేసింది. "అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు (యుటిలు), తమ తమ అధికార పరిధిలోని హైకోర్టులతో సంప్రదించి ఈ విషయంపై ఒకనిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తున్నాము. ఒకవేళ వారు అంగీకరిస్తే, ఆ రాష్ట్రాల్లోని న్యాయాధికారులు 61 యేళ్ల వయస్సు వరకు సర్వీసులో కొనసాగడానికి అనుమతించబడ తారు. అటువంటి కొనసాగింపు ఈ విచారణల తుది ఫలితానికి లోబడి ఉంటుంది" అని ధర్మాసనం ఆదేశించింది.

ఈ నిబంధన ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 65యేళ్లు కాగా, హైకోర్టు న్యాయమూర్తులు 62 యేళ్ల వయస్సులో పదవీ విరమణ చేస్తారు. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 యేళ్లకు ఏకరీతిగా పెంచాలా వద్దా అనే ప్రధాన న్యాయపరమైన ప్రశ్నపై తుది తీర్పునకు ఈ మధ్యంతర ఏర్పాటు ఆటంకం కలిగించదని కూడా అది పేర్కొంది. "రాష్ట్రాలు లేదా హైకోర్టులు ఏ వైఖరి తీసుకున్నప్పటికీ, ప్రారంభంలోనే రూపొందించిన ఈ న్యాయపరమైన ప్రశ్నను ఈ కోర్టు స్వతంత్రంగా నిర్ణయిస్తుందని తాము స్పష్టం చేస్తున్నాము" అని ధర్మాసనం తెలిపింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తమ హైకోర్టులను సంప్రదించిన అనంతరం, రెండు వారాల్లోగా తమ వాదనను రికార్డు చేయాలని ఆదేశించింది.

# ఇరాన్‌పై యుద్ధానికి అమెరికా రూ.3.6 లక్షలకోట్లు వ్యయం

### ప్రతినిధుల సభలో రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ నివేదిక



**వాషింగ్టన్, జులై 22:** ఇరాన్‌తో కొనసాగుతున్న సైనిక చర్యల కోసం అమెరికాకు అక్షరాలా 37.5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ. 3.6 లక్షల కోట్లు ఖర్చయిందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్‌సెత్ వెల్లడించారు. యుద్ధాన్ని కొనసాగించేందుకు, క్షీణిస్తున్న వనరులను తిరిగి సమకూర్చుకునేందుకు మరిన్ని అత్యవసర నిధులు కావాలని ట్రంప్ ప్రభుత్వం కోరుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను చట్టసభ సభ్యులకు అందించారు. సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ ఎదుట జరిగిన విచారణలో హెగ్‌సెత్ ఈ నూతన అంచనాలను తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఆలోపు అయ్యే ఖర్చులనుకూడా కలుపుకుని ఈ అంచనాను రూపొందించారు. గతంలో మే, జూన్ నెలల్లో ఈ వ్యయం సుమారు 29 నుంచి 30 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది. యుద్ధ కార్యకలాపాల కోసం సుమారు 67బిలియన్ డాలర్ల అదనపురక్షణ నిధులను కేటాయిం చాలని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్‌తో కలిసి హెగ్‌సెత్ సెనేట్‌ను అభ్యర్థించారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో మొదలైన ఈఘర్షణ, ఈ నెల ప్రారం భంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ విఫలం కావడంతో మళ్లీ తీవ్రరూపం దాల్చింది. ప్రస్తుతం ఇరుపక్షాల మధ్య ప్రతిరోజూ దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచ చమురు రవా ణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టును బలహీనపరిచే లక్ష్యంగా అమెరికా దాడులు సాగుతున్నాయి. ఈ జలసంధిలో ఏర్పడిన అంతరాయాలు అమెరికాలో గ్యాస్ ధరల పెరుగుదలకు కారణమ య్యాయి. ఈ ఘర్షణలో ఇప్పటివరకు 17 నుంచి 18 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారని, వంద మందికి పైగా గాయపడ్డారని పెంటగాన్ వెల్లడించింది.గాయపడినవారిలో చాలామంది తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. యుద్ధ వ్యూహం, కాలపరిమితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఇరు పార్టీల చట్టసభ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ యుద్ధం వల్ల కలుగుతున్న ఆర్థిక, మానవ నష్టాన్ని డెమొక్రాట్లు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. అత్యవసర నిధులు వెంటనే మంజూరు చేయకపోతే, సైనిక శిక్షణను తగ్గించాల్సి వస్తుందని, పరికరాల నిర్వహణ దెబ్బతిని దేశ రక్షణ సంసిద్ధతపై ప్రభావం పడుతుందని హెగ్‌సెత్ హెచ్చరించారు.

# సంక్షిప్త వార్తలు

## టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ లోక్‌సభనుంచి సస్పెన్షన్



**న్యూఢిల్లీ,జులై 22:** లోక్‌సభ సమావేశాల సందర్భంగా మహిళా ఎంపీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో టిఎంసి పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై సస్పెన్షన్ వేటుపడింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి కల్యాణ్ బెనర్జీని సస్పెండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ వాయిదా పడిన తర్వాత టిఎంసి ఎంపీ కల్యాణ్ బెనర్జీకి.. మాజీ టిఎంసి సభ్యులు కకోలి ఘోష్ దస్తీదార్, శతాబ్ది రాయ్, మితాలి బాగ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కల్యాణ్ బెనర్జీ తమను ఉద్దేశించి అసభ్య కరమైన భాష వాడారని, దూషించారని ఆరోపిస్తూ సదరు మహిళా ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## సాయుధబలగాల్లో అగ్నివీర్‌లకు 50% రిజర్వేషన్

**న్యూఢిల్లీ,జులై 22:** కేంద్ర సాయుధ బలగాల్లోకి మాజీ అగ్నివీరులను పరీక్ష లేకుండానే తీసుకోవాలని, 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించింది. సాధారణంగా బలగాల్లోకి ఎంపిక కోసం నిర్వహించే ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ వంటి పరీక్షలు వీరు రాయాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు ఉన్న 10 శాతం ఉన్న రిజర్వేషన్ 50 శాతానికి పెంచడం విశేషం. నాలుగేండ్ల పదవీకాలం పూర్తయ్యాక అగ్నిపథ్ పథకం నుంచి బయటకు వచ్చే సైనికులకు మరొకసారి సాయుధ బలగాల్లో ఉపాధి లభించనుంది.

## నెతన్యాహు అరెస్టుపై వెనక్కి తగ్గిన మమ్‌దానీ

**న్యూయార్కు, జులై 22:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు న్యూయార్క్ వస్తే అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) వారెంట్ ఆధారంగా అరెస్ట్ చేస్తానన్న ఎన్నికల హామీ నుంచి న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మామ్దానీ వెనక్కి తగ్గారు. నగర పరిపాలనా రంగానికి అటువంటి అరెస్టులు చేసే స్వతంత్ర చట్టపరమైన అధికారం లేదని న్యాయ సమీక్షలో తేలడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

## సౌదీ అణు ఒప్పందానికి ట్రంప్ ఆమోదం



**వాషింగ్టన్, జులై 22:** పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సౌదీ అరేబియాతో అత్యంత ప్రాధాన్యమున్న 30 యేళ్ల పౌర అణు ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ఆమోదంతెలిపారు. ఈచారిత్రక ఒప్పందం ద్వారా సౌదీ అరేబియా భూభాగంలోనే యూరేనియం శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుంది. వాషింగ్టన్, రియాద్ సంయుక్తంగా నిర్వహించే అధ్యయనంలో సాధ్యమేనని తేలితే, అమెరికన్ కంపెనీలు ఈ శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తాయి. తద్వారా విదేశీ పోటీదారులను పక్కనపెట్టి, సౌదీ అణు మౌలిక సదుపాయాల నిర్మాణంలో అమెరికా సంస్థలు పదిలమైన స్థానాన్ని దక్కించుకోవడమే కాకుండా వేల కోట్ల డాలర్ల వ్యాపార ఒప్పందాలను పొందుతాయి.

## ఉగ్రకాల్పుల్లో జవాను మృతి, మరొకరికి తీవ్రగాయాలు



**శ్రీనగర్,జులై 22:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక జవాన్ మరణించగా, మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డు మార్గంలో జరిగింది. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఓజి)కి చెందిన ఇద్దరు జవాన్లు బుధవారం ఉదయం అనంత్‌నాగ్-కోకెర్‌నాగ్ రోడ్డులో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన తీవ్రవాదులు ఈ జవాన్లపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన ఇతర భద్రతా సిబ్బంది వెంటనే వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఆ ఇద్దరిలో తీవ్ర గాయాల కారణంగా ఒక జవాన్ అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు.



అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి

# పీఎం మోదీకి ఆహ్వానం

**ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు ఎంపీ చింతకాయల విజయ్ ఘన స్వాగతం**

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆగస్ట్ 1వ తేదీన జరగనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించేందుకు ఢిల్లీ విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ తోటి ఎంపీలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ 8వ పేజీలో

# దేవికొండలో భారీ అక్రమ మైనింగ్?

**రూ.30 కోట్ల విలువైన గ్రావెల్ అక్రమంగా తరలించారంటూ స్థానికుల ఆందోళన.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**



8లో

# వైమానిక ప్రస్థానంలో సరికొత్త శకం






**అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధమైన భోగాపురం ఎయిర్పోర్ట్ -ఆగస్టు 1న జాతికి అంకితం చేయనున్న దేశ ప్రధాని మోదీ**

ఉపాధి అవకాశాల సృష్టికి ఒక తిరుగులేని వారధి

8లో

స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో..

# నర్సీపట్నం చరిత్రలో సరికొత్త అధ్యాయం

**రూ.500 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు జీవో జారీ**

విశాఖపట్నం -ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, మునుపెన్నడూ చూడని రీతిలో ఒకే ఒక్క తాగునీటి ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 500 కోట్ల భారీ అంచనా వ్యయంతో ప్రతి ఇంటికి తాగునీటిని అందించే ఈ బృహత్తర ప్రాజెక్టుకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీ.ఓ.యస్.ఎం.ఎస్.నంబర్ 93ను జారీ చేయడం చరిత్రాత్మకం. దూరదృష్టి, అంకితభావం కలిగిన దమ్మున్న నాయకుడు, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే శ్వాసగా భావించే అసెంబ్లీ 8వ పేజీలో

నిధుల వినియోగం, పథకాల అమలులో

# పారదర్శకత పాటించాలి

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ఆర్థిక ఫలాలు గిరిజనులకు అందించాలి -ఏపీ శాసన సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఫులపర్తి ఆంజనేయులు**



8లో

కృత్రిమ మేధ యుగంలో మానవ నైపుణ్యాలకు

# ప్రపంచ స్థాయి అవకాశాలు



8లో

# స్పీకర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన హెడ్ కానిస్టేబుల్స్



8లో

**విశాఖలో నకిలీ భూ పత్రాల కుంభకోణం..**

ప్రధాన నిందితుడికి సీఐడీ నోటీసులు -రూ.22 కోట్లకు పైగా మోసం ఆరోపణలు.. రెండు కీలక కేసుల్లో ఇడుపులపాటి శ్రీనివాసరావును విచారించిన సీఐడీ

8లో

పీజీఆర్ఎస్ సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా

# అభిప్రాయాలు తెలపండి

## జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్




విశాఖపట్టణం, జూలై 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (జీపీఆర్ఎస్) ద్వారా సేవలు పొందిన అనంతరం ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జిల్లా, మండల స్థాయి జీపీఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి, సేవలపై తమ అభిప్రాయాలను సులభంగా తెలియజేయ వచ్చని ఆయన సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందు కు, పారదర్శకతను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే కోడ్‌ను స్కాన్ చేసి అభిప్రాయాలను తెలియజేయాలని ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

వీసీఎస్‌సీకి బ్యాంక్ ఆఫ్ బరోడా

# రూ. 8. 5లక్షల సాయం అందజేత

**విశాఖలో 50సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాటు -త్రైమాసిక ఈసీ సమావేశంలో చెక్కు అందజేత -హాజరైన సీపీ బగ్చీ, బ్యాంకు, వీసీఎస్‌సీ**




8లో

# అనుమానాస్పద మృతి

**సగం వరకు కాలిపోయి పడి ఉన్న పురుషుడి మృతదేహం -దర్యాప్తు చేపట్టిన గోపాలపట్నం పోలీసులు**



8లో

**దసరా నుంచి విశాఖ-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్** 8లో

ఏఎమ్సీ,కేజీహెచ్‌లో ఐఏపీ పీజీ క్విజ్

# డివిజనల్ రౌండ్ విజయవంతం



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్ర మెడికల్ కళాశాల పీడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఏపీ పీజీ క్విజ్ డివిజనల్ రౌండ్ బుధవారం విజయవంతంగా ముగిసింది. అమలాపురం నుంచి శ్రీకాకుళం వరకు మొత్తం 9 వైద్య కళాశాలల బృందాలు పాల్గొనగా, ప్రాథమిక రౌండ్ అనంతరం 5 జట్లు ఫైనల్‌కు ఎంపికయ్యాయి. డాక్టర్ రాజా రమేష్ బృందం రూపొందించిన ప్రశ్నలు క్లినికల్ పరిజ్ఞానాన్ని

**జాతీయ అకౌంటింగ్ మాన్యువల్-2.0 రూపకల్పనకు జీవీఎంసీలో ఉన్నతస్థాయి సమీక్ష** 8లో

# పెట్టుబడులకు విశాఖ సిద్ధం

**ప్రాపర్టీల నమోదు చేయాలని కలెక్టర్ పిలుపు -ఐటీ ఇన్‌ఫ్రా పోర్టల్‌లో ఉచిత నమోదు చేసుకోవాలని భవన యజమానులకు సూచన**

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఐటీ రంగ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటీ ఇన్‌ఫ్రా పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు భవన యజమానులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వారు ఈ పోర్టల్‌లో తమ ప్రాపర్టీల వివరాలను ఉచితంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 2000 చదరపు అడుగుల చిన్న ఆఫీస్ స్పేస్‌ల నుంచి పెద్ద కమర్షియల్ భవనాలు, ఖాళీ స్థలాల వరకు ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లకు 8వ పేజీలో

# వైభవ్ జ్యువెలర్స్‌లో 4 వేల కేజీలతో 'ది సిల్వర్ ఎడిట్' గ్రాండ్ సిల్వర్ ఎగ్జిబిషన్

విశాఖపట్నం-ప్రభాతవార్త



వైభవ్ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో "ది సిల్వర్ ఎడిట్" ప్రత్యేక సిల్వర్ ఎగ్జిబిషన్, అమ్మకము జూలై 2 నుంచి 26 వరకు విశాఖపట్నంలోని వి స్క్వేర్ వైభవ్ జ్యువెలర్స్, 8వ అంతస్తులో నిర్వహించనున్నారు. ఈ ఎగ్జిబిషన్ను విశిష్ట అతిథులు కంకటాల మల్లిక్, శ్రీ కన్య శేషు బాబు, మల్లిక్, రెడ్ మ్యాగజెన్ చందు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారి వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన భారతదేశపు అత్యుత్తమ, అత్యద్భుతమైన వెండి కళా నైపుణ్యంతో రూపొందించిన 4,000 కిలోలకు పైగా వెండి కలెక్షన్స్ పూజా సామాగ్రి, సింహాసనాలు, డిన్నర్ సెట్లు, హోమ్ డెకర్ ఐటమ్స్, గిఫ్టింగ్ కలెక్షన్స్, యాంటిక్ సిల్వర్ ఆర్టికల్స్‌తో పాటు మరెన్నో 8వ పేజీలో

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ..

7వ పేజీ తరువాయి ..

సందర్భంగా విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఎంపీ చింతకాయల విజయ్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం తెలిపారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు కూడా పాల్గొని పాల్గొన్నారు.

## వైభవ్ జ్యూయలర్స్‌లో 4వేల కేజీలతో 'ది సిల్వర్ ఎడిట్' గ్రాండ్ సిల్వర్ ఎగ్జిబిషన్

7వ పేజీ తరువాయి ..

ప్రత్యేక వెండి వస్తువులు ఒకే చోట ప్రదర్శించుచున్నారు. ఈ సందర్భంగా సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జే. రఘునాథ్ మాట్లాడుతూ కస్టమర్స్ కోసం పలు ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని పాత వెండిని ఎక్స్‌చేంజ్ చేసి ప్రతి కిలోకు అదనంగా రూ.2,000 పొందగలరని, యాంటిక్ సిల్వర్ ఆర్టికల్స్‌పై ఫ్లాట్ 14.9% 1/4 (తరుగు) మాత్రమే, రెగ్యులర్ వెండి వస్తువులు, పట్టీలపై తయారీ ఛార్జీలు లేవని, ఈ ఆఫర్లను కస్టమర్స్ అందరు వినియోగించుకోవాలని కోరారు. అదనంగా, ఎగ్జిబిషన్ సంధర్భంగా 11 కోడ్ స్కాన్ చేసి సిల్వర్ కాయిన్స్‌తో పాటు ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకునే అవకాశం కూడా కల్పించారు. ఉదయం 10:80ల నుంచి రాత్రి 8:30ల వరకు నిర్వహించే ఈ ప్రత్యేక వెండి ప్రదర్శనను సందర్శించి, భారతీయ వెండి కళా వైభవాన్ని ఆస్వాదించడంతో పాటు ఆకర్షణీయమైన ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని జే.రఘునాథ్ కోరారు.

## అనుమానాస్పద మృతి

విశాఖపట్నం,ప్రభాతవార్త

విశాఖ సిటీ పోలీస్ శాఖ పరిధిలో మరో అనుమానాస్పద మృతి సంఘటన వెలుగు చూసింది. గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 40ఏళ్ల గుర్తు తెలియని పురుషుడి మృతదేహం సగం వరకు కాలిపోయి పడి ఉందంటూ స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. కొత్తపాలెం సమీపంలో ఈ ఘటన వెలుగు చూడడంతో సీఐ సన్యాసిరావు, ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీస్తున్నారు. మృతుడి కాలికి ఒక వేను పెద్దదిగా ఉంది. వ్యక్తిని కాల్చి చంపారా, సదరు వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్నది తేలాల్సి ఉంది. పోలీసులు డాగ్, క్లూస్ బృందాల్ని రప్పించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. నగరంలో ఇటీవల నమోదైన మిస్సింగ్ కేసుల వివరాల్ని ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టామని గోపాలపట్నం పోలీసులు తెలిపారు.

## వీసీఎస్‌సీకి బ్యాంక్ ఆఫ్ బరోడా..

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ)కు బ్యాంకు ఆఫ్ బరోడా రూ.8. 5లక్షల సాయాన్ని అందజేసింది. ఆ బ్యాంక్ 119వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో 50సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాటునందించింది. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ సమక్షంలో ఈ మేరకు "బీవోబీ" ప్రతినిధులు చెక్కును అందజేశారు. అనంతరం నిర్వహించిన వీసీఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) త్రైమాసిక సమీక్షా సమావేశంలో గత త్రైమాసిక పురోగతిని సమీక్షించారు. సభ్యత్వ విస్తరణ, సీఎస్సార్ భాగస్వామ్యాల పెంపు, ప్రజల్లో భద్రతా అవగాహన కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై ప్రతినిధులంతా చర్చించారు. ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్లు, విద్యా సంస్థలు, ప్రజల సహకారంతో విశాఖను మరింత సురక్షితమైన, స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దేందుకు వీసీఎస్‌సీ ఎప్పుడూ ముందుంటుందని ఆ సంఘం ప్రతినిధులు పునరుద్ఘాటించారు.

## కృత్రిమ మేధ యుగంలో మానవ నైపుణ్యాలకు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

కృత్రిమ మేధ రాకతో పరిశ్రమలను వేగంగా మారుస్తున్నప్పటికీ, సృజనాత్మకత, నైతిక నిర్ణయాలు తీసుకోవడం, నాయకత్వ లక్షణాలు మరియు మానవ సంబంధాలను పెంపొందించుకోవడం వంటి మానవ సహజ గుణాలను ఆది భర్తీ చేయలేదని అమెరికాలోని యనివర్సిటీ ఆఫ్ నార్త్ కరొలినా విల్మింగ్టన్ ఛాన్సలర్ డాక్టర్ అశ్విని కె.వోలేటి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో బుధవారం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మారుతున్న ప్రపంచ వ్యాపార రంగానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలతో పాటు ఈ మానవతా విలువలను కూడా సమతుల్యం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. యనివర్సిటీ ఆఫ్ నార్త్ కరొలినా విల్మింగ్టన్ డీన్ డాక్టర్ క్రిస్టోఫర్ ఫినెల్లి మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ) మానవ సామర్థ్యాన్ని పెంచే ఒక శక్తివంతమైన సాధనంగా చూడాలే తప్ప అది మానవ శ్రమకు ప్రత్యామ్నాయం కాదని చెప్పారు. నిరంతర అభ్యాసం, వివిధ రంగాల జ్ఞానం మరియు బలమైన అంతర్వ్యక్తిత్వ నైపుణ్యాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. భవిష్యత్తు వ్యాపార నాయకులుగా, పారిశ్రామికవేత్తలుగా రాణించడానికి జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచన, సహకారం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ విద్యార్థులు కృత్రిమ మేధ (ఏఐ) ని బాధ్యతాయుతంగా ఉపయోగిస్తూనే తమ సమస్య పరిష్కార సామర్థ్యాలను, నైతిక విలువలను మరియు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని కోరారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, ప్రాక్టికల్ లెర్నింగ్ మరియు ఆవిష్కరణలతో కూడిన బోధనా పద్ధతుల ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యను అందించి, విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దడానికి గీతం సంస్థ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడానికి యువత విభిన్న రంగాలపై పరిజ్ఞానం, డిజిటల్ అక్షరాస్యత, విశ్లేషణాత్మక ఆలోచన, భావోద్వేగ నియంత్రణ, పర్యావరణ స్పృహ, పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని కలిగి ఉండాలని గుర్తుచేశారు. విద్యార్థులు తమ నాయకత్వ సామర్థ్యాలను,ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవడానికి ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనలు మరియు గ్లోబల్ నెట్‌వర్కింగ్‌లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు కృత్రిమ మేధ(ఏఐ) వ్యాపారవేత్తగా ఎదగడం, అంతర్జాతీయ ఉన్నత ఆవిష్కరణలు, ఉద్యోగావకాశాలు మరియు భవిష్యత్తు వ్యాపార నాయకత్వం వంటి అంశాలపై విదేశీ ప్రతినిధులతో సలహాలను, సందేహాలను పంచుకున్నారు.

## దారపాలెంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి శ్రీకారం

ఆరిలోవ, జులై 22, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ధారపాలెంలో బుధవారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జీవీఎంసీ నిధులు 35 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో వార్డులో ఉన్నటువంటి సమస్యలను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, అదేవిదంగా కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న అనుకున్న మాట ప్రకారం తల్లికి వందనం పథకం ద్వారా ఒకటి నుండి పదవతరగతి వరకు చదువుకున్న పిల్లల తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం సొమ్మును విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారని, అలాగే ఇంటర్మీడియట్ చదివిన పిల్లలకు కూడా ఆగష్టు నెలలో వారి తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం సొమ్మును జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్క్స్ ఈఇ గంగాధర్,డిఈ చంద్రమౌళి, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత, విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పాత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి తో పాటు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

పద్మనాభం, జూలై 22, ప్రభాతవార్త



మండలంలో స్వర్ణ గ్రామాల పథకంలో భాగంగా ఎంపికైన కృష్ణాపురం పద్మనాభం గ్రామం న చివాలయాలను బుధవారము స్వర్ణ గ్రామాల ప్రత్యేక అధికారిని పూర్ణిమ దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సచివాలయ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సేవలను ప్రజలకు చేరు చేయడంలో నిర్లక్ష్మహిస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. అనంతరము సచివాలయ రికార్డులను, తల్లికి వందనం జాబితాను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండారు చిన్నారావు, మండల సచివాలయ డిప్యూటీ ఎండిఓ రామకృష్ణ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిధుల వినియోగం, పథకాల అమలులో ..

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త :

ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు విషయంలో పారదర్శకత పాటించాలని, జవాబుదారీతనంతో కూడిన విధానాలు అవలంబించాలని ఏపీ శాసన సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి ఆంజనేయులు పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా విశాఖపట్టణం విచ్చేసిన కమిటీ బుధవారం ఏయూ పరిధిలోని ఐఐఎం భవనంలో ఏయూ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించింది. 2014-19 కాలంలో జరిగిన కార్యక్రమాలు, ఆడిట్ నివేదికల్లో పేర్కొన్న అభ్యంతరాలపై ఆయా శాఖల అధికారులను వివరణ కోరింది. సందేహాలను నివృత్తి చేసుకోవటంతో పూర్తి వివరాలను అడిగి తెలుసుకుంది. ఏయూ పరిపాలనా విధానాల్లో అవలంబిస్తున్న పద్ధతులు, గిరిజన సంక్షేమ శాఖలో నిధుల వినియోగం గురించి ఆరా తీసిన కమిటీ పలు అంశాలపై తగిన మార్గదర్శకాలు జారీ చేసింది. సమీక్ష అనంతరం మాట్లాడిన ఛైర్మన్ పులపర్తి ఆంజనేయులు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు ఉపాధ్యాయులు-విద్యార్థుల నిష్పత్తిని మెరుగుపరచాలని సూచించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాలని హితవు పలికారు. కెరీర్ కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం అందించాలని, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠ్యాంశాలతో పాటు కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వీలైతే ఇంజనీరింగ్ విద్యార్థులకు పోలవరం, అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను చూపించాలన్నారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు పరిశోధన కార్యకలాపాలను ప్రోత్సహించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, ఇతర ఆర్థిక సహాయ పథకాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. నూతన కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ సెల్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, లింగ సమానత్వం, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఏయూ వెబ్సైట్ పేజీ సమర్థంగా నిర్వహించటంతో పాటు, సోషల్ మీడియాను ఫాలో అవ్వాలని, విద్యార్థులకు తాజా సమాచారం అందించాలని సూచించారు. ఏయూలాంటి సరస్వతీ నిలయంలో అధికారులందరితో కలిసి సమీక్ష చేయటం సంతోషంగా ఉందని ఛైర్మన్ చివరిగా పేర్కొన్నారు.

### గిరిజనులకు సేవ చేయటమంటే.. దేవుడికి చేసినట్లే

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆర్థిక సహాయ పథకాల వివరాలను సమీక్షించిన ఛైర్మన్, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. పథకాల అమలులో జాప్యం లేకుండా, ట్రైకార్ నిధులను సక్రమంగా వినియోగించేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గిరిజనులకు సేవ చేయటమంటే.. దేవుడికి చేసినట్లే అని పేర్కొంటూ వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని సూచించారు. అందరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు తప్పకుండా అందించాలని పేర్కొ న్నారు. సాంకేతిక కారణాలతో వారికి వచ్చే పథకాలను, ఆర్థిక ఫలాలను అడ్డుకోవద్దని హితవు పలికారు. సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, అరిమిల్లి రాధాకృష్ణ, బూర్ల రామాంజనేయులు, శ్రీరామ్ రాజగోపాల్, కోళ్ల లలిత కుమారి, అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఎం. విజయ్ రాజు, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సాయికృష్ణ, ఏయూ వీసీ జి.పి. రాజశేఖర్, రిజిస్ట్రార్ కె. రాంబాబు, రెక్టార్ పి. కింగ్, ట్రైకార్ ఎండీ మణికుమార్, డీటీడబ్ల్యువో సురేశ్ కుమార్, ఏయూలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు విశాఖ సిద్ధం..

7వ పేజీ తరువాయి ..

లీజుకు ఇవ్వాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దీంతో విశాఖకు మరిన్ని ఐటీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. పోర్టల్‌లో నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాల కోసం జిల్లా ఐటీ మేనేజర్‌ను 7993323113 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## వైమానిక ప్రస్థానంలో..

విశాఖపట్నం, జూలై 22.ప్రభాత వార్త

భారతీయ విమానయాన రంగంలో మరో అద్భుతమైన చరిత్రను ఆవిష్కరించేందుకు రంగం సిద్ధమైంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుస్తూ, భోగాపురం వద్ద అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఆగస్టు 1న జాతికి అంకితం కానుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదు; ఇది ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల సృష్టికి ఒక తిరుగులేని వారధిగా నిలవనుంది.

### అత్యుత్తమ మౌలిక వసతులు - ప్రత్యేకతలు

ప్రముఖ విమానాశ్రయ సంస్థ జీఎంఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంది. భారీ విమానాలు సైతం సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 3,800 మీటర్ల పొడవు గల 'కోడ్ 4ఈ' రన్‌వేను ఏర్పాటు చేశారు. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యంతోప్రారంభమవుతుండగా, భవిష్యత్తులో దశలవారీగా దీనిని 4 కోట్ల మందికి పైగా విస్తరించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక కార్గో సదుపాయాలు ఉండటం వల్ల స్థానిక ఎగుమతులకు ఎంతో ఊతం లభిస్తుంది.

### చట్టబద్ధమైన అనుమతులు పూర్తి

ప్రారంభోత్సవం అనంతరమే కాకుండా, తక్షణమే వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ఈ విమానాశ్రయం అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులను సాధించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆమోదాలు, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ మరియు కస్టమ్స్ నోటిఫికేషన్‌లు, ?ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి క్లియరెన్స్‌లు జారీ అయ్యాయి.

### ప్రాంతీయ అనుసంధానం - ఆర్థిక విప్లవం

భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో బాటు దక్షిణ ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్‌లోని సరిహద్దు జిల్లాల ప్రజలకు ప్రధాన విమానయాన మార్గంగా మారుతుంది.

### రహదారుల అనుసంధానం

ప్రయాణీకులు సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నం నుంచి ఇప్పటికే 7 అప్రోచ్ రోడ్లతో కూడిన అధునాతన హైవే కనెక్టివిటీని అందుబాటులోకి తెచ్చాయి. ఇతర జిల్లాలనుంచి కూడా అనుసంధానానికి ప్రణాళికలను రూపొందించారు. ఇన్నాళ్లూ వెనుకబడ్డ జిల్లాగా ముద్ర పడ్డ విజయనగరం జిల్లా ఆ ముద్రను తుడిచేసుకుని, రాష్ట్రానికి వెన్నుముక జిల్లాగా మారేందుకు భోగాపురం విమానాశ్రయం సరికొత్త బాటను వేస్తుందనడంలో సందేహం లేదు.

## ఏఎమ్సీ,కేజీహెచ్‌లో ఐఏపీ పీజీ క్విజ్

7వ పేజీ తరువాయి ..

పరీక్షించే విధంగా మొస్తరు క్లిష్టతతో ఉండగా, క్విజ్ మాస్టర్ డాక్టర్ . మదన్ మోహన్ సమర్థవంతంగా నిర్వహించారు. స్కోరర్లుగా డాక్టర్ రమణ మల్లి, డాక్టర్ రమ్య సేవలందించారు. రెయిన్‌బో, మెడికోవర్ ఆసుపత్రుల బృందాలు అత్యుత్తమ సన్నద్ధతతో పాల్గొని ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాయి. ఫైనల్లో ఆంధ్ర మెడికల్ కళాశాల (ఏఎంసి) రంగరాయ మెడికల్ కళాశాల (ఆర్ఎంసి) మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా, చివరకు రాపిడ్ ఫైర్ రౌండ్ ఏఎమ్సీ టీం విజేతగా నిలిచింది.ఇంటర్న్‌లు కూడా గ్యాలరీ నుంచి ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చారు.కార్యక్రమ నిర్వహణను డాక్టర్ తాతం నాయుడు ఎలాంటి ఆటంకాలులేకుండాసమర్థవంతంగా నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందజేసి, అనంతరం పీడియాట్రిక్స్ విభాగంలో విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పిల్లల విభాగాధి పతి డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, కార్యక్రమ విజయానికి సహకరించిన పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, క్విజ్ మాస్టర్, నిర్వాహకులు, స్పాన్సర్లు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాల్గొన్న ప్రతి విద్యార్థి విలువైన అనుభవంతో పాటు ఆంధ్ర మెడికల్ కళాశాల ఆతిథ్యాన్ని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ అకౌంటింగ్ మాన్యువల్-2.0 రూపకల్పనకు..



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో ఆధునిక అకౌంటింగ్ ప్రమాణాల అమలుకు రూపొందిస్తున్న జాతీయ మున్సిపల్ అకౌంటింగ్ మాన్యువల్ (ఎన్ఎంఏఎం-2.0) ఫీల్డ్ అసెస్‌మెంట్‌లో భాగంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీఏజీ) కార్యాలయానికి చెందిన గవర్నమెంట్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ అడ్వైజరీ బోర్డ్ (గాసాబ్) అడ్వైజర్, చైర్‌పర్సన్ అల్కా రెహానీ భరద్వాజ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ స్థానిక సంస్థల్లో అమలవుతున్న అకౌంటింగ్ విధానాలు, డిజిటల్ ఆర్థిక నిర్వహణ వ్యవస్థలు, డేటా ఇంటర్‌ఆపరబిలిటీ, ఆర్థిక పారదర్శకత, సాంకేతిక సామర్థ్యాలపై సమగ్ర చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎన్ఎంఏఎం-2.0 రూపొందిస్తున్నట్లు గాసాబ్ అధికారులు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీలో అమలవుతున్న ఈ-మున్సిపల్ ఈఆర్‌పీ, డిజిటల్ అకౌంటింగ్ వ్యవస్థ, బడ్జెట్ నిర్వహణ, ఆదాయ-వ్యయాల నిర్వహణ, డిజిటల్ చెల్లింపులు, ఆస్తుల నిర్వహణ, వార్షిక ఆర్థిక నివేదికలు, పారదర్శక ఆర్థిక వ్యవస్థ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే 'అకౌంటింగ్ అండ్ డిజిటల్ మెచ్యూరిటీ అసెస్‌మెంట్'కు సంబంధించిన 40 అంశాల ప్రశ్నావళికి జీవీఎంసీ తరఫున సమగ్ర సమాధానాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్ పాల్గొని, రాష్ట్రంలో డిజిటల్ పరిపాలన, పారదర్శక అకౌంటింగ్ విధానాల అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్ఎంఏఎం-2.0 అమలుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో జీవీఎంసీ ఆర్థిక, ఐటీ విభాగాల అధికారులు, గాసాబ్ ప్రతినిధులు, జనాగ్రహ, ఈ-గవ్ ఫౌండేషన్ ప్రతినిధులు, పట్టణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన హెడ్ కానిస్టేబుల్స్

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ (సివిల్) తమ సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడిని బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సభాపతికి అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లా పునర్విభజన అనంతరం అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలుగా ఏర్పడిన నేపథ్యంలో, హెడ్ కానిస్టేబుల్ (సివిల్) పోస్టులను తిరిగి జోనల్ కేడర్‌గా పునరుద్ధరించాలని లేదా ప్రత్యామ్నాయంగా రాష్ట్రపతి ఉత్తర్వులు-2025లోని పారా 3(5) ప్రకారం అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలిపి కాంటిగ్యూయస్ డిస్ట్రిక్ట్ కేడర్‌గా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వారు తమ వినతిపత్రంలో కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర ఉద్యోగులు ఎదుర్కొంటున్న భౌగోళిక, చట్టపరమైన మరియు ఆచరణాత్మక ఇబ్బందులను ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ అంశంపై స్పందించిన స్పీకర్, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## దేవికొండలో భారీ అక్రమ మైనింగ్?

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం దేశపాత్రునిపాలెం సమీపంలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన దేవికొండలో భారీ ఎత్తున అక్రమ మైనింగ్ జరిగినట్లు స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కొండను పెద్దఎత్తున తవ్వి సుమారు రూ.30 కోట్ల విలువైన గ్రావెల్‌ను అక్రమంగా తరలించినట్లు వారు పేర్కొంటున్నారు. ఈ తవ్వకాల కారణంగా కొండ స్వరూపమే మారిపోయిందని, ప్రకృతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, గత కొంతకాలంగా భారీ యంత్రాలతో నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. దాదాపు మూడు లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా గ్రావెల్‌ను తవ్వి తరలించినట్లు అంచనా వేస్తున్నారు. ఇంత పెద్ద స్థాయిలో తవ్వకాలు జరిగినా సంబంధిత అధికారులు గుర్తించకపోవడం లేదా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పలుమార్లు ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు స్పందన లేదని, సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించలేదని వారు చెబుతున్నారు. భారీ యంత్రాలతో తవ్వకాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడం, అక్రమ మైనింగ్ నిరాటంకంగా సాగడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వనరులను కాపాడాల్సిన అధికారులు తమ బాధ్యతలను విస్మరించారని విమర్శిస్తున్నారు. దేవికొండలో జరిగినట్లు చెబుతున్న అక్రమ మైనింగ్‌పై జిల్లా యంత్రాంగం వెంటనే సమగ్ర విచారణ జరిపి, నష్టం ఎంత జరిగిందో అంచనా వేయాలని, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## విశాఖలో నకిలీ భూ పత్రాల కుంభకోణం

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

నకిలీ భూ పత్రాల సృష్టి, కోట్ల రూపాయల భూ లావాదేవీల్లో మోసం ఆరోపణలకు సంబంధించిన రెండు కీలక కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇదుపులపాటి శ్రీనివాసరావును సీఐడీ రీజినల్ కార్యాలయం అధికారులు మంగళవారం విచారించారు. మరో కేసు దర్యాప్తులో భాగంగా విజయవాడలో హాజరు కావాలని ఆయనకు నోటీసులు కూడా జారీ చేశారు. సీఐడీ వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి విశాఖపట్నం రూరల్ తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు అనంతరం దర్యాప్తు సీఐడీకి బదిలీ అయింది. మధురవాడలో 3.47 ఎకరాల భూమికి సంబంధించి సెటిల్‌మెంట్ అధికారి పేరుతో నకిలీ ఉత్తర్వులు సృష్టించి, వాటి ఆధారంగా రెవెన్యూ రికార్డులు మార్చాలని, కొత్త పాస్‌బుక్ జారీ చేయాలని దరఖాస్తు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో అలాంటి ఉత్తర్వులు ఎప్పుడూ జారీ కాలేదని అధికారులు నిర్ధారించడంతో ఆ పత్రాలు నకిలీవిగా తేలినట్లు సీఐడీ వెల్లడించింది. ఇక ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని పటమట పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో కేసులో, ఇదుపులపాటి శ్రీనివాసరావు, ఆయన భార్య ఇదుపులపాటి మాధవిపై భూమి కొనుగోలు పేరుతో రూ.11.99 కోట్లకు పైగా తీసుకుని, ఒప్పందానికి విరుద్ధంగా కేవలం 5.38 ఎకరాల భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసి, మిగిలిన భూమిని తమ సంస్థ పేరిట నమోదు చేసుకుని రూ.10.05 కోట్లకు పైగా మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు కేసుల దర్యాప్తులో భాగంగా ఇదుపులపాటి శ్రీనివాసరావును విశాఖలోని సీఐడీ రీజినల్ కార్యాలయానికి పిలిపించి నకిలీ సెటిల్‌మెంట్ పత్రాల మూలాలు, భూ లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అలాగే పటమట పోలీస్ స్టేషన్ కేసు దర్యాప్తు నిమిత్తం విజయవాడ సీఐడీ రీజినల్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులు అందజేశారు. ఈ రెండు కేసుల్లో నకిలీ పత్రాల తయారీ, భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు, భారీ ఆర్థిక లావాదేవీలపై సీఐడీ అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## దసరా నుంచి విశాఖ-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్

### ప్రయాణీకులకు త్వరలో శుభవార్త..

### -పండుగ సీజన్‌లో సేవలు ప్రారంభించే దిశగా రైల్వే కసరత్తు

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

దసరా పండుగ నాటికి విశాఖపట్నం-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ రైలు అందుబాటులోకి వస్తే రెండు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఐటీ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. దక్షిణ కోస్తా రైల్వే ఏర్పాటైన తర్వాత విశాఖ నుంచి మరో వందే భారత్ సేవ అందుబాటులోకి రానుండటంతో ప్రయాణికుల్లో ఆసక్తి నెలకొంది. రైలు మార్గం, సమయాలు, నిలుపుదల స్టేషన్లపై రైల్వే శాఖ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో..

7వ పేజీ తరువాయి ..

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ, కృషితోనే ఈ కల సాకారమైంది. నర్సీపట్నం ప్రజల చిరకాల వాంఛ అయిన తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే బలమైన సంకల్పంతో ఆయన చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఈ భారీ ప్రాజెక్టు నియోజకవర్గానికి సాధ్యపడింది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు పత్రిక సమావేశంలో బుధవారం మాట్లాడారు కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపడుతున్న ఈ తాగునీటి ప్రాజెక్టును నిర్దేశిత లక్ష్యం ప్రకారం జూన్ 2028 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. పనులను అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రతి ఇంటికి మెరుగైన తాగునీటి సరఫరా అందించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి నియోజకవర్గ ప్రజల తరపున, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, D S PRAKASH alias DONTY SURYA PRAKASH alias DONTHI SURYA PRAKASH alias D SURYA PRAKASH S/o DONTY VENKATA RAMANAIAH RAJAIAH, R/o H.No 3-35, Post Office Road, PO: Gorantla, DIST: Ananthapuramu, Andhra Pradesh - 515231, have changed my name and shall hereafter D SURYA PRAKASH

(Ro.No. 16141)

★ I, SAFDAR ALI KHAN S/O ABBAS ALI KHAN previously called SUFDAR ALI KHAN R/O 4-93, MADANI NAGAR,PEDDA NARAVA, GOPALAPATNAM,PENDURTHI, VISAKHAPATNAM, now changed my name from SUFDAR ALI KHAN to SAFDAR ALI KHAN. Henceforth I will be called as SAFDAR ALI KHAN for all purposes.

(Ro.No.16087)

★ I, MOHAMMAD GHOUSE S/O MOHAMMAD KHASIM, previously called MOHAMMED GHOUSE R/O 24-64-3/1, AMBUSARANG STREET, I TOWN, KOTA VEEDHI, VISAKHAPATNAM, now changed my name from MOHAMMED GHOUSE to MOHAMMAD GHOUSE. Henceforth I will be called as MOHAMMAD GHOUSE for all purposes.

(Ro.No.16082)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## సుస్థిర ఆస్తుల ఏర్పాటుతో పంచాయతీ ఆదాయం పెంపునకు వినూత్న చర్య

### పీడీఓ అనూషను ప్రశంసించిన డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్





పాడేరు,జూలై 22,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మినుములూరు గ్రామ పంచాయతీ చేపట్టిన సుస్థిర ఆస్తుల సృష్టి ఆదర్శనీయమని డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మినుములూరు గ్రామ పంచాయతీలో దీనద యాళ్ పంచాయత్ సశక్తీకరణ పురస్కార్ కింద లభించిన రూ.8 లక్షల ప్రోత్సాహక నిధులతో నిర్మించిన రెండు వాణిజ్య దుకాణాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి అధికారి మిరియాల వెంకట సాయి అనూష, పంచాయతీరాజ్ కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీకి దీర్ఘకాలిక ఆదాయాన్ని అందించే శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టిసారించారని ఆయన తెలిపారు. నిధుల వినియోగంలో ఆర్థిక క్రమశిక్షణ పాటి స్తూ, ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయ మన్నారు.గ్రామసభలను ప్రజల భాగస్వామ్యంతో అర్థవంతంగా నిర్వహించి, గ్రామాభివృద్ధికి దోహదపడిన తీరు భారతప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ దృష్టిని ఆకర్షించింద న్నారు. మినుము లూరు గ్రామ పంచాయతీ ఉత్తమ పరిపాలనను గుర్తించి, మంత్రిత్వ శాఖ విడుదల చేసిన కంపెండియంలో ప్రత్యేకంగా ప్రస్తావించడం గ్రామ పంచాయతీకి దక్కిన గౌరవమని పీఎస్ కుమార్ పేర్కొన్నారు.2025లో భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ గ్రామాన్ని సందర్శించి, పంచాయతీ పరిపా లన, ఆర్థిక నిర్వహణ, గ్రామసభల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రశం సించిన విషయా న్ని గుర్తుచేశారు. నూతనంగా నిర్మించిన దుకాణాలకు తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించి, పారదర్శక విధానంలో ఆసక్తి గల వారికి నెలవారీ అద్దెకు కేటాయించాలని పంచాయతీ అభివృద్ధి అధికారికి డివిజనల్ పంచాయతీ అధికారి సూచించారు. దీని ద్వారా గ్రామ పంచాయతీ స్వంత ఆదాయం పెరిగి, భవి ష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా తోడ్పాటుగా నిలుస్తుందన్నారు.ఈ సందర్భంగా శాశ్వత ఆస్తి నిర్మా ణంలో విశేష కృషి చేసిన పంచాయతీ అభివృద్ధి అధికారి మిరియాల వెంకట సాయి అనూష, పెసా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లంకెల చిట్టెమ్మ, గ్రామ ప్రజలను డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ అభినందించారు.

## ఏపీ ఓపెన్ స్కూల్‌లో పది, ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం



పాడేరు,జూలై 22, ప్రభాతవార్త:

ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి, ఇంటర్మీ డియట్ ప్రవేశాల బ్రోచర్‌ను డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షల విభాగం) శశికుమార్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తి చేసిన వారు 10వ తరగతి ప్రవేశాలకు 15 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, ఇతర కారణాలతో సాధారణ విద్యను కొనసాగించలేకపోయిన వారు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొని తమ విద్యను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్ కుమార్ జిల్లాలోని అందరు పంచా యతీ అభివృద్ధి అధికారులు ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు, స్వయం సహాయక సంఘాలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సచివాలయాల ద్వారా ప్రవేశాల సమాచారాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. ముఖ్యంగా చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అర్హత కలిగిన అభ్యర్థికి ఈ సమాచారం చేరేలా కృషిచేయాలని, ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను కొనసాగించడం వల్ల ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పీఎస్ కుమార్ పేర్కొన్నారు.

## మెగా పీటీఎం 4.0 నిర్వహణకు నిధులు విడుదల

పాడేరు, జూలై 22,ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న "మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (ఏం.పీ.టి ఎం4.0) విజయవంతానికి వాటి నిర్వహణ కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసినట్లు సమ గ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా.వి.ఎ. స్వామి నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు, సమగ్ర శిక్ష, బి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కలిపి రూ.9..98 కోట్ల బడ్జెట్ను విడుదల చేయగా, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని 2034 పాఠశాలలకు రూ.40 లక్షల,38 వేల,మూడు వందల రూపాయలు ,నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు జారీ చేసిన ఆదేశాలు ప్రకారం, ఈ నిధులను సంబంధిత పాఠశాలల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తామని ఆయన తెలిపారు.మెగా పీటీఎం 4.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించి, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## 24న పాడేరు మండల సర్వసభ్య సమావేశం

పాడేరు,జూలై22,ప్రభాతవార్త:

ఈ నెల 24 వ తేదీ పాడేరు మండల సర్వసభ్య సమావేశంశుక్రవారంఉదయం 11 గంటలకు పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని పాడేరు ఎంపీడీఓ తేజ్ రతన్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించనున్నామన్నారు. కావున, మండల పరిధిలోని ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమావేశానికి సకాలంలో హాజరై, తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ రతన్ తేజ్ కోరారు.

## దుంబ్రిగుడలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు




పాడేరు,జూలై21,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ, ఉత్తర్వుల మేరకు హెడ్క్వార్టర్స్ అధికారులు కే. సింగయ్య, డీఎస్పీ స్టాఫ్,అల్లూరి జిల్లా దుంబ్రిగూడ పోలీసులు సంయుక్తంగా పెద్ద ఎత్తున దుంబ్రిగూడ జామిగూడ మహిళా ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల, లోగిలి బొందుగూడ గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, గ్రామస్థులతో డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, అలాగే ఎన్ డి పి ఎస్ చట్టం--1985 కింద ఉన్న కఠినమైన శిక్షల గురించి వివరించారు. తద్వారా మన గ్రామం, జిల్లా, రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ "ఈగల్ వారియర్స్"గా పనిచేయాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు, యువత, ప్రజలకు అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

### అల్లూరి జిల్లాను పూర్వ జోన్-1లో కొనసాగిస్తూ

## తక్షణ అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలి

పాడేరు,జూలై22,ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి ఈరోజు విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి సమక్షంలో గిరిజన తెగల శాసనసభ్యులు, గిరిజన మేధావులు, పదవీ విరమణ పొందిన ఉన్నతాధికారులు, గిరిజన ఉద్యోగ సంఘాలు, వివిధ గిరిజన ప్రజా సంఘాలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అల్లూరి జిల్లా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్. రవీంద్రబాబు పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సంజీవరాజు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గుల్లేలి సింహాద్రి, ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కో-చైర్మన్ కుడుముల కాంతారావు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం రూపకల్పనపై సుదీర్ఘ సమీక్ష

పాడేరు,జూలై 22,ప్రభాతవార్త:



అమరావతిలోని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాల యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి అధ్యక్షతన షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం రూపకల్పనపై సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ సదాభార్గవి, తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ చైర్మన్ టి. బాబూరావు నాయుడు మాట్లాడుతూ జీవో నెం. 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరాన్ని వివరించారు. చట్టం రూపకల్ప నకు సంబంధించి పలు న్యాయపరమైన సూచనలు, సలహాలు అందజేస్తూ, ఆదివాసీల హక్కులను పరిరక్షిం చేలా సమగ్ర చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సమావేశంలో కె. నివాస్ రావు, మొడియం శ్రీనివాస్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాసాడా ఈశ్వర రావు, ఆదివాసీ జేఏసీ కన్వీనర్ రామారావు దొర, ఆదివాసీ జేఏసీ నాయకులు కంగల శ్రీనివాసరావు, జనసేన నాయకులు నిమ్మక జయరాజు, తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. షెడ్యూల్ ప్రాంతాలలో స్థానిక గిరిజనుల ఉద్యోగ హక్కులను పరిరక్షించేలా బలమైన చట్టాన్ని రూపొందిం చేందుకు ప్రభుత్వం సానుకూలంగా చర్యలు చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కోరారు.

## 24న సీఎంను కలవడానికి చలో రంపచోడవరం



పాడేరు,జూలై22,ప్రభాతవార్త

పాడేరు ఏపీటీఎఫ్ భవనంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం స్పెషల్ డి ఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ ఎస్. ధర్మన్న పడల్ అధ్యక్షత న బుదవారం నిర్వహించారు. సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బలదేవ్ , గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధ కృష్ణ మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు, రిజర్వేషన్ల అమలు విషయంపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.గత ఏడాది స్పెషల్ డి ఎస్సీ సాధన కమిటీ పోరాటం వల్ల ప్రభుత్వం నియమించిన ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందన్నారు.ఈ నెల 24వ తేదీన రంపచోడవరం వస్తున్న సీఎం సమక్షంలో 100% రిజర్వేషన్ అమలు ఉత్తర్వులు జారీ చేయాలనీ డిమాండ్ చేసారు.ఆదివాసీ ప్రజలంతా ఈనెల 24వ తేదీన రంప చోడవరం బహిరంగ సభకు తరలి వచ్చి సీఎం ని కలవాలని రౌండ్ టేబుల్ సమావేశం నుంచి విజ్ఞప్తి చేసా రు. కార్యక్రమంలో ఏం. ఎన్ ఎస్ జిల్లా నాయకులు పల్లుల ప్రసాద్, హ్యూమన్ రైస్ జిల్లా ప్రెసిడెంట్ తరడ రాము, ఎస్ సింహాద్రి, డిఎల్ఓ నాయకులు కొత్తయా, ఆదివాసి పరిరక్షణ నాయకులు సిహెచ్ మోహన్, ఆదివాసి మిత్ర భీముడు, డీఎల్లో రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్, ఏపీటీఎఫ్ నాయకులు సుందర్రావు, నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు ఖర్జవై కుమార్ ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జగన్, ఉద్యోగుల సంఘం నాయకులు కొండబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్, కొమ్మ బాలరాజ్, వంతల నాగేశ్వరరావు, మహిళా సంఘం లత కుమారి, హైమా, విమల, పెదబయలు జెడ్పిటిసి కే బుంజుబాబు, పెదబయలు మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు, భూముల రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత

గూడెంకొత్తవీధి, జులై 22, ప్రభాతవార్త :



గిరిజన ప్రాంతాల హక్కులు, భూముల రక్షణకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని జనసేన పార్టీ గూడెం కొత్తవీధి మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి తెలిపారు. జీవో నెం.3 పునరుద్ధరణ, 1/70 చట్టం కఠిన అమలు, బాక్సైట్ మైనింగ్ నిలిపివేతపై గిరిజన సంఘాలు, ప్రజలు చేసిన ఉద్యమాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం శుభపరిణామన్నారు. గిరిజనుల ఆకాంక్షలను గుర్తిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైదాన ప్రాంతాల వారి అక్రమ కబ్జాల నుండి ఏజెన్సీ భూములను కాపాడేలా, అలాగే గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగ నియామకాలు స్థానిక గిరిజనులకే దక్కేలా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని విష్ణుమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

## దస్తావేజు లేఖరుల నిరసనకు వైసీపీ నేతలు సంఘీభావం



అనకాపల్లి, జూలై 22, (ప్రభాత వార్త) :

జీవో నెంబర్ 396 రద్దు చేయాలని కోరుతూ అనకాపల్లి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షా శిబిరం మూడవరోజు కొనసాగింది. అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా భారత్ కుమార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 396 మూలంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు రోడ్డున పడనున్న నేపథ్యంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో జీవో నెంబర్ 396 పట్ల పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వైసిపి నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు. కార్యక్రమంలో అనకాపల్లి దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశు వైద్యశాలను నిర్మించాలని వినతి

అనకాపల్లి, జూలై 22, (ప్రభాతవార్త) :



స్థానిక గవరపాలెంలో శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలను తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతూ అనకాపల్లి వ్యవసాయదా రుల సంఘం ప్రతినిధులు, రైతులు అనకాపల్లి లో గల గాంధీ నగరం పశుసంవర్ధక శాఖ ఆఫీసు నందు అసిస్టెంట్ డైరెక్టర్ సౌజన్య ని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి గవరపాలెం ప్రాంతంలో గల పశు వైద్యశాల భవనము పూర్తిగా శిథిలావస్థలో ఉన్న కారణంగా వర్షాలు పడేటప్పుడు వైద్యులు సిబ్బంది కూడా కూర్చునే పరిస్థితి కూడా లేదని దీనిపై వెంటనే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి నూతన భవన నిర్మాణానికి కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయదారుల సంఘం ప్రధాన కార్యదర్శి విల్లూరి రాము, ఉపాధ్యక్షులు ఆళ్ల నూకేశ్వరరావు, సారిపల్లి లోకేష్, కర్రి గుణ, కాండ్రేగుల సూరప్పారావు, టెక్కలి రమేష్, కర్రి గణేషు పెంటకోట వరప్రసాద్, శరగడం నారాయణరావు పాల్గొని పాడి రైతులు ఇబ్బందులను వివరించారు.

## టిడిపి సీనియర్ నేత స్వర్గీయ లాలం భాస్కరరావు జయంతి

### ఉచిత వైద్యశిబిరం నిర్వహణ.. విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు, కళాశాలకు విరాళాలు



(రాంబిల్లి, జులై 22, ప్రభాతవార్త) :

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రజాసేవకు నిలువెత్తురూపమైన స్వర్గీయ లాలం భాస్కరరావు జయంతి వేడుకలు మంగళవారం తన స్వస్థలం లాలం కోడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాలం భాస్కరరావు టిడిపి పార్టీకి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు, పేదలకు రైతులకు అండగా నిలిచిన నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు, భాస్కరరావు ఆశయాలను కొనసాగించేందుకు కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు, భాస్కరరావు బాటలో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బండారు సత్యనారాయణమూర్తి అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ గొర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ శిబిరంలో సుమారు 450 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు, తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, లాలం కోడూరు ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతి తరగతికి ఇద్దరు చొప్పున విద్యార్థులను ఎంపిక చేశారు, ప్రదమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ10 వేలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 5000 చొప్పున నగదు ప్రోత్సాహంతో పాటు జ్ఞాపికలను పప్పల చలపతిరావు, రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు, పెద్ద కలవలపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సేనాపతి రామ శిల్ప "షైనింగ్ స్టార్" అవార్డు పొందిన సందర్భంగా ఆమెకు రూ10వేలు నగదు ప్రోత్సాహం జ్ఞాపికను కూడా అందజేశారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి భాస్కరరావు కుటుంబ సభ్యులు పెద్ద మనసు చాటుకున్నారు, లాలం భాస్కర్ రావు సతీమణి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ లాలం భవాని భాస్కర్, కుమారుడు తెలుగుదేశం మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ కలిసి కళాశాలకు రూ 80వేలు విరాళం అందజేశారు, అదనంగా కళాశాలకు అవసరమైన ప్రింటర్ కోసం మరో 20,000 చెక్కును ప్రిన్సిపల్ ఎంబీఎస్. నాయుడు కి అందజేశారు, ఈ కార్యక్రమంలో విఆర్వోల సంఘం వ్యవస్థాపకులు ఈర్ల శ్రీరామ్ మూర్తి, ఎలమంచిలి పురపాలక సంఘం మాజీ చైర్మన్ పిల్లా రమాకుమారి, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, టిడిపి నాయకులు, భాస్కరరావు కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం, ఉగ్గిన పాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కసింకోట, జూలై 22, ప్రభాతవార్త;



కసింకోట మండలం ఉగ్గిన పాలెం, తాళ్లపాలెంలో పొలం పిలుస్తుం ది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన నారుమడులను ఉద్దేశించి యాజమాన్య పద్ధతుల గురించి నారుమడులలో వచ్చే ఇనుప దాతు లోపాల గురించి రైతులకు వివరించారు. అలాగే పంటల భీమా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పి ఎం ఎఫ్ బి వై గురించి కూడా రైతులకు వివరించారు. ఎవరైతే రైతులు వరి పంటను వేస్తారో వారందరూ కూడా బీమా చేయించు కోవాలన్నారు. ప్రతి ఎకరానికి 84 రూపాయలు ప్రీమియం చెల్లించి పంట బీమా చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ సంవత్సరం ఎలినీనో ప్రభావం వలన అసాధారణ వాతావరణ పరిస్థితులు ఉంటాయి కాబట్టి రైతులందరూ గమనించి బీమా కార్యక్రమాన్ని కూడా రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి ఎం. స్వప్న వ్యవసాయ సహాయకులు కే. అజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కన్నూరుపాలెంలో స్వచ్ఛ పథం కార్యక్రమం



కసింకోట, జూలై 22, ప్రభాతవార్త:

మండలంలోని కన్నూరుపాలెంలో బుధవారం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమములో భాగంగా హైస్కూల్ దగ్గర, రామాలయం, సచివాలయం వెనుక భాగంలో పారిశుద్ధ్య సిబ్బంది వారిచే పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామ కూటమి నాయకులు, పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ,పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రామావతారంలో జగన్నాథ స్వామి

అనకాపల్లి, జూలై 22, (ప్రభాతవార్త):



స్థానిక గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ్యుమమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారు బుధవారం భక్తులకు రామావతారంలో దర్శనమి చ్చారు. ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు సహకారంతో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ మండపంలో శ్రీ చాముండేశ్వరి మహిళా సంఘం పారాయణం, శ్రీ వకుళమాత కోలాట సంస్థ జానపద నృత్యం, భక్తులు అంతగా నాకట్టుకు న్నాయి. ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె చంద్రతేజ, ఆలయ కమిటీ ధర్మకర్తలు బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాండ్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బొడ్డేడ వెంకట చలపతిరావు పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో ఆదాయపు పన్ను వారోత్సవాలు




అనకాపల్లి, జూలై 22, (ప్రభాతవార్త):

స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో ఆదాయపు పన్ను వారోత్సవాలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కామర్స్ విద్యార్థులను ఉద్దేశించి అనకాపల్లి ఆదాయపు పన్ను అధికారి బి హెచ్ వి రామారావు మాట్లాడుతూ ఈరోజుల్లో కామర్స్ గురించి నేర్చుకోవటం వలన దేశ విదేశాలలో అనేక అవకాశాలు ఉన్నాయని, చార్టెడ్ అకౌంటెంట్, టాక్స్ కన్సల్టెంట్ లాంటి , కంపెనీ సెక్రటరీ వంటి వాటిలో స్థిరపడొచ్చని తెలిపారు.అదేవిధముగా ఆదాయపు పన్ను ఇన్స్పెక్టర్ రేష్మి రాజన్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను చట్టం 2025 మరియు ఆదాయపు పన్ను రూల్స్ 2026 గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ అధికారులు చెప్పిన విషయాల పట్ల విద్యార్థులు అవగాహన చేసుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. కళాశాల అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు మాట్లాడుతూ జీవితం లో ప్రతి ఒక్కరూ వారికి వచ్చే పరిమితమైన ఆదాయం లో కొంత పొదుపు చేసుకొని వాటిని భవిష్యత్తు లో పెట్టుబడి గా మార్చుకొని అంకుర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఎంట్రప్రెన్యూర్ గా మారవచ్చని తెలిపారు.ఆదాయపు పన్ను అధికారులు విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమము లో కళాశాల కరెస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు ,వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్, కామర్స్ విభాగాధిపతి కొండలరావు, ఏ ఓ డాక్టర్ జయబాబు, డాక్టర్ కె వి ఎస్ మహేశ్వరరావు, సూపరింటెండెంట్ అనూరాధ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన పార్టీ నాయకత్వం

( నక్కపల్లి ,ప్రభాతవార్త) :



తెలుగుదేశం పార్టీకి వంద రూపాయలు సభ్యత్వం చెల్లించి కార్యకర్తగా అర్హత పొందిన సందర్భంగా ఆ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచే పార్టీ ఈ దేశంలో ఏ పార్టీ అయినా ఉందంటే అదొక టిడిపి అని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఎటువంటి ప్రమాదానికి గురైన ఆ కార్యకర్త కుటుంబం రోడ్డును పడకుండా ఉండేటట్లు ఒక ప్రమాద బీమా పథకాన్ని పార్టీపరంగా జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి నారా లోకేష్ అని ఆయన ఆలోచన ఈనాడు ఎన్నో వేల మంది కార్యకర్తల కుటుంబానికి ధైర్యం కల్పించిందని అన్నారు. కొద్దిరోజుల క్రితం నక్కపల్లి పట్నం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న బద్ద సత్యవతి ఉపాధి హామీ పనులకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసినదే.! మరణించిన బద్ద సత్యవతి ?100 టిడిపి సభ్యత్వం చెల్లించడం వలన పార్టీ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ అధ్యక్షులు, రాష్ట్రమంత్రి నారా లోకేష్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మంజూరు చేశా రని వెంకటేష్ చెప్పారు. మంజూరైన ఐదు లక్షలు చెక్కును కుటుంబ సభ్యులు నూకరాజు లకు మంగళవారం కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పట్టణ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు కుమార్తె మాట్లాడుతూ మా కుటుం బానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత లకు రుణపడి ఉంటామని, తల్లి మరణంతో ఆగిపోద్దనుకున్న చదువు ఆగిపోకుండా ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,పట్టణ దేశం అధ్యక్షులు అద్దూరి లోవరాజు, సీనియర్ పార్టీ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ (కె.వి), పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, అద్దూరి శ్రీను, దేవవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, గిడుతూరి బాబ్జి, ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## కోణార్క్ సూర్యనారాయణ స్వామి రథచక్రాల ప్రతిరూపాన్ని 'కొప్పిశెట్టి'కి బహుకరించిన అభిమాని



(నక్కపల్లి, ప్రభాతవార్త):

ఒడిశా రాష్ట్రంలోని జగన్నాథ్ స్వామివారి ఆలయం కోణార్క్ సూర్యనా రాయణ స్వామివారి ఆలయాలను దర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తూ మా అభిమాన నాయకుడైన టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌కు సూర్యనారాయణ స్వామివారి రథచక్రాల ప్రతిరూపాన్ని జ్ఞాపికగా కార్యాలయంలో మండలంలోని రాజయ్య పేటకు చెందిన పిక్కి గంగరాజు బహుకరించారు.

## నేడు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు ఇంటర్వ్యూలు

(నక్కపల్లి ,ప్రభాతవార్త):

నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మే రెండో తేదీన ఖాళీలకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తులు చేసుకున్న వారు అందిన హాల్ టికెట్లు ఆధారంగా ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో గురువారం పోస్టులకు ఇంటర్వ్యూలు జరగనున్నాయని ప్రాజెక్టు అధికారి శ్రీవిద్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆ ప్రకటనలో కోరారు.

## పేదవారికి ఆపన్న హస్తం.. సీఎంఆర్ రిలీఫ్ ఫండ్

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త:




పేదవారికి వైద్య సహాయం తోడ్పడుగా ఉండేదే సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ అని టిడిపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సీఎం సహాయ నిధికి చెందిన చెక్కును మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం గ్రామానికి చెందిన చంద్రగిరి శ్రీలక్ష్మికి ప్రగడ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇన్చార్జులు కరణం రవికుమార్, బొద్దపు శ్రీనివాసరావు (రమణ) యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, చంద్రగిరి శ్రీరాములు పాల్గొన్నారు.

vsp10:vsp10.qxd 22-07-2026 21:57 Page 1






## పంటల బీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి : ఏవో



ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త:

పంటల బీమా తప్పనిసరిగా మండల సి ఎస్ సి సెంటర్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన రావు కోరారు. బుధవారం సిఎస్‌సి సెంటర్లో మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ ఎల్ ని నో సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి పంటల బీమా యోజన పై రైతులకు ఉపయోగపడుతుందని పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు బీమా పరిహారం అందించబడుతుందని అన్నారు. రైతులు తక్కువ ప్రీమియంతో 84 వ వర పంటకు తమ పంటలను బీమా చేయించుకునే అవకాశం ఉందని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సంబంధించిన పంటల భీమా నమోదు ప్రక్రియ కొనసాగుతున్నందున అర్హత కలిగిన రైతులు తమ సమీపంలోనే రైతు సేవా కేంద్రం గ్రామ వార్డు సచివాలయం సంబంధిత బ్యాంకులను సంప్రదించి బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. భీమా నమోదు కోసం రైతులు తమ పత్రాలను సమర్పించాలని ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, భూ హక్కు పత్రాలు పంట సాగు ధ్రువీకరణ మొబైల్ నెంబర్ పంట నష్టం జరిగిన సమయంలో రైతులు నిర్దిష్ట గడువులోగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, తద్వారా నష్టం అంచనా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి పరిహారం సరిత గతిన అందేలా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే తమ పంటలను బీమా చేయించుకుని ఆర్థిక భద్రతను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

## తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త:



పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి వాటిపై ఈ తనిఖీల్లో ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు అతిక్రమిస్తూ పట్టుబడిన వాహనదారులను ఆపి, వారికి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ఉల్లంఘనులకు మోటారు వాహన చట్టం కింద జరిమానాలు విధించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీరామ అవతారంలో జగన్నాథుడు



కసింకోట, జూలై 22, ప్రభాతవార్త:

కసింకోటలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతిష్టించిన శ్రీ జగన్నాథ స్వామి వారు బుధవారం శ్రీరామవతరంలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేజేటి రాంబాబు, మారుతి, కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్లు సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు



(నక్కపల్లి, ప్రభాతవార్త) :

డాక్యుమెంట్ రైటర్ల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు చేసేందుకు చేస్తున్న ఆందోళన న్యాయబద్ధమైనదని తక్షణమే వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. జీవో నెంబర్ 396 కు వ్యతిరేకంగా చేస్తున్న దస్తావేజు లేఖరుల సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకి చేరుకుంది. దస్తావేజు లేఖర్లు చేస్తున్న సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి రాజేష్ లు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని, దీనివల్ల దస్తావేజు లేఖర్లతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను చాలా వాటిని ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తక్షణం జీవో నెంబర్ 396 ని రద్దు చేయాలని ద్వారా నష్టపోయిన లేఖర్లు వృత్తిని కాపాడాలని ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పుతాయని ప్రభుత్వాన్ని కోరారు. తమ వృత్తి భద్రతను కాపాడా లి అంటూ నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలని , పి పి పి విధానాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరగడం వలన తమ వృత్తిని కోల్పోయి వీధిని పడే అవకాశం ఉందని , తక్షణం రద్దు చేసి లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని వారు కోరారు. గౌరవాధ్యక్షుడు కొంగరచిన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎన్వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, బొంతు రాజు, రమేషు ,గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, త్రినాధ్, ముద్ద బాబ్జి, నవీన్ ,హేమంత్, లక్ష్మి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## సెజ్ నిర్వాసితుల ఆగ్రహం

### పునరావాస ప్యాకేజీ కోసం విజయరాంపురం అగ్రహారంలో ఆందోళన

(రాంబిల్లి, జులై 22, ప్రభాతవార్త):



20 సంవత్సరాల క్రితం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) కోసం తమ భూములను కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదు, పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈరోజు సెజ్ నిర్వాసితులు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం వెంటనే ప్యాకేజీ ఇవ్వాలి అని సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు నిర్వాసితులకు మద్దతుగా నిలిచారు. 20 ఏళ్ల క్రితం విజయరాంపురం అగ్రహారం రైతుల వద్ద భూములు తీసుకున్నారని వారి జీవనాధారం పూర్తిగా కోల్పోయారని గుర్తు చేశారు, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. సెజ్ నిర్వాసితు లను ఒక్కొక్కరిని ఒక్కోలా విభజించి అన్యాయం చేయడం అధికారులకు కూటమి ప్రభుత్వానికి తగదు అని దేవుడు నాయుడు తీవ్రంగా మండిపడ్డారు, నిర్వాసితులు అడుగుతున్నది బిక్ష కాదని రాజ్యాంగబద్ధమైన న్యాయమైన కోర్కె అని ఆయన అన్నారు, వారి పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి అండదండలు అందిస్తుందని వెంటనే పునరావాసం, ప్యాకేజీలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే నిర్వాసితులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, భూములు ఇచ్చి 20 ఏళ్ళు అయింది ఇల్లు లేదు, పొలం లేదు, ఉపాధి లేదు, మా పిల్లలు భవిష్యత్తు ఏమిటి అంటూ నిర్వాసితులు కన్నీటి పర్యంతమయ్యారు. సెజ్ నిర్వాసితులు పాల్గొని తమ గొంతు వినిపించారు.



ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి సనత్ నగర్‌లోని జగన్నాథ స్వామి వారి దేవస్థానానికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఈవో పద్మావతి, తదితరులు

- అగనంపూడి, ప్రభాతవార్త

## 27 నుంచి ఇంటింటికీ టీడీపీ జయప్రదం చేయండి : లాలం

(నక్కపల్లి, ప్రభాతవార్త) జూలై 22:



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈనెల 27 నుంచి పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగే ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర హోం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, రానున్న కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గంలోని పాల్మాన్‌పేటలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభిస్తారని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు విస్తృతంగా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని 'మై టీడీపీ' యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, కార్యక్రమం విజయవంతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం పలు కీలక తీర్మానాలను ఆమోదించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బలరామ అవతారంలో జగన్నాథ స్వామి

అగనంపూడి, ప్రభాత వార్త :

బలరాం అవతారంలో జగన్నాథ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సనత్ నగర్ నుండి జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, బో గ్రమాంబ పారాయణ సభ్యులు ఆలయ ప్రాగణంలో పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పద్మావతి, మాజీ ఆలయ చైర్మన్ జరుపోతుల సమర, గురు మోహన్, గొల్లవిల్లి వెంకటరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : కొప్పిశెట్టి బుజ్జి

(నక్కపల్లి ,ప్రభాతవార్త) :



మండలంలోని ఉపమాక, చందనాడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమము బుధవారం నిర్వహించారు. క్షేత్ర పర్యటన లో రైతులకు వర్షా బావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ రైతుకి వ్యవసాయ పథకాలు అందేలా చూడాలని కోరారు. వరి పండించే ప్రతీ రైతు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంటల బీమా చేయించు కోవాలని సూచించారు. బి సి టి శాస్త్రవేత్త బి. శ్రీ హరి మాట్లాడుతూ బెట్టు పరిస్థితులలో వరి నారు మడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు.వర్ష బావ పరిస్థితుల్లో తేలిక రకాలు , వెద జల్లుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, ఏ ఈ ఓ సత్యనారాయణ, గ్రామ సహాయకులు రవి కుమార్,ధనరాజ్, ప్రజా ప్రతినిధులు , రైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో ఉన్న పాఠశాలలను విశాఖ జిల్లాలో విలీనం చేయాలి



అగనంపూడి, ప్రభాతవార్త) :

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడిని ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అనకాపల్లి జిల్లాలో ఉన్న పాఠశాలను విశాఖపట్నం జిల్లాలో కలపాలని వినతిపత్రం అందజేశారు. జిల్లాలు భయపర్ కేషన్ అయిన విశాఖ జిల్లా గాజువాక మండలశీ అగనంపూడి రెవెన్యూ పరిధిలో లో ఉన్న పరవాడ మండల విద్యాశాఖ ఆధీనంలో ఉన్న లేమర్తి , పి నమడక జిల్లా పరిషత్ హై స్కూల్స, మరో ఆరు ఎంపీపీ పాఠశాలలో పరవాడ నుండి గాజువాక మండలాల్లో చేర్చాలని ఈ వినతిపత్రం కోరారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది : కొప్పిశెట్టి

(నక్కపల్లి, ప్రభాతవార్త ):



నక్కపల్లి పిఎసిఎస్ ద్వారా రైతులకు ఖరీఫ్లో భాగంగా నక్కపల్లి పిఎసిఎస్ ద్వారా యూరియా పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు . సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, బుజ్జి మాట్లాడుతూ రైతులు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గత పది సంవత్సరాలుగా సొసైటీ ద్వారా యూరియా , ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని అన్నారు . నూతన డైరెక్టర్లు కోసూరి శ్రీను, మనబాల కొండబాబు రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడించి ఈ సంవత్సరం సొసైటీకి ఎరువులు సకాలంలో రైతులకు పంపిణీ చేసిన ఏర్పాట్లు చేశారని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ముందుగా యూరియా ,పొటాష్, డిఏపి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ జడ్పీ కో -ఆప్షన్ సభ్యులు కొప్పిశెట్టి కొండ బాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కురందాసు నూకరాజు,వేంపాడు అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు,నానేపల్లి రాఘవులు, మునిషా బేగం, మీగడ సత్తిబాబు,ప్రగడ వీరబాబు,పెదతీనార్ల ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ గట్టెం గణేష్,గోనగాల రామకృష్ణ, జంపన శ్రీనివాసరాజు, కొంకిపూడి దొరబాబు, కిల్లాడ పద్మ, తోలేటి శ్రీను, సిబ్బంది ఖాన్, గోవింద్, నాగేష్, వరలక్ష్మి, ధనలక్ష్మి , పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేస్తాం

అగనంపూడి, ప్రభాత వార్త:



ఫార్మాసిటీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు జరుగుతుందని టిడిపి వార్డు అధ్యక్షుడు కర్రీ దశంద్ర తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్మశాన వాటికలో అమిలిటేషన్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. మరి రోజుల్లో ఎమ్మెల్యే చేతుల అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతాయని ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి : రూరల్ ఎస్సై ఉపేంద్ర



ఎలమంచిలి, జూలై 22, ప్రభాతవార్త :

మండలంలోని పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై వాహనదారులకు ప్రత్యేక అవగాహన సదస్సు రూరల్ ఎస్ఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. సురక్షితమైన వాహన నియమాలు పాటించడం వల్ల ప్రమాదాల తీవ్రత తగ్గుతుందన్నారు. ?ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రయాణికులు, వాహనదారులు స్వీయ నియంత్రణ పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు అవగాహన

గొలుగొండ ,జులై 22, ప్రభాతవార్త:



క్షయ దీర్ఘకాలికి వ్యాధిగా మారకముందే తగిన వైద్య పరీక్షలు ద్వారా నివారించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు మూడు వారాలు మించి దగ్గు వస్తున్న, ఆవేశం, తరచూ జ్వరం, అలసట (టిబి) నీరసం ఛాతీలో నెప్పి రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వేంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులు సూచనలు మేరకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రంలోని క్షయ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. నర్సీపట్నం టిబి సూపర్వైజర్ చక్రవర్తి, రాయ్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గిడిజాల స్వర్ణ గ్రామంలో ఆకస్మిక తనిఖీ



ఆనందపురం, జూలై 22, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గిడిజాల స్వర్ణ గ్రామాన్ని విశాఖపట్నం జిల్లా స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు అధికారి పూర్ణిమదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని స్వర్ణ గ్రామం సిబ్బందిని ఆదేశించారు. అలాగే తల్లికి వందనం పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వెరిఫికేషన్ వివరాలతో పాటు, తాజాగా వచ్చిన తల్లికి వందనం జాబితా ప్రచురణ వివరాలను పరిశీలించారు. ఆధార్ కార్డులు లేని పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. జనన ధ్రువీకరణ పత్రాలు (బర్త్ సర్టిఫికెట్లు) లేని పిల్లలకు ఆర్డీఓ ప్రొసీడింగ్స్ ద్వారా స్వర్ణ గ్రామంలో నమోదు చేయించి, పంచాయతీ అభివృద్ధి అధికారి ద్వారా జనన నమోదు ప్రక్రియ పూర్తి చేసి ఆధార్ కార్డులు చేయించాలని సూచించారు. ఈ తనిఖీలో గిడిజాల స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

## జెనరేటివ్ ఏఐపై అధ్యాపకులకు శిక్షణ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఆధునిక విద్యా రంగంలో జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రాంప్ట్ ఇంజినీరింగ్ వినియోగంపై అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకు మండలంలోని శొంట్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల అధ్యాపక సాధికారత కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్ఎస్ఆర్ఐటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అన్‌లాకింగ్ జెనరేటివ్ ఏఐ త్రూ ఎఫెక్టివ్ ప్రాంప్ట్ ఇంజినీరింగ్' అనే అంశంపై జూలై 21 నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సీనియర్ అనలిస్ట్-లెర్నింగ్, ఎడ్యుకేషన్, ట్రైనింగ్ అండ్ అసెస్‌మెంట్ గిరిజా టి.ఆర్, ప్రిన్సిపల్ కన్సల్టెంట్ దీప్తా పద్మనాభన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారి అరుణ, ఎస్పివోసి సంతోష్ పాల్గొన్నారు. శిక్షకులు వికాస్ రంజన్, నాగం శివకుమార్ జెనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ ప్రాధాన్యత, విద్య, పరిశోధన, పరిశ్రమ రంగాల్లో వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శంభు ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని, అధ్యాపకులు ఏఐ ఆధారిత సాంకేతికతలను అందిపుచ్చుకుని తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆర్గనైజింగ్ చైర్ ప్రొఫెసర్ డి.శిరీష, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎన్.విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగుతోంది. శిక్షణలో నిపుణుల ఉపన్యాసాలు, హ్యాండ్స్-ఆన్ సెషన్లు, ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ల ద్వారా అధ్యాపకులకు ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కెఎస్పీ ఫౌండేషన్' 'ప్రాజెక్ట్ అక్షర' బలమైన పునాది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్



విశాఖపట్నం, జులై 22, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కేఎస్పీ (కోడెల శివ పార్వతి) ఫౌండేషన్ చేపట్టిన 'ప్రాజెక్ట్ అక్షర' ఒక బలమైన పునాదిగా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ ఆకాంక్షించారు. మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో ఎన్ఆర్ఐ రాహుల్ జోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ కేంద్రాన్ని పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ రాహుల్ జోషి తన తాత యడ్లపల్లి రంగారావు చౌదరి, అమ్మమ్మ శివ పార్వతి, తల్లి సుప్రజరాణి ఇచ్చిన స్ఫూర్తితో విదేశాల్లో ఉన్నప్పటికీ పుట్టిన గడ్డను మరువకుండా ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, జనసేన పార్టీ విశాఖ అర్బన్ ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు దేవర రఘు యాదవ్ మాట్లాడుతూ గత 53 ఏళ్లుగా 'రాణి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' ద్వారా విద్యనందించిన ఈ కుటుంబం, నేడు 9, 10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులలో ఉచిత ట్యూషన్లు ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రొఫెసర్, కేఎస్పీ ఫౌండేషన్ అధ్యక్షుడు సి.వి.ఎమ్. ప్రసాద్, పలువురు ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరశురామ అవతారంలో జగన్నాథ స్వామి

విశాఖపట్నం, జులై 22, ప్రభాతవార్త



శ్రీ జగన్నాథ స్వామి వారు బుధవారం నాడు పరశు రామ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జగన్నాథ స్వామి వారి రథయాత్ర ఉత్సవాలలో భాగంగా టర్నర్ సత్రం ఆవరణలో దశావతారాలలో జగన్నాథ స్వామి దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథునికి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నుండి ధర్మ కర్తల మండలి చైర్మన్ కోరుకొండ ప్రసాద్ మరియు సభ్యులు, అర్చకులు పట్టు వస్త్రాలను సమర్పించారు. వారికి ఈఓ రాజ గోపాల్ రెడ్డి, చైర్మన్ ఎస్ రాజ్ కుమార్ మరియు సభ్యులు, అర్చకులు స్వాగతం పలికి, పూజ చేయించి, ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 800 భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

## ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



పద్మనాభం, జూలై 22, ప్రభాతవార్త

మండలంలో స్వర్ణ గ్రామాల పథకంలో భాగంగా ఎంపికైన కృష్ణాపురం పద్మనాభం గ్రామం సచివాలయాలను బుధవారము స్వర్ణ గ్రామాల ప్రత్యేక అధికారిని పూర్ణిమ దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సచివాలయ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సేవలను ప్రజలకు చేరు చేయడంలో నిర్లక్ష్మహిస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. అనంతరము సచివాలయ రికార్డులను, తల్లికి వందనం జాబితాను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో బండారు చిన్నారావు, మండల సచివాలయ డిప్యూటీ ఎండిఓ రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే మెదడుకు రక్షణ- కిమ్స్ ఐకాన్ వైద్యులు

### హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి.. ప్రమాదాలకు దూరంగా ఉండండి -ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం -ముఖ్య అతిథులుగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ సీఐలు

విశాఖపట్నం, జులై 22, ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు తీవ్ర గాయాలు కావడం వల్ల మెదడు దెబ్బతిని జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు పిలుపునిచ్చారు. ప్రపంచ మెదడు దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో రోడ్డు భద్రత, మెదడు సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ ఎస్.కె. హుస్సేన్, లా అండ్ ఆర్డర్ సీఐ వాసు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్ఐలు శాంతారామ్, కృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఐకాన్ వైద్యులు డా.సిహెచ్. విజయ్, డా. మానస, డా. నిఖిల్ నాగిరెడ్డి, డా. కె.ఏ.నాయుడు, డా. రేంవత్, డా. జగదీష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల మెదడుకు తీవ్రమైన గాయాలు కావడం, రక్తస్రావం, రక్తం గడ్డకట్టడం వంటి సమస్యలు ఏర్పడి పక్షవాతం, మాట తడబడటం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి తీవ్రమైన పరిణామాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ప్రమాదాల సమయంలో తొలి గంటల్లో సరైన వైద్యం అందితే ప్రాణాలతో పాటు మెదడు పనితీరును కూడా కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం, నిర్లక్ష్యాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ట్రాఫిక్ సీఐ ఎస్.కె. హుస్సేన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. లా అండ్ ఆర్డర్ సీఐ వాసు నాయుడు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా తలకు గాయాలు అయితే బాధితులు, వారి కుటుంబాలు జీవితాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు కిమ్స్ ఐకాన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి సీఓఓ డా.విశ్వమోహన్, మార్కెటింగ్ సీనియర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభ మండలంలో వరినారులకు ప్రాణం పోసిన అకాల వర్షాలు

పద్మనాభం, జూలై 22, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల్లో రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు ఇటీవల రైతులు వేసిన వరి నారులకు ప్రాణం పోసాయి. సుమారు 15 రోజుల క్రితము మండలంలో కృష్ణాపురం, పద్మనాభం, పొట్నూరు, పాండ్రంగి, అనంతవరము, గంధవరము, విలాస్ ఖాన్ పాలెం, విజయరామపురం, మద్ది, రెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో రైతులు వరి విత్తనాలు వేశారు. ప్రస్తుతము ఈ నార్లు సుమారు నాలుగు అంగుళాలు పొడవు పెరిగాయి. అయితే రెండు రోజుల క్రితం వేసవి కాలమును మరిపించిన తీవ్రమైన ఎండల కాయడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలు వరి నారులకు ప్రాణం పోయడంతో పచ్చగా కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కృష్ణాపురం, మద్ది గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించిన అధికారులు

పద్మనాభం, జూలై 22, ప్రభాతవార్త




మండలంలో కృష్ణాపురం, మద్ది గ్రామాల్లో బుధవారము మండల వ్యవసాయ అధికారి సింహాచలం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, రైతులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎంబిజిఎస్ కుమారి ఆయా గ్రామాల్లో ఉన్న వరి నారుమడులను పరిశీలించారు. అనంతరము ఆమె రైతులతో మాట్లాడుతూ 15 రోజుల వయసున్న వరి నారుకు కేజీ యూరియా, కేజీ పటాస్ వేయాలని, వారం రోజులు నారు తీస్తారు అనగా 5 సెంట్లు నారుమడికి 850 గ్రాముల కార్బో ఫ్యూరాన్ వాసన రాని గురుకులను వేయాలని సూచించారు. దీంతో ఉపాల్ అయిన తర్వాత నెల రోజులు పాటు పంటను చీడపీడలు ఆశించవని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## గుడిలోవ దేవాలయం ప్రాంగణంలో తుప్పలు తొలగింపు

ఆనందపురం, జూలై 22, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని పవిత్ర పుణ్య క్షేత్రం గుడిలోవ దృవాలయం ప్రాంగణంలో బుధవారం తుప్పలు, డొంకలు తొలగించారు. దేవాలయం ఛైర్మన్‌గా నూతనంగా నియమింప బడిన చందవరపు కుమార్ దేవాలయం పరిసర ప్రాంతాలలో చెత్తా, చేదారం పేరుకు పోయి ఉండడాన్ని గమనించారు. ఈ మేరకు కూలీలను ఏర్పాటు చేసి ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహాయ సహకారాలతో దేవాలయం అభివృద్ధికి కృషి చేయనున్నట్టు ఆలయ ఛైర్మన్ చందవరపు కుమార్ తెలిపారు.

## అనంతపద్మనాభ స్వామి కొండమెట్ల మార్గమును మరిచిన పాలకులు

పద్మనాభం, జూలై 22, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో అత్యంత ఎత్తైన కొండపై వేంచేసియున్న అనంత పద్మనాభ స్వామి కొండమెట్ల అభివృద్ధిని అధికారులు, పాలకులు మరిచారు. దీంతో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే అనంతన కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణమును చేపట్టిన తర్వాత కొండమెట్లను గాలికి వదిలేసారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ దిగి నుంచి కొండపై వరకు ఉన్న సుమారు 1380 మెట్లు కి ఇరువైపులా, మెట్ల పైన పిచ్చి మొక్కలు నాటడమే కాకుండా, వర్షానికి రాళ్లపిక్కలు కూడా మెట్లపై చేరాయి. దీంతో మొక్కులు తీర్చుకోవడానికి ,అనంత పద్మనాభ స్వామిని దర్శించుకోవడానికి మెట్ల మార్గం గుండా వెళుతున్న భక్తులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి భాద్రపద మాసంలో జరగనున్న అనంత చతుర్దశి కి మెట్ల మార్గమును అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాలు

### 39వ వార్డులో కూటమి నేతల సాయం

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 39వ వార్డు పరిధి సాలిపేటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితుల్ని కూటమి నాయకులు కొల్లి సింహాచలం, సూరాడ రాజు, ఇల్లా రాజు, గణేష్, సీమెన్ శ్రీను, ఉంగరాల అప్పారావు, గణపతి తదితరులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత రెండు కుటుంబాలకు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో నిత్యావసర సరకుల్ని అందజేశారు. తోడుగా ఉంటామని ఆయా కుటుంబాలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు సూరి, పోలరాజు, అరుణ, నందిని, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో రేపు పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిపివేత

### కొమ్మాది పంప్ హౌస్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల నేపథ్యంలో జీవీఎంసీ ప్రకటన

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త :

కొమ్మాది పంప్ హౌస్‌లో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనుల కారణంగా ఈ నెల 24వ తేదీ (శుక్రవారం) మధురవాడ జోన్-6 పరిధిలోని పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ తెలిపారు. రిక్షా కాలనీ, వైభవ్ నగర్, రేవళ్లపాలెం, బక్కన్నపాలెం, పీఎం పాలెం, లక్ష్మీవాణిపాలెం, అశోక్ నగర్, ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీలు, ఆర్‌హెచ్ కాలనీ, కే-1, కే-2, కే-3, ఎం-1 హౌసింగ్ కాలనీలు, అమరావతి కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అత్యవసర అవసరాల కోసం ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని, ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కోరింది. ట్యాంకర్ల కోసం అసిస్టెంట్ ఇంజనీర్ (77299 95960) లేదా లివార్డు-6 ఇన్‌చార్జి ఏఈ (82976 52049)లను సంప్రదించాలని సూచించింది.

## కెజీహెచ్ కు ఏసీ, వంద ఇన్ఫెంట్ కిట్లు ను అందజేసిన రోటరీ క్లబ్

విశాఖపట్నం, జూలై 22 ప్రభాత వార్త




సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పట్నం కెజీహెచ్ కు 35 వేలు ఖరీదు చేసే ఎయిర్ కండిషనర్ (ఏసీ )ను విరాళంగా అందజేసింది. అదేవిధంగా ఆసుపత్రి ప్రసూతి, గై నకాలజీ విభాగంలో జన్మించిన నవజాత శిశువుల కోసం రూ. 3500 విలువ గల వంద ఇన్ఫెంట్ కిట్లు ను కూడా అందజేసింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్. వంశీ మోహన్, క్లబ్ సర్వీస్ డైరెక్ట్ అనీల్ కుమార్ లు కెజీహెచ్ సూపరేంటెండెంట్ డాక్టర్ ఐ. వాణి ని బుధవారం తన ఛాంబర్ లో కలసి ఈమెరకు ఆమెకు అధికారికంగా ఏ సీ ని అందజేశారు. అనంతరం ఆసుపత్రి గైనకాలజీ విభాగం లోని వంద మంది ప్రసూతి తల్లులకు ఇన్ఫెంట్ కిట్ లను పంపిణీ చేశారు.పంపిణీ చేసిన ప్రతి ఇన్ఫెంట్ కిట్ లో బేబీ బెడ్, దుస్తులు లతో పాటు ఒక న్యాప్ కిన్ ఉన్నాయి. ఇవి ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాల తల్లులు కు ఏంత గానో ఉపయోగ పడతాయని రోటరీ క్లబ్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ వాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సంక్షేమం కోసం రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను అభినందించారు.ఆసుపత్రి కి ఏసీ తో పాటు నవజాత శిశువు లకు అవసరమైన ఇన్ఫెంట్ కిట్లను అందించడం అభినందనీయమని పేర్కొంటూ, క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, కెజీహెచ్ డిసీఎస్ ఆర్ ఎంఓ డాక్టర్ ఆర్వీఎస్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## గాజువాకలో ఫుట్ పాత్‌ల ఆక్రమణల తొలగింపు

### జేసీబీలతో రంగంలోకి దిగిన జీవీఎంసీ అధికారులు -పాదచారుల ఇబ్బందులపై కమిషనర్ సీరియస్

గాజువాక,జూలై 22,ప్రభాతవార్త



గాజువాక ప్రధాన రహదారిపై పాదచారుల రాకపోకలకు ఆటంకంగా మారిన ఆక్రమణలపై జీవీఎంసీ అధికారులు బుధవారం ఉక్కుపాదం మోపారు. జింక్ కర్మాగారం నుంచి గాజువాక ఆర్టీసీ డిపో పరిధి వరకు ఫుట్ పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన వీధి వ్యాపారుల దుకాణాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు జేసీబీల సహాయంతో తొలగించారు. నగరంలో పాదచారులకు రక్షణగా, రాకపోకల సౌకర్యార్థం రూపుదిద్దిన ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో సాధారణ ప్రజలు రహదారిపై నడవలేక ఇబ్బందులు పడుతున్నారని జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆక్రమణలను కూల్చివేశారు. ఇకపై ప్రజా ప్రయోజనార్థం నిర్మించిన ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## డిగ్రీ కాలేజీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి

ఆనందపురం, జూలై 22, ప్రభాతవార్త:



ఆనందపురంలో నిర్మిస్తున్న డిగ్రీ కాలేజీ భవన నిర్మాణ పనులను భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణం తుదిదశకు చేరుకోవడంతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి తొందర్లోనే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తగరపువలస డిగ్రీ కాలేజీకి సొంత భవనం లేకపోవడంతో పీఎం ఉషా స్కీం కింద రూ.5 కోట్లు మంజూరయ్యాయని, అయితే అనువైన స్థల లభ్యత లేకపోవడంతో గడువు మీరిపోయి నిధులు మురిగిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆనందపురంలో 5 ఎకరాల భూ కేటాయింపు చేయించడం సహా అధికార యంత్రాంగంతో మాట్లాడి నిధులు వెనక్కి పోకుండా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. తుదిదశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి, మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ మీసాల సత్యనారాయణ, ఎంపీటీసీ రెడ్డి బాబు, నాయకులు పడాల అప్పలనాయుడు, లొడగల రమణ, కాకర రమణ, లంక నర్సింగరావు, మహంతి శివాజీ, లక్ష్మణమూర్తి, కంచరాపు శీను, అప్పల రాము, అప్పలనారాయణ, శివ, కోట్ల రమణ, నాగులు తాత, కంది రమణ, పోతిన గోవిందు, సాయి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డకట్ట

### హెచ్చరిక బోర్డు తొలగించి మరి ఆక్రమణలు -నిర్మాణాలను తొలగించిన అధికారులు

ఆనందపురం, జూలై 22, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 245లో ఉన్న 2.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారంటూ ఇటీవల కొంతమంది అధికారులుకు ఫిర్యాదు చేయగా స్పందించారు. ఈ మేరకు సర్వే నంబర్ 245లోని 2.60 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.10 కోట్లకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించడంతో పాటు, అక్కడ గతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం తొలగించి పనులు చేపట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై తహసీల్దార్ శీనుబాబు ఆదేశాల మేరకు వీఆర్వోలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. ప్రభుత్వ భూమిలో చేపట్టిన ఆక్రమణలను తొలగించి, భూమిని ఆక్రమణదారుల నుంచి ఖాళీ చేయించారు. అనంతరం ప్రభుత్వ భూమి అని స్పష్టంగా తెలియజేస్తూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలను అడ్డుకోవడంలో రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## జీవీఎంసీలో 25 మంది ఉద్యోగులకు పదోన్నతి

### పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన కమిషనర్ కేతన్ గార్గ్.. -కంప్యూటర్ నైపుణ్యం, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచన

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో 25 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. ఇందులో ఆరుగురు జూనియర్ అసిస్టెంట్లను సీనియర్ అసిస్టెంట్లుగా, వివిధ కేడర్లలో పనిచేస్తున్న 19 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం తన ఛాంబర్‌లో ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రోస్టర్ విధానం ప్రకారం అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఉద్యోగి కంప్యూటర్ పరిజ్ఞానం, డ్రాఫ్టింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఏ విభాగంలో బాధ్యతలు అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఉద్యోగులు తమ విధుల్లో నిబద్ధత, నిజాయితీతో పనిచేసి జీవీఎంసీకి మంచి పేరు తీసుకురావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం లేదా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పదోన్నతి పొందిన ఉద్యోగులకు వివిధ విభాగాల్లో పనిచేసేలా అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కమిషనర్ పి.ఎం. సత్యవేణికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. పద్మజ, పర్యవేక్షకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల, తెలికుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం వినతి

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



గాండ్ల, తెలికుల కులస్తుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని విశాఖ జిల్లా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్‌కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 10 వేల మందికి పైగా గాండ్ల, తెలికుల కులస్తులు నివసిస్తున్నారని, వారిలో అధిక శాతం మంది గానుగ నూనెల విక్రయంపైనే జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. సంప్రదాయ ఎద్దు గానుగలు అంతరించిపోవడంతో ప్రస్తుతం విద్యుత్ గానుగలపై ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిత్రాడ వెంకటరమణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్నేటి వెంకటరమణ, కన్వీనర్ యెన్నేటి తాతారావు, ప్రధాన కార్యదర్శి చిత్రాడ అప్పారావు, కోశాధికారి యెన్నేటి సన్యాసిరావు, యువజన విభాగం అధ్యక్షుడు దాడి లక్ష్మణ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు భీమవరపు వాణి పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ నిందితుడి జాడ కనుగొన్న భీమిలి పోలీసులు

### -కన్యాకుమారిలో లారీ పట్టివేత

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త :

సుమారు మూడు నెలల క్రితం తగరపువలస వద్ద జరిగిన హిట్ అండ్ రన్ కేసును భీమిలి పోలీసులు ఛేదించారు. ప్రమాదానికి కారణమైన లారీని తమిళనాడులోని కన్యాకుమారిలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాధితులు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత్ బాగ్చీ, ఐపీఎస్‌ను కలిసి ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశాల మేరకు భీమిలి సీఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ విస్తృతంగా దర్యాప్తు చేపట్టి, ప్రమాదానికి కారణమైన లారీని కన్యాకుమారిలో గుర్తించి స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు భూమి కేటాయింపుపై త్వరలో జీవో

### మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

విశాఖ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ) నిర్మాణానికి సంబంధించి భూమి కేటాయింపు ప్రక్రియపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. తిమ్మాపురంలోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కార్యవర్గ సభ్యులతో సమావేశమైన ఆయన, ఈ అంశాన్ని రాష్ట్ర ఐటీ, విద్యుత్ శాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా, లీజు గడువును స్పష్టంగా పేర్కొంటూ త్వరలో కొత్త జీవో జారీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 2014--19లోనే తిమ్మాపురంలో ఐదు ఎకరాల భూమిని కేటాయించి శంకుస్థాపన కూడా జరిగిందని, అయితే జీవోలో లీజు కాలాన్ని స్పష్టంగా పేర్కొనకపోవడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయని గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టనున్న నేపథ్యంలో కల్చరల్ సెంటర్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీహెచ్‌డబ్ల్యూ (మహిళ) కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పిఎం పాలెం, జూలై 22, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా కేంద్రాల్లో నిర్వహించే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) (ఎంపీహెచ్‌డబ్ల్యూ) కోర్సులో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. పి. జగదీశ్వరరావు తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ప్రవేశ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తులను సెప్టెంబర్ 30, 2026లోపు సమర్పించాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర పూర్తి వివరాలు 'వైద్య, ఆరోగ్య శాఖ అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

## అదృశ్యమైన యువతి ఆచూకీ గుర్తించిన త్రీటౌన్ పోలీసులు

విశాఖపట్నం, జూలై 22:ప్రభాతవార్త



తల్లి మందలించడంతో అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతి అదృశ్యం కేసును త్రీటౌన్ పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ నెల 18న ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతి కోసం సీఐ అప్పల నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గాలింపు చర్యలు చేపట్టింది. దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు బుధవారం యువతి ఆచూకీ గుర్తించి, ఆమెను సురక్షితంగా గుర్తించారు. అనంతరం యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల సత్వర స్పందనతో యువతి క్షేమంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోకుండా తల్లిదండ్రులతో లేదా పోలీసులతో మాట్లాడాలని పోలీసులు యువతకు సూచించారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే గణబాబు

### 'రెండేళ్ల నమ్మకం -అభివృద్ధి సంక్షేమ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ ప్రగతి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి సంక్షేమ' ఇంటింటి ప్రచార కార్యక్రమంపై గోపాలపట్నంలోని తన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 15,656 మందికి పెన్షన్లు, 23,250 మందికి 'తల్లికి వందనం' పథకం ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. అలాగే 2,136 మంది ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 369 మందికి రూ.2.81 కోట్లకు పైగా సాయం అందించామని చెప్పారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఎన్ఏడీ ఫ్లైఓవర్, సింహాచలం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, కాకానినగర్ అండర్‌పాస్, టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసినట్లు వివరించారు. అచ్చినాయుడు లోవ లేఅవుట్‌కు రూ.13 కోట్లతో నూతన ఘాట్ రోడ్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. విశాఖలో గూగుల్, టీసీఎస్ వంటి ఐటీ సంస్థలు, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భవిష్యత్తులో భారీగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. పద్మనాభనగర్‌లో త్వరలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజల సమస్యలను నమోదు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు సూచించిన ఆయన, ఈ నెల 26న సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఇందిరానగర్--ఎన్ఎస్‌టీఎల్ రహదారి ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహారాష్ట్రలో ముగ్గురు బాలల ఆచూకీ గుర్తించిన గాజువాక పోలీసులు

విశాఖపట్నం, జూలై 22 ప్రభాతవార్త

కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన ముగ్గురు బాలలను గాజువాక పోలీసులు వేగంగా గుర్తించి మహారాష్ట్రలోని షోలాపూర్ నుంచి సురక్షితంగా తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కైలాస్‌నగర్‌కు చెందిన ముగ్గురు బాలురు ఈ నెల 19న ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, దక్షిణ ఏసీపీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, సీసీటీవీ ఫుటేజీలు, స్నేహితులు, బంధువుల వివరాలను పరిశీలించడంతో పాటు సెల్‌ఫోన్ విశ్లేషణ, డిజిటల్ ట్రాకింగ్, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. ఈ క్రమంలో బాలలు మహారాష్ట్రలోని షోలాపూర్‌లో ఉన్నట్లు గుర్తించారు. ప్రత్యేక పోలీసు బృందం షోలాపూర్‌కు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో బాలలను సురక్షితంగా గుర్తించి విశాఖపట్నానికి తీసుకొచ్చింది. అనంతరం వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. మిస్సింగ్ కేసులపై అత్యంత ప్రాధాన్యంతో స్పందిస్తూ పిల్లల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తామని పోలీసులు తెలిపారు.



## డీసీసీబీలో యుపిఐ సేవలు : జిల్లా మేనేజర్ జగదీష్



**సంతబొమ్మాళి, జులై 22, ప్రభాతవార్త :**

డీసీసీబీ బ్యాంకు లావాదేవిలో యు.పి.ఐ సేవలు తీసికువస్తున్నట్టు డీసీసీబీ జిల్లా మేనేజర్ ఎస్.వి.ఎస్ జగదీశ్ అన్నారు. బుధవారం మండలంలోని కొల్లిపాడు గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత (ఎఫ్.డి.ఎల్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు తక్కువ వడ్డీకే తమ బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. ఇతర వాణిజ్య బ్యాంకులు కంటే తమ బ్యాంకు ద్వారా డిపాజిట్లుపై అధిక వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు తప్పనిసరిగా ఆర్థిక క్రమశిక్షణ సాధించాలన్నారు. పీఎంజేజేవై, పిఎంఎస్‌బివై, పిఎంఎఫ్‌బివై పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడి ఎం.రమేష్ కృష్ణ, కోటబొమ్మాళి బ్రాంచ్ మేనేజర్ దాసరి వెంకటరమణ, సూపర్ వైజర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. బి.వై పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడి ఎం.రమేష్ కృష్ణ, కోటబొమ్మాళి బ్రాంచ్ మేనేజర్ దాసరి వెంకటరమణ, సూపర్ వైజర్ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు పంపిణీ



**ఇచ్ఛాపురం, జులై 22 ,ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలిగాం పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 380 మంది విద్యార్థులకు పేరెంట్స్ మానిటరింగ్ చైర్మన్ శ్రీకాంత్ మహంతి 20 వేలు రూపాయల విలువ గల ఐడెంటిటీ కార్డ్స్ అందజేశారు. ఈ కార్డ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమారి కొలిగాం ఎక్స్ సర్పంచ్ ప్రకాష్ చంద్ర నాయక్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. గత సంవత్సరం ఇదే పాఠశాలకు 50 వేలు విలువ గల మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రామ్మోహన్, పాపారావు, మినుచంద్ర, నీలిప్, భాస్కర్, ధర్మరాజు ఉప్పాడ పాపారావు, కోటేశ్వరరావు, అమిత, సుప్రభ, రాజ్యలక్ష్మి, వాణి, దేవకీ, భవాని, స్వప్నారాణి పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖర్ల వ్యవస్థను ఆదుకోవాలి

### -ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు వినతిపత్రం అందజేసిన దస్తావేజు లేఖర్లు



**రణస్థలం, జులై 22, ప్రభాతవార్త :**

బ్రిటిష్ కాలం నుంచి వస్తున్న దస్తావేజు లేఖర్ల వ్యవస్థను ఆదుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును దస్తావేజు లేఖర్లు కోరారు. రాష్ట్రప్రభుత్వం దస్తావేజు లేఖర్ల వ్యవస్థకు ఇబ్బంది కలిగే విధంగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో 396 విడుదల చేసిందని దీనివలన లేఖర్లు వీధిన పడతారని దీనిని రద్దు చేయాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యేకు తన క్యాంపు కార్యాలయంలో దస్తావేజు లేఖర్లు వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు కక్షిదారులకు నమ్మకంగా పని చేస్తూ వస్తున్న ఈ వ్యవస్థను కొనసాగించేందుకు తమవంతు సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలకంగా స్పందిస్తూ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావన తెచ్చి సహకరిస్తానని తెలిపారు. రణ స్థలం రిజిస్ట్రేషన్‌ల సంఘం ప్రతినిధులు జల్లేపల్లి సూర్య ప్రకాశరావు, పరుపూడి వెంకటేశ్వరరావు, రాజపా త్రుని మౌలేశ్వరరావు, సూరవిజ్జుల శివకుమార్, అరసాడ విజయసారథి, మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంతో ఎంతో మేలు





**ఇచ్ఛాపురం, జులై 22, ప్రభాతవార్త :**

తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 67.47లక్షల మంది విద్యార్థులకు 10,120కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం నేతలకు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బి.అశోక్‌కి ధన్యవాదాలు తెలిపారు. కూటమి పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం అదే విధంగా రెండవ సంవత్సరం కూటమి ప్రభుత్వం పాలనలో విద్యార్థి విద్యార్థులకు సంబంధించిన 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి ఒక్కరికీ 13000 చొప్పున తల్లులు ఖాతాలో జమ చేసిన సందర్భంగా మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లాలో 115001 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపు



### జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ

**వీరఘట్టం, జులై 22 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లాలో తల్లికి వందనం పథకం కింద 115001 మంది విద్యార్థులకు 81598 మంది తల్లులకు వర్తించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ బుధవారం విలేకరులకు తెలిపారు. వీరఘట్టం మండలంలో 5817 మంది విద్యార్థులకు, అలాగే జియ్యమ్మవలస 4488, బలిజిపేట 3996, సీతంపేట 11073, మక్కువ 5156, సీతానగరం 3647, గుమ్మలక్ష్మీపురం 10073 గరుగుబిల్లి 3501, పార్వతీపురం 15068, భామిని 5310, పాలకొండ 10015, కొమరాడ 5988, కురుపాం 8979, పాచిపెంట 7615, సాలూరు మండలంలో 14275 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తించినట్లు తెలిపారు. వీరందరికీ తల్లులు ఖాతాల్లో ఈ నెల 24వ తేదీ లోపు వారి ఖాతాల్లో జమవుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకం వల్ల అర్హులైన పేద విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ పథకాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతుల చెంతకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం



**సంతబొమ్మాళి, జులై 22, ప్రభాతవార్త :**

రైతుల చెంతకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం చేర వేసి లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. మండలంలోని నరసాపురం రైతు సేవాకేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో విత్తన శుద్ధి, వరుసల్లో సీడ్ డ్రిల్‌తో వరి ఎద, డ్రమ్ సీడర్ వినియోగం వంటి ఆధునిక పద్ధతులతో వరి సాగును లాభసాటిగా చేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఎంపిటిసి సభ్యులు రామచంద్రరావు, తోటవాడ సర్పంచ్ ప్రతినిధి రామరాజు, స్థానిక వి.ఏ.ఏ బడగల బాలచంద్ర, ప్రకృతి వ్యవసాయం సి.ఆర్.పి పుష్పలత మరియు అభ్యుదయ రైతులు ఎర్నాగుల రామనాథరావు, ఎర్నాగుల సుదర్శనరావు, ఎర్నాగుల గోవిందరావు, ఎర్నాగుల అప్పారావు, ఎర్నాగుల శ్రీనివాసరావు, ఎర్నాగుల తాతబాబు, ఎర్నాగుల రామారావు, ఎర్నాగుల ఆనందరావు, రొక్కం సంజీవరావు, కేలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మా మంచి పీడీఓ చక్రధర్... కొనియాడుతున్న విక్రమపురం గ్రామ ప్రజలు



**వీరఘట్టం, జులై 22, ప్రభాతవార్త :**

ఏదైనా మంచి చేయాలనే తపన ఉంటే అది ఎంత కష్టతరమైనా సాధ్యమే అవుతుంది. ఊరికి ఉపకారం చేయాలనే దృక్పథం ఉండాలే గాని అది ఏ రూపంలో నైనా చేయొచ్చు. ఆయన కేవలం గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగి మాత్రమే.. ఆయన ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలను చైతన్య పరుస్తూ... ప్రభుత్వ పథకాలను అందే విధంగా రూపకల్పన చేసుకుంటూ... ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్న మండలంలోని విక్రమపురం గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఈ. చక్రధర్‌రావు. ఆయన గ్రామానికి చేస్తున్న సేవలను అనునిత్యం ప్రజలు కొనియాడుతూ, మా మంచి పిడిఓ అంటూ అక్కున చేర్చుకుంటున్నారు గ్రామ ప్రజలు. ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడమే కాకుండా ఆ ఫలాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమే మరి! ఇటీవల ఇంటి పన్నుల వసూల్లలో శతశాతం వసూలు చేసి రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచింది విక్రమపురం గ్రామం. గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే కృతనిశ్చయంతో తరచూ పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు చక్రధర్. అంతేకాకుండా బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రపరిచి ఆదర్శంగా నిలిచారు చక్రధర్.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**కంచిలి, జులై 22 ప్రభాతవార్త:**

కంచిలి మండల జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలక్ష్మీకృష్ణారావు ఈరోజు కవిటి మండలం ఈదుపురం గ్రామానికి చెందిన కడియం సరస్వతి (50) ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అర్జునపురం గ్రామానికి చెందిన బుడ్డెపు కుందమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముండ్లలో ఇటీవల మృతి చెందిన మాలి శకుంతల కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాడు పడే ఓట్లు డబ్బై నాలుగు ...

## కానీ సర్పంచ్ పోటీకి సిద్ధమట !



### - జనం నవ్వినా తగ్గేదేలేదంటున్న 'డబ్బై నాలుగు ఓట్ల ' నాయకుడు

**రణస్థలం, జులై 22 ప్రభాతవార్త :**

నేటి పరిస్థితుల్లో రాజకీయమంటే సవాలనే చెప్పాలి. రాజకీయంగా ప్రజల ఆదరాభిమానాలు పొందాలంటే ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేయాలి అటువంటి వారికీ కూడా రాజకీయంగా సక్సెస్ అంతా ఈజీ కాదు. ఇందుకు ఉదాహరణ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు. ఈయన కొన్నేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్ర మాలు చేశారు. సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను ఎమ్మెల్యే పీఠంపై కూర్చోబెట్టారు. అయినప్పటికీ నేటికీ ఆయన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. అలాగే విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూడా కొన్నేళ్లుగా నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ద్వారానే నేడు ఆయన రాజకీయంగా ఎదిగారన్నది జగమెరిగిన సత్యం. వీరిద్దరూ సేవా మార్గాన్నే ఎంచుకొని రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ప్రజా క్షేత్రంలో విజేతలుగా నిలిచారు. వీరి రాజకీయ ప్రస్థానం భావితరాలకు ఆదర్శమనే చెప్పాలి. కానీ కొంతమంది మాత్రం అదృష్టం కలిసి వస్తే నాయకులమై పోవచ్చునే భ్రమలో రాజకీయాలు చేస్తున్నారు. రణస్థలం మండల కేంద్రం జె ఆర్ పురానికి చెందిన అధికార పార్టీ పేరు చెప్పుకొనే నాయకుడే ఇందుకు ఉదాహరణ. ఈయనకు సేవా ఏంటో తెలియదు. తెలిసిందల్లా తన ఆర్థిక స్థితిని మెరుగు పరుచుకోవడమెలాన్నదే. ఇతనికి ప్రజల కష్ట సుఖాలతో అస్సలు పనేలేదు. పార్టీ అధికారంలో ఉందని, ఇదే తనకు అనుకూల సమయమని భావించిన నాయకుడు నేను కూడా జెఆర్‌పురం పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీకి సిద్ధంగా ఉన్నానని చెప్పడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 2021 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈయన టీడీపీ తరపున జె ఆర్ పురం ఎంపీటీసీ సెగ్మెంట్-2 స్థానానికి పోటీ చేస్తే అప్పట్లో 2200 ఓట్లుకు గాను ఈయనకు కేవలం డబ్బై నాలుగు ఓట్లు మాత్రమే వచ్చాయి. అంత ఘోరమైన పరాజయాన్ని మూటగట్టుకున్న ఆ నాయకుడు మాత్రం ప్రస్తుతం ఊళ్లో చేస్తున్న హడావుడి చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. తాజాగా జె ఆర్ పురం పంచాయతీ సుమారు 5 వేలు ఓట్లుతో మేజర్ పంచాయతీగా ఉంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకంగా సర్పంచ్ పీఠంపై కన్నేశారట ఆ నాయకుడు. ఈయన ఈ మధ్యకాలంలో నలుగురు అనుచరులను వెంటబెట్టుకొని ఊరంతా తిరుగుతూ చేస్తున్న హంగామా మామూలుగా లేదు. గతంలో డబ్బై నాలుగు ఓట్లే పడ్డాయి... ఈసారి డబ్బై నాలుగు మంది మద్దతుదారులు దొరికితే గొప్పే" అని జె ఆర్ పురం వాసులు నవ్వుకుంటున్నారు.

– ఆ నాయకుడికి జనాదరణ సున్నా... ప్రజా మద్దతు నిల్ ... అయినప్పటికీ ఆయన హంగామా చూస్తే మాత్రం ఢిల్లీ స్థాయి లీడర్‌లా ఇస్తున్నారు. పోటీ చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కే, కానీ మరీ ఇంత ఓవర్ యాక్షన్ తట్టుకోవడం మా వల్ల కావట్లేదని ఊరి జనాలు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు

ఓట్లు రాకపోయినా, జనాలు నవ్వుకుంటున్నా లెక్కచేయక "నేనే రేపటి సర్పంచ్‌ని" అంటూ తిరుగుతున్న ఈ నాయకుడి ఉత్సాహం చూస్తుంటే... "ఓడిపోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు" అనే సూత్రానికి ఈయనే బ్రాండ్ అంబాసిడర్ అనిపిస్తోంది. మరి ఈసారి ఎన్నికల్లో ఆయన తన 'డబ్బై నాలుగు ఓట్ల' రికార్డును దాటుతాడో లేదో వేచి చూడాల్సిందే.

## మిర్తిబట్టి కెనాల్‌పై నిర్మాణాలు చేయడం తగదు

### జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదు

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

**ఆమదాలవలస, జులై 22, (ప్రభాతవార్త):**



నారాయణపురం లెఫ్ట్ మెయిన్ కెనాల్ (మిర్చిబట్టి) పై చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, కెనాల్‌పై నిర్మాణాలు చేపట్టడం సిగ్గుమాలిన చర్య అని నియోజకవర్గ వైఎసఆర్సిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ పేర్కొన్నారు. వైఎసఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కూన రవికుమార్ ఒక బరువెక్కిన హృదయంతో తాను సంకట స్థితిలో విలేకరుల సమావేశం నిర్వహించారన్నారు. కొత్త రోడ్డు జంక్షన్‌లో కెనాల్‌పై అక్రమంగా నిర్మాణాలు చేపట్టి అక్కడి స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్న కూన రవికుమార్ బుద్ధి నీచాతి నీచమని తెలిపారు. 60 అడుగుల మేర కెనాల్‌ను కప్పేసి సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాననడం దుర్మార్గమని చెప్పారు. కెనాల్‌ను ఆక్రమిస్తుంటే అధికారులు చూస్తూ ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఇటువంటి ఆక్రమణలు పాల్పడుతున్న కూన రవికుమార్ ఎమ్మెల్యేగా అర్హుడా అని టిడిపి క్యాడర్‌ను ప్రశ్నించారు. కెనాల్‌ను ఆక్రమించడంతో తోటాడలో వందల ఎకరాలు నీట మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కెనాల్ ఆక్రమణలను తొలగించి నిర్మాణాలను నిలుపుదల చేయకుంటే ఈనెల 24న వైఎస్సార్సీపీ క్యాడర్, రైతులతో కలిసి ఈ నిర్మాణాలను అడ్డుకుంటామని చింతాడ రవికుమార్ హెచ్చరించారు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని చింతాడ రవికుమార్ పేర్కొన్నారు. భూ,ఇసుక, ఖనిజ దోపిడీలకు, తప్పుడు ద్రోపత్రాల సృష్టికర్త అయిన కూన రవికుమార్ కు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. విలేకరుల సమావేశంలో వైఎసఆర్సిపి నాయకులు సురవరపు నాగేశ్వరరావు, ఖండాపు గోవిందరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, దుంపల శ్యామలరావు, పొడుగు శ్రీనివాసరావు, పున్నాపురెడ్డి తవిటి నాయుడు, రవికాంత్, గురుగుబెల్లి నవీన్, మూడడ్ల రమణ, బిర్లంగి వరాహల నాయుడు, బూరి శ్రీరామ్ మూర్తి, బొడ్డేపల్లి మన్మధరావు, సోంబాబు, సాకేటి శ్రీను, పొదిలాపు తిరుపతిరావు, అన్నెపు కృష్ణ, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని బలోపేతం చేసే దిశగా శిక్షణ తరగతులు



**సంతకవిటి, జులై 22, ప్రభాతవార్త :**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని బలోపేతం చేసే దిశగా జరుగుతున్న శిక్షణా తరగతుల్లో బాగంగా రెండు రోజులు యూనిట్ ఇన్ చార్జ్‌ల శిక్షణ కార్యక్రమంలో చిత్తారపురం పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్ రాకోటి సత్యమూర్తి, మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు ఆదేశాలు మేరకు పాల్గొన్నారు. శిక్షణ తరగతులు అనంతరం రాకోటి సత్యమూర్తి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి సభను ప్రారంభించారని వివిధ హోదాల్లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు సంస్థాగత నిర్మాణం,పార్టీ బలోపేతం,సభ్యత్వ విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం,నాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన కార్యాచరణ తదితర అంశాలపై విలువైన శిక్షణ అందించారన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రతి యూనిట్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి,గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చిందన్నారు.

## 50 అడుగుల జాతీయ పతాకం ఆవిష్కరణ



**కోటబొమ్మాళి, జులై 22 ,ప్రభాతవార్త :**

జాతీయ పతాక దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆదిత్య పాఠశాలలోని విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణంలో 50 అడుగుల భారీ జాతీయ పతాకం ఆవిష్కరించారు. భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జీవిత విశేషాలు, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలు, భారత దేశానికి త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన విధానం గూర్చి పాఠశాల ప్రిన్సిపాల్ ఢిల్లేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. భారత జీతీయ పతాకం ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి ప్రతీక అని దాని గౌరవాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పింగళి అక్షరం అకృతిలో కూర్చోని జాతీయ జెండాను విష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్‌ని విజయవంతం చేయాలి



**కోటబొమ్మాళి, జులై 22, ప్రభాతవార్త :**

ఈ నెల 24న జరగనున్న మెగా పేరెంట్సేని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎంపీడీవో కె.నారాయణరావు అన్నారు. ఆయన స్థానిక తహసీల్దార్ చింతలపూడి ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారులు ఎస్.గోవింద్, బి.గోవిందరావులతో కలిసి బుధవారం మండలంలోని యలమంచిలి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులకు పిలిపించి పండగ వాతావారణంలో కార్యక్రమం నిర్వహించాలని ఎండీవో సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రోణంకి లీలామోహనరావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రి తనిఖీ

**కోటబొమ్మాళి, జులై 22, ప్రభాతవార్త:**

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిని టెక్కలి ఉప సంచాలకులు చందక నర్సింహులు బుధవారం తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆసుపత్రిలో ఉండే రికార్డులను, పశువులకు సంబంధించిన వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పట్టుపురం ఆసుపత్రి తనిఖీ చేయగా, ఆసుపత్రిలో ఒక అటెండర్ మాత్రమే పని చేస్తున్నట్లు గుర్తించారు.

# శ్రీకాకుళం వార్త



## హైకోర్టు ఆదేశాలతో శివాలయం నేలమట్టం



**కొత్తూరు, జులై 22, ప్రభాతవార్త :**

వంశధార ప్రాజెక్టు నిర్వాసిత గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న శివాలయాన్ని హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం అధికారులు నేలమట్టం చేశారు. నేరడి బౌండరీ పరిధిలోని సర్వే నెంబర్ 392/5ఎ లో ఉన్న భూమిని 2007లో వంశధార ప్రాజెక్టు కొరకు భూ సమీకరణ ద్వారా ప్రభుత్వం సేకరించింది. ఈ క్రమంలో వంశధార మిధున భూమి పరిధిలోని బర్రిపేట, పెద్ద సంకిలి నిర్వాసిత గ్రామంలో ఆ గ్రామస్తులు ఒక శివాలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ఆలయ నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుని, ప్రతిష్టాపనకు సిద్ధమవుతోంది. అయితే, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారంటూ అదే నిర్వాసిత గ్రామానికి చెందిన బూర్లె శ్రీనివాసరావు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఒత్తిడి కారణంగా అధికారులు నిర్మాణాన్ని నిలిపి వేయకపోవడంతో, శ్రీనివాసరావు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, సదరు నిర్మాణం ప్రభుత్వ భూమిలోనే జరుగుతోందని నిర్ధారించింది. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ టెక్కలి ఆర్‌డిఓకు ఆదేశాలు ఇవ్వడంతో కొత్తూరు మండల తహశీల్దార్, పోలీసులు, సంబంధిత అధికారులతో బుధవారం ఘటనా స్థలానికి చేరుకున్నారు. ముందస్తు జాగ్రత్తగా భారీ పోలీసు బందోబస్తుతో నిర్వాసిత గ్రామ ప్రజల సమక్షంలో, నిర్మాణంలో ఉన్న శివాలయాన్ని అధికారులు యంత్రాల సహాయంతో నేలమట్టం చేశారు.

## సహాయం కోసం చాచిన చేయి... స్పందించండి దాతలారా!



**కవిటి, జులై 22, ప్రభాతవార్త :**

కవిటి గ్రామానికి చెందిన టైలర్ సదానంద సాహూ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ప్రస్తుతం మంచాన పడి చికిత్స పొందుతున్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచిన ఆయన అనారోగ్యానికి గురి కావడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. ఆయన ప్రాణాలను కాపాడేందుకు కుటుంబ సభ్యులు ఇప్పటికే సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేసి వైద్యం చేయించారు. ఆరోగ్యశ్రీ ద్వారా బ్రెయిన్ ఆపరేషన్ జరిగినప్పటికీ ఆయన ఇంకా పూర్తిగా కోలుకోలేదు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సతో పాటు ప్రతిరోజూ ఫిజియోథెరపీ తప్పనిసరిగా చేయించాల్సి ఉందని, ఇందుకోసం మరో రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల భారం ఒకవైపు, చికిత్స ఖర్చులు మరోవైపు పెరుగుతుండటంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుతం చికిత్సను కొనసాగించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవతావాదులు స్పందించి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి సదానంద సాహూ కోలుకునేందుకు చేయూతనివ్వాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## విద్యార్థుల భవితకు భరోసాగా తల్లికి వందనం పథకం



**రణస్థలం, జులై 22, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం ద్వారా ఒకేరోజు 67,47,190 మంది విద్యార్థులకు గాను రూ.10,120 కోట్లకు పైగా అర్హులైన విద్యార్థుల తల్లుల అకౌంట్లో జమ చేసి విద్యార్థుల భవిష్యత్‌కు భరోసాగా నిలిచిందని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము తెలిపారు. బుధవారం జె ఆర్ పురంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సూపర్ పాలనకు తొలి అడుగులోనే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం అమలు విజయవంతం కావడంతో వైకాపా నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి తల్లి అకౌంట్లో రూ 15 వేలు చొప్పున జమ చేశారని, పిల్లల చదువుకు ఆర్థికంగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

## సేవలోనే నిజమైన సంతృప్తి



### -చిన్నారి గుండెకు 'మేమున్నాం' అభయం!

**రణస్థలం, జులై 22, ప్రభాతవార్త :**

ఒక మనిషికి ఆపద వచ్చినప్పుడు అండగా నిలబడటంలోనే మానవత్వం ఉంది. ఇతరుల కష్టాన్ని తీర్చి, వారి ముఖాల్లో నవ్వులు చూడటంలోనే నిజమైన ఆనందం, సంతృప్తి లభిస్తాయి' అని 'మేమున్నాం సేవా సంఘం' అధ్యక్షులు పచ్చిగుళ్ళ సాయిరాం అన్నారు. విజయనగరం జిల్లా వేపాడ మండలం, పల్లంకి గ్రామానికి చెందిన సాయి లక్ష్మి అనే చిన్నారి తీవ్ర గుండె సంబంధిత సమస్యతో బాధపడుతోంది. గుండె శస్త్రచికిత్స అత్యవసరమవ్వడం, వైద్య ఖర్చులు ఆ కుటుంబానికి భారం కావడంతో 'మేమున్నాం సేవా సంఘం' మరియు ఆర్య వైశ్య వాసవి కమిటీ' సంయుక్తంగా ముందుకు వచ్చాయి. దాతల సహకారంతో సేకరించిన రూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని చిన్నారి తండ్రి శ్రీనివాసరావుకు సంఘ ప్రతినిధులు అందజేశారు. కష్టకాలంలో తమ పాప ప్రాణాలు కాపాడేందుకు ముందుకొచ్చిన దాతలకు, సేవా సంఘాల సభ్యులకు చిన్నారి తండ్రి కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు , పేర్ల సురేష్ పచ్చిగుళ్ళ చంద్ర శేఖర్, సుగ్గు కామేష్, ఇద్దదాసుల తిరుపతిరాజు, సభ్యులు పాల్గొని చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మహిళా శక్తికి, మహిళ సాధికారతకు ప్రభుత్వం అండ

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

**ఆముదాలవలస, జులై 22, (ప్రభాతవార్త)**



మహిళ సాధికారతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళంలో కోవే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుష్ షిక్ కుకింగ్ కాంపిటీషన్ కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి కుకింగ్ ట్రైనింగ్ మరియు వంటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మహిళల్లో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వంటకళలో ప్రతిభ చూపిన మహిళలు తమ ప్రతిభను కుటుంబానికే పరిమితం చేయకుండా, వ్యాపార అవకాశాలుగా మలచుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కోవే ఆర్గనైజేషన్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**రాజాం, జులై 22, ప్రభాతవార్త :**

నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన శాఖ ఆదేశాల మేరకు పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో రెండవ విడత ప్రవేశాలకు మిగులు సీట్లు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాజాం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బండారు. భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలో ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 3వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించవచ్చు ని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఒక ఏడాదికి గాను మెకానిక్ డీజిల్, కోపా కంప్యూటర్ ఆపరేట్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, అలాగే రెండో ఏడాది డ్రాఫ్ట్ మాన్ సివిల్ ట్రేడిల్లో మిగులు సీట్లను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు ఎస్.ఎస్.సి, కుల, ఆదాయ, టి సి, ఆధార్ కార్డు ఫొటోస్‌తో ఆగస్టు 4వ తేదీన సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు హాజరు కావాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 6న తమ అసలు ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఐటిఐలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. మరింత సమాచారానికి కార్యాలయ పనిదినాల్లో 9000096048, 9959502338 నెంబర్లకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

## గండిని పూడ్చారు... నీరు దిగువకు మళ్లింది



**ఆమదాలవలస, జులై 22 (ప్రభాతవార్త):**

నారాయణపురం ఎడమ కాలువ తురక పేట బ్రాంచ్ కెనాల్ (తాలుకాబట్టి)కి బైరివాని పొలం వద్ద శనివారం రాత్రి కాల్వకు గండిపడిన విషయం తెలిసిందే. మూడు రోజులుగా అటు నీటి సంఘం, ఇటు ఇరిగేషన్ అధికారులు శ్రమించి బుధవారం నాటికి గండిని పూడ్చే ప్రయత్నం చేశారు. దీంతో దిగువ పొలాలకు నీరు మళ్ళింది. కాలువ కు పడే గండిని పూడ్చే విషయంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపడంతో అధికారులు, నీటి సంఘం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ఇరిగేషన్ శాఖ డిఈ వై.రవీంద్ర, ఏఈ రామశివాజీ, నీటి సంఘం అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు మూడు రోజులుగా ప్రత్యేక చొరవ కనబడటంతో దగ్గరుండి పనులు చేయించారు.



# ఆర్థరైటిస్‌తో ఉపశమనమిలా ..

మహిళలకు వేధించే సమస్యల్లో ఆర్థరైటిస్ ఒకటి. ఆటో ఇమ్యూన్ కండిషన్ కారణంగా ఏర్పడే ఈ వ్యాధి వల్ల జాయింట్లు, ఎముకల్లో వాపులు సహా పలు సమస్యలు తలెత్తుతాయి. వాతావరణ మార్పు కారణంగా ముఖ్యంగా చల్లగా ఉన్నప్పుడు ఆ సమస్య మరింత తీవ్రమవు తుంది. అలాంటప్పుడు ఎలాంటి జీవనశైలి అనుసరించాలో నిపుణులు ఇచ్చే సలహాలివే.

**ఆహారంతో...** బ్రొకలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లెట్యూస్, పాలకూర, క్యారెట్, గుమ్మడికాయ వంటి రంగురంగుల కూరగాయల్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. చెర్రీ, బెర్రీ, ఆరెంజ్ ద్రాక్ష, దానిమ్మ లాంటి పళ్లూ తినాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గించి శరీరంలోని పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తాయి. దాంతోపాటు అవిసెగింజలు, చేపలు..వంటివాటిని ఆహారంలో భాగం చేసుకుంటే వాటిల్లోని ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌నీ, నొప్పినీ తగ్గిస్తాయి.

**.. రాగి చెంబుతో....** రాత్రంతా ఈ చెంబులో ఉంచిన నీటిని రోజుకొక గ్లాసు తగాలి. దాన్లోని కాపర్ ఎముకలని దృఢపరుస్తుంది. దాంతోపాటు పాదాలను ఎప్సమ్ స్టాల్ వేసిన నీళ్లలో కాసేపు ఉంచండి. అదేవిధంగా ఈ సాల్ట్‌ను నీళ్లలో వేసుకుని స్నానం చేయండి. దానిలోని మెగ్నీషియంను చర్మం పీల్చుకోవడంతో నొప్పులు తగ్గుతాయి. దానివల్ల నరాల పనితీరూ మెరుగుపడుతుంది.

మంచినిద్రతో.. సరైన నిద్ర ఎంతో అవసరం. నిద్రపోయే సమయంలో శరీరం పునరుత్తేజితం అవుతుంది. బరువూ తగ్గుతాం. మన గాఢ నిద్రలో ఉన్నప్పుడు శరీరం కణాల ఉత్పత్తికి సంబంధించిన హార్మోన్లను విడుదల చేస్తుంది. అవి దెబ్బతిన్న కణజాలాన్ని బాగుచేసి, ఇన్ఫ్లమేషన్‌నూ తగ్గిస్తాయి. దాంతోపాటు శరీరానికి కదలికా అవసరం. చిన్న చిన్న వ్యాయామాలు, స్ట్రెచెస్ వల్ల జాయింట్ల చుట్టూ ఉండే కండరాలు గట్టిపడతాయి. అలానే, గోరువెచ్చని నువ్వుల నూనెలను రాత్రి నిద్రపోయే ముందు నొప్పి ఉన్న భాగాల్లో మరద్న చేయండి. దానివల్ల రక్తప్రసరణ మెరుగుపడి, బిగుసుకున్న కండరాలు వదులువతాయి. వీటన్నింటితోపాటు వాపు, నొప్పులను కలిగించే ఆహారాన్నీ, ఆయా పనుల్నీ గమనించుకుని వాటికి దూరంగా ఉంటే ఈ రోగాల నుంచి ఉపశమన పొందొచ్చు. ◘

**చిట్కా**

: ...అరటిపండును మెత్తగాచేసి కాలిన ప్రాంతము లో లేదా గాయమైన ప్రాంతంలో అద్దుటవలన బాధ త్వరగా తగ్గుతుంది. ◘





# పుస్తకాలకు అట్టలేస్తున్నారా ?

పిల్లలకు స్కూళ్లు ప్రారంభమవుతాయి. అన్నీ సమ కూర్చడం మొదలుపెట్టాలి కదూ ! వాటిల్లో పుస్తకాలు జాగ్రత్తగా ఉండటానికి వేసే అట్టలొకటి. చిన్నగానే కనిపిస్తుంది కానీ.. పూర్తయ్యేసరికి వెన్నునొప్పి ఖాయం. దాన్నీ సులువు చేస్తూ కొన్ని అమరికలొచ్చాయి. పుస్తకానికి సరిపోయేంత కవర్ తీసుకోవడం, మలవడానికి అనువుగా కత్తిరించుకోవడం, పిన్నులు కొట్టడం అబ్బబ్బా ఎంత పనో. ఇదంతా లేకుండా కేవలం ముడిచేస్తే సరిపోయేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే, రెడీ టూ యూజ్ బుక్ కవర్స్ తెచ్చుకోండి. పుస్తకాన్ని పెట్టి, మడిచి, పిన్నులు కొట్టుకుంటే చాలు. కొన్నింటికి ఆ శ్రమ కూడా లేకుండా అతికించుకునే వీలూ ఉంది.

ప్రశ్న: మా అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తోంది. బి.టెక్ చదివినా ఉద్యోగ ప్రయత్నం చేయడం లేదు. 27 ఏళ్లు వచ్చినా పెళ్లి వద్దంటోంది. ఎక్కువగా గుడులు, దేవుని దర్శనాలంటూ తిరుగుతోంది. ఇంటిలో ఎవరినీ పట్టించుకోదు. ఎప్పుడూ తన గదిలోనే ఉంటుంది. మేము మంచి మాట చెప్పినా వినదు. గట్టిగా చెప్పితే మాపై తిరుగుబాటు చేసేలా వాదిస్తుంది. 2020లో సైకియాట్రిస్ట్‌ను సంప్రదించాం. ఆయన ఇచ్చిన మందులు నాలుగు రోజులు మాత్రమే వాడి మానేసింది. మందులు వాడమంటే 'నాకేమీ పిచ్చి లేదు' అంటోంది. తరువాత జ్యోతిష్యుని వద్దకు తీసుకెళ్లగా గ్రహదోషాలు ఉన్నాయని, ఆరు నెలల్లో సర్దుకుంటుందని చెప్పారు. అప్పటి నుంచి గుడులు తిరగడం ఎక్కువైంది. ఆమె ఏదైనా మానసిక సమస్యతో బాధపడుతుందా? ఆమెను మార్చడానికి మార్గం ఉందా? - ఒక సోదరి, గూడూరు



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

సమాధానం: అమ్మా, ఉద్యోగం చేయకపోవడం, పెళ్లి వద్దనుకోవడం, గుడులకు వెళ్లడం మాత్రమే మానసిక సమస్యకు నిదర్శనాలు కావు. ప్రతి వ్యక్తికీ తన జీవితంపై తనదైన అభిప్రాయం, ఆధ్యాత్మిక విశ్వాసాలు, వివాహంపై వ్యక్తిగత నిర్ణయం ఉండవచ్చు.అయితే,

## వ్యథ

# అమ్మాయిని అర్థం చేసుకోండి !



ఒక వ్యక్తి ప్రవర్తనలో దీర్ఘకాలంగా వచ్చిన మార్పులు ఎప్పుడూ ఒంటరిగా ఉండటం, కుటుంబ సభ్యులతో సంబంధాలు తగ్గించుకోవడం, సాధారణ బాధ్యతలపై ఆసక్తి లేకపోవడం, సలహాలను తీవ్రంగా తిరస్కరించడం, అసాధారణమైన అనుమానాలు లేదా భయాలు, నిద్రలో తీవ్రమైన మార్పులు, ఆలోచనల్లో గందరగోళం వంటివి ఉంటే వాటిని నిరక్ష్యం చేయకూడదు. 2020లో ఒకసారి సైకియాట్రిస్ట్‌ను కలిసినంత మాత్రాన ప్రస్తుత సమస్య ఏమిటో స్పష్టంగా చెప్పలేం. నాలుగు రోజులు మందులు వాడి ఆపివేయడం వల్ల చికిత్స పనిచేయలేదని కూడా నిర్ణయించలేం. మందులు అవసరమా? అవసరమైతే ఏ మందులు, ఎంతకాలం? లేక కౌన్సెలింగ్ సరిపోతుందా? ఇవన్నీ ప్రస్తుత పరిస్థితిని బట్టి నిపుణుడే నిర్ణయించాలి. ముందుగా ఆమె మనసు మార్చడం కాదు, ఆమెను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. ఉద్యోగం, పెళ్లి విషయాల్లో ఒత్తిడి చేయకండి. 'పిచ్చిది' వంటి విమర్శలు చేయడం, అనవసరంగా వాదనలకు దిగడం మంచిది కాదు. జ్యోతిష్యం వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు.ఆమెతో సున్నితంగా మాట్లాడి, ఒప్పించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లండి. ఆమెను పరిశీలించిన తరువాత సైకాలజిస్టు మానసిక స్థితిని అర్థం చేసుకుని కౌన్సెలింగ్ ద్వారా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. ఏదైనా మానసిక రుగ్మత ఉన్నట్లు భావిస్తే, ఆయన సలహా మేరకు సైకియాట్రిస్ట్ వద్ద చికిత్స చేయించాలి.ఎలాగైనా ఆమెను మార్చాలనుకోకుండా, ముందుగా ఆమె దృక్పథాన్ని, భావాలను అర్థం చేసుకోండి. మన మాట వినకపోవడం మాత్రమే మానసిక రుగ్మత కాదు. అయితే అసహజమైన ధోరణులు, రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపే ప్రవర్తనా మార్పులు కనిపిస్తే మాత్రం మానసిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# 'పుష్పయాగం'

భగవంతుడికి వివిధ రకాల పూలతో పూజ చేయడం జరుగుతూ ఉంటుంది. తాజా పూలతో .. సువాసన వెదజల్లే పూలతో భగవంతుడిని పూజించడం వలన ఆయన ప్రీతి చెందుతాడు. తెలుపు .. పసుపు రంగు పూలు శ్రేష్ఠమైనవనేది మహర్షుల మాట. ఆయా క్షేత్రాల్లో భగవంతుడికి 'పుష్పయాగం' చేస్తుంటారు. వివిధ రకాల పూలు ఈ పుష్ప యాగంలో ఉపయోగిస్తుంటారు. జాజులు .. మెట్ట తామరలు .. ఎర్ర కలువలు .. తెల్ల కలువలు .. సంపెంగలు .. పుష్పాలు మొదలైనవి పుష్ప యాగంలో ఉపయోగిస్తుం టారు. పుష్ప యాగం చేయడం వలన 'అశ్వమేథ యాగం' చేసిన ఫలితం దక్కుతుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏ ప్రాంతంలో అయితే పుష్పయాగం జరుగుతుందో, ఆ ప్రాంతంలో కరువు కాటకాలు ఉండనే వుండవు. సిరి సంపదలతో అక్కడి ప్రజలు తులతూగు తారు .. అనారోగ్యాలు దరిచేరవు. పుష్పయాగాన్ని దర్శించడం వలన సమస్త పాపాలు నశిస్తాయి .. సకల శుభాలు చేకూరతాయి. ముందు తరాల వారు ... వెనుక తరాల వారు సైతం తరిస్తారు.

# తమలపాకు పండింది..





అమ్మాయి అరచేయి.. ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకే కావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు. ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్లు కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను వేసుకోండి. ఆరిన తరువాత కడిగేసి చూసుకోండి. అచ్చమైన గోరింటాకు లాగే పండు తుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం కూడా పట్టదు. కావాలంటే ప్రయత్నించి చూడండి.

# అన్నం పునుగులు



కావలసినవి : అన్నం: కప్పుబియ్యప్పిండి: పావు కప్పుకొత్తిమీర: గుప్పెడుఅల్లం: చిన్న ముక్క పచ్చిమిరపకాయలు: మూడుకరివేపాకు: నాలుగు రెబ్బలుబేకింగ్ సోడా: చిటికెడుఉప్పు: తగినంత నూనె: వేయించడానికి సరిపడా

**తయారీ:** ముందుగా అన్నాన్ని మిక్సీలో వేసుకొని మెత్తగా మాష్ చేసుకోవాలి. బియ్యప్పిండిని ఇందులో కలుపుకోవాలి. కొత్తిమీర కరివేపాకులను సన్నగా తరుక్కోవాలి. అల్లం పచ్చిమిర్చిలను మిక్సీలో వేసి ముద్దగా చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు వీటన్నింటితో పాటు తగినంత ఉప్పు కొద్దిగా బేకింగ్ సోడాలని మాష్ చేసిన అన్నం మిశ్రమానికి కలుపుకోవాలి. బేకింగ్ సోడా వేశాక ఆ పిండిని చేత్తో బాగా కలియబెట్టాలి. దీనివల్ల పునుగులు బోలుగా వస్తాయి. కలపడం పూర్తయ్యాక పొయ్యి మీద నూనె పెట్టి గుండ్రటి బంతుల్లా వచ్చేలా కడాయిలో పునుగులు వేసుకుంటేఎంతో రుచికరమైన అల్పాహారం సిద్ధమైపోతుంది.

చెలి మహిళ సంబంధిత అంశాలపై వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం.. ఈ మెయిల్: Cheli@vaartha.com

# తెర



## ఈ 'బుట్టబొమ్మ' ఎవరో !

దక్షిణాది సినీ వినీలాకాశంలో మరో చైల్డ్ ఆర్టిస్ట్ యువ హీరోయిన్‌లా వెలుగొందబోతోంది. 'విశ్వాసం' తమిళ చిత్రంలో మలయాళీ ముద్దుగుమ్మ సురేంద్రన్ తన నటనతో ప్రశంసలందుకుని తెలుగు చిత్రసీమలో 'బుట్టబొమ్మ'గా పరిచయమైంది. ఆమె ఇన్ స్టాగ్రామ్‌కు ఫాలోయర్ ఎంత మందో తెలుసా. 2.6 మిలియన్‌ల ఫాలోమర్‌లున్నారంటే అతీతం కాదేమో! ఆమె ఉన్న క్రేజు అంతమరి.

## 'ఇరుముడి' డబ్బింగ్ ప్రారంభించిన రవితేజ

మాస్ మహారాజా రవితేజ హీరోగా, శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఇరుముడి పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫస్ట్ గ్లింప్స్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన మేకర్స్, ఆ తర్వాత విడుదల చేసిన తొలి పాట ఖిఇరుముడి కట్టుఖితో ఆకట్టుకున్నారు. అయ్యప్ప స్వామిపై భక్తి భావాన్ని ఆవిష్కరించిన ఆ పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.తన షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేసిన రవితేజ ఇప్పుడు ఈ సినిమా డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన డబ్బింగ్ స్టూడియో వీడియో సోషల్ మీడియాలో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా, కేవలం మూడు రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ గా జరుగుతున్నాయి. దీంతో సినిమా అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.ఇప్పటికే తన మనసుని తాకే సంగీతంతో ఆకట్టుకున్న సంగీత



దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ రీరికార్డింగ్ పనులు కూడా ప్రారంభించారు. ఈ చిత్రంలో రవితేజ తన కెరీర్‌లోనే అత్యంత ఎమోషనల్, ఇంటెన్సిటీ గల తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ప్రియ భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ నక్షత్ర వారి కుమార్తె పాత్రను పోషిస్తోంది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## విదేశీ వీధుల్లో మినీ ఫ్రాక్‌తో సందడి చేస్తున్న రీతూ వర్మ



తాజాగా మరో లేటెస్ట్ ఫోటోషూట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విదేశీ వీధుల్లో సందడి చేస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన కెరీర్ ను మొదలుపెట్టి, ఆ తర్వాత పెళ్లిచూపులు సినిమాతో హీరోయిన్గా వెండితెరకు పరిచయమైన రీతు వర్మ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరి దృష్టిని ఆకట్టుకునే ఈమె.. తన చిరునవ్వుతోనే అభిమానుల హృదయాలను దోచుకుంటుందనటంలో సందేహం లేదు. నిత్యం ప్రేక్షకులను అలరించే ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ఫోటోషూట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విదేశీ వీధుల్లో సందడి చేస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిస్ సెల్ఫ్రిడ్జ్ మ్యాక్సీ డ్రెస్ ధరించిన ఈమె విదేశీ వీధుల్లో చక్కర్లు కొడుతూ అక్కడి విదేశీయులను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ఇక మరికొన్ని ఫోటోలలో షార్ట్ ఫ్రాక్ ధరించి మంత్రముగ్ధుల్ని చేసింది. అంతేకాదు అక్కడి ప్రదేశాలను ఫోటోల రూపంలో అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలకి క్యాప్షన్‌గా.. 'కొన్ని ప్రదేశాలను మనం విడిచి వెళ్లినప్పటికీ అవి ఇంకా మనతోనే ఉన్నాయి అనే భావన కలుగుతుంది' అంటూ చెప్పు కొచ్చింది. మొత్తానికి విదేశీ వీధిలో చక్కర్లు కొడుతున్న ఈమె.. తన చిట్టి పొట్టి బట్టలతో అక్కడివారిని ఆకట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతాలను ఫాలోవర్స్‌కి చూపిస్తూ మరింత వైరల్ అయింది.

## కార్తి 'సర్దార్ 2' సెప్టెంబర్ 10న రిలీజ్



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయిన సర్దార్‌కి సీక్వెల్ 'సర్దార్ 2'తో ప్రేక్షకులు ముందుకు రానున్నారు. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2 కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది.ఈ చిత్రంలో ఎస్.జే. సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

నీలం రంగు సూట్‌లో స్టైలిష్ లుక్‌తో మెట్లపై నిలబడి కనిపించిన ఎస్.జే. సూర్య పోస్టర్‌లో ఎంతో క్లాసీగా, మిస్టీరియస్‌గా కనిపిస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న భారీ డ్రాగన్ ఆర్ట్‌వర్క్, డార్క్ టోన్, షేడ్స్‌తో కూడిన ఆయన లుక్ పాత్రపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ పోస్టర్‌ను బట్టి 'సర్దార్ 2'లో ఎస్.జే. సూర్య పాత్ర కథలో అత్యంత కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు.ఈ చిత్రం సెప్టెంబర్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'శ్రీనివాస మంగాపురం' సాంగ్ 'రావే చెలియా' రిలీజ్



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని అజయ్ భుపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానిని కూడా ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అశ్విని దత్ సమర్పిస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు, టీజర్లు, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి రావే చెలియా సాంగ్‌ని లాంచ్ చేశారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ పాట ప్రేమ, భావోద్వేగాలతో హార్ట్ టచ్చింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు.నాగ్ అర్జున్ రెడ్డి అందించిన మనసుని తాకే సాహిత్యానికి, కపిల్ కపిలన్ తన వోకల్స్ తో ప్రాణం పోశారు. ప్రేమ, ఎడబాటు, మనసులోని భావాలను ఈ పాట అద్భుతంగా పలికించిందిఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## 'ది ఇండియా స్టోరీ' కొత్త పోస్టర్ రిలీజ్



కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పాడే ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'ది ఇండియా స్టోరీ' నుంచి మేకర్స్ మరో పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దేశంలో అత్యంత ఆందోళన కలిగిస్తున్న పెస్టిసైడ్ వ్యవసాయం అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్న ఈ పోస్టర్, సినిమా చెప్పబోయే బలమైన సందేశాన్ని మరోసారి హైలైట్ చేస్తోంది. కొత్తగా విడుదలైన పోస్టర్‌లో పెస్టిసైడ్స్ అధికంగా ఉపయోగించడం వల్ల ఆహార భద్రత, ప్రజారోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని బలంగా చూపించారు. సినిమా గురించి కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. 'ది ఇండియా స్టోరీ ప్రతి కుటుంబం చూడాల్సిన సినిమా. మన రోజువారీ జీవితాలను నేరుగా ప్రభావితం చేసే అంశాన్ని ఎంతో ధైర్యంగా ఈ సినిమా ప్రస్తావించింది. శ్రేయాస్ తల్పాడే మాట్లాడుతూ.. "ఇది కేవలం వ్యవసాయం గురించి చెప్పే కథ కాదు. రాబోయే తరాల ఆరోగ్యం, భవిష్యత్తు గురించి చెప్పే కథ. ఈ కొత్త పోస్టర్ సినిమాలో మేము చెప్పబోయే అత్యవసరమైన అంశాన్ని ప్రతిబింబిస్తుంది. జీ స్టూడియోస్, ఎంఐజీ ప్రొడక్షన్ స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. సాగర్ బి. షిండే కథ, నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రం 2026 జులై 24న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.ఈ చిత్రానికి స్వాతి వినాయక్ సైందానే, అనితా జాధవ్, వినాయక్ సైందానే, కల్పేష్ షా, దేవయాని ఖోరాటే, ప్రేమ్ జోషి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. నిశాంత్ భాగవత్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, మంగేష్ ధాక్డే సంగీతం సమకూరుస్తున్నారు.

## 'మెయిన్ వాపస్ ఆవుంగా'విజయోత్సవం



హిందీ చిత్రం 'మెయిన్ వాపస్ ఆవుంగా' దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. విడుదలై ఆరు వారాలు పూర్తయినా ఈ సినిమా ఇంకా మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. ప్రస్తుతం భారతదేశంలో 450కు పైగా షోలతో పాటు విదేశాల్లోని 10 దేశాల్లో కూడా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ ఈ సినిమా తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. ఈ ఏడాది హిందీ చిత్రాల్లో అత్యంత భారీ విదేశీ విడుదలల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా, 59 దేశాల్లో 804 స్క్రీన్‌లపై విడుదలైంది. హిందీ రాష్ట్రాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా వంటి నగరాల్లో కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించడం విశేషం. సినిమాకు వస్తున్న అద్భుతమైన స్పందన నేపథ్యంలో దర్శకుడు ఇమ్తియాజ్ అలీ హైదరాబాద్‌కు వచ్చి ప్రేక్షకులను కలుసుకున్నారు. తమ సినిమాను ఇంతగా ఆదరించి విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తన భావోద్వేగ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఇమ్తియాజ్ అలీ, 'మెయిన్ వాపస్ ఆవుంగా' లభిస్తున్న ప్రేమకు ఆనందం వ్యక్తం చేశారు. మొదట నెమ్మదిగా ప్రారంభమైన ఈ సినిమా, ప్రేక్షకుల నోటి మాట ప్రచారంతో ఇప్పుడు ఈ ఏడాది అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ముఖ్యంగా యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా ఈ సినిమా భావోద్వేగ కథ, అద్భుత నటన, హృదయానికి హత్తుకునే సన్నివేశాలతో ఆకట్టుకుంది.

## విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉండాలి : ఎస్ఐ

**శృంగవరపుకోట,జూలై22, ప్రభాతవార్త :**



విద్యార్థులలో క్రమశిక్షణ సేవాభావం కలిగి ఉండాలని ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపారు.ఎస్.కోట మోహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్స్ కౌన్సిల్ ఇన్వెస్టిచర్ సెరిమనీ అనే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ నవీన్ పడాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ, బాధ్యత,సేవాభావం నిజాయితీ వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.అనంతరం ఎన్నికైన విద్యార్థిని నాయకులకు బ్యాడ్జీలను అందజేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులు హౌస్ వారీగా నిర్వహించిన మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ శాంతి మొహంతి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దారిని మూసివేయడం అన్యాయం

**శృంగవరపుకోట,జూలై22,ప్రభాతవార్త :**



మండలంలోని మరుపల్లి గిరిజన గ్రామంలో వందేళ్ల నాటి దారిని 250 కుటుంబాలు 600 మంది జనాభా వినియోగించుకుంటున్నామని, అయితే ఒక బీసీ ఆసామి వచ్చి ఈ భూమి, రాస్తా కూడా నాదేనని దారిలో స్తంభాలు వేసి మూసివేయడం అన్యాయమని గిరిజనలు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలన్నీ అడవికి,పొలం పనులకు,స్మశాన వాటికకు ఈరస్తా వినియోగంలో ఉండేదని బీసీ ఆసామి స్తంభాలు వేసి కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి నిరసనలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి గిరిజనుల రస్తా దారిని యధావిధిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : ఎస్సై

**చీపురుపల్లి ,జూలై 22, ప్రభాత వార్త :**



నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని చీపురుపల్లి ఎస్సై పి ఉమా వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రాఘవులు పర్యవేక్షణలో చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మండలంలో గల విశ్వనాధపురం, మెట్టపల్లి, ముల్లుపేట, అలజంగి ,ఎలకలపేట ,నాగంపేట, గ్రామాలలో పర్యటించి గంజాయి రహిత నేర రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కరపత్రాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కరపత్రాలలో గల పలు అంశాలు పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గంజాయి ఇతరమాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక , సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు సవివరంగా వివరించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు కుటుంబ విలువలపై దృష్టి సారించాలని సూచించారు., పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతి ఇంటింటికీ వెళ్లి గంజాయి నిషేధంపై కరపత్రాలు పంపిణీ చేస్తూ, మాదకద్రవ్యాల వలన కల్గిన దుశ్పరిణామలు గురించి ప్రజలకు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు గంజాయి కొనినా, తాగిన, నిల్వ చేయడం లేదా రవాణా చేయడం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## జీవో నెంబర్ 396తో మా బతుకులు బలి చేయొద్దు

**చీపురుపల్లి , జూలై 22, ప్రభాత వార్త :**



రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని చేస్తూ ప్రభుత్వం విడుదల చేస్తున్నాం జీవో నెంబర్ 396 తో మా బ్రతుకులను బలి చేయొద్దు అటూ బుధవారం నాడు చీపురుపల్లి జాయింట్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో గల దస్తావేజులేఖరులు వారి సహాయకులు స్టాంపు వందర్లు డిటిపి ఆపరేటర్లు చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట మూడవరోజు నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ షాంపుల శాఖను ప్రైవేట్ కరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న జీవో ఎంఎస్ నెంబర్ 396 వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫ్రంట్ ఆఫీస్ ఏర్పాటు చేసి వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూడడం కారణంగా దస్తావేజు లేఖలు వారి సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు జీవనోపాధిని కోల్పోయి కుటుంబాలతో రోడ్డున పడవలసిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధతలేని ప్రైవేట్ సంస్థల పరం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దారుణమైందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి మార్పులు జరగడం వలన అవకతవకులు జరిగి ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదం ఉంది కనుక ప్రభుత్వం విజ్ఞతతో ఆలోచించి పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానాన్ని ప్రతిపాదనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖల సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు తమ కార్యాలయ పరిధిలో గల దస్తావేజు లేఖలు వారి సహాయకులు సామూహిక నిర్ణయంతో ఈ నెల 20 నుండి 31 వరకు 11 రోజులపాటు సామూహిక పెండౌన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

## కార్యకర్తలే పార్టీకి బలం : ఎమ్మెల్యే విజయచంద్ర

**పార్వతీపురం, జూలై 22, ప్రభాతవార్త:**



పార్టీ కోసం ఎవరు ఎంత కష్టపడ్డారో నాకు తెలుసు. నిజాయితీగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. మీరు పార్టీ కోసం, నా కోసం ఒక అడుగు ముందుకు వేస్తే మీ కోసం నేను పది అడుగులు ముందుకు వేస్తాను. కార్యకర్తల గౌరవం, భవిష్యత్తు నా బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నదకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజక వర్గ పరిశీలకులు కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రతి గ్రామం--ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీని విజయపథంలో నడిపించే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ, దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కృషిని ప్రతి కుటుంబానికి వివరించాలని తెలిపారు. పార్టీ పరిశీలకుడు రాజబాబు మాట్లాడుతూ మహిళలు, యువత, కార్యకర్తలు, స్థానిక నాయకులు సమిష్టిగా బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాలని .పనిచేయాలని పిలుపుని చ్చారు. సమావేశంలో మూడు మండల, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇక నుంచి మోడల్ హెయిర్ కటింగ్స్ వద్దు

### బాలురులకు కొత్త నిబంధనలు



**శృంగవరపుకోట,ప్రభాతవార్త :**

ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న బాలురులకు హెయిర్ కటింగ్ విషయంలో విద్యాశాఖ కొత్త నిబంధనలు విధించింది.ఇక మోడల్ కటింగ్స్ వద్దు.బాలురులో క్రమశిక్షణ,సమానత్వ భావన పెంపోదించడం చదువుపై ఏకాగ్రత పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు అమలు చేసింది.కొత్త నిబంధనలు ఇలా ఉన్నాయి.బాలురులు తప్పనిసరిగా తలవెంట్రుకలను పొట్టిగా,పద్ధతిగా ఉంచుకోవాలి.జుట్టు కనుబొమ్మలపై పడకుండా అలాగే వెనుక బాగంలో సైడ్స్ చక్కగా శుభ్రంగా కత్తిరించంకోవాలి.జుట్టును నీటుగా దువ్వుకుని రావాలి.ప్రతీ రోజు ప్రార్థన సమయంలో హెయిర్ సెల్,గోళ్ళు, వస్త్రధారణను తనిఖీలు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించే బాలురల తల్లితండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలి.సినిమా హీరోలు,క్రికెటర్లు,సోషల్ మీడియా ట్రెండ్స్ ను అనుకరిస్తూ హెయిర్ ఫ్యాషన్ కటింగ్స్ పై విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది.

## ఘనంగా జాతీయ జెండా ఆమోద దినోత్సవం

**శృంగవరపుకోట,జూలై22,ప్రభాతవార్త :**



మండలంలోని బొడ్డవర వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ జెండా ఆమోద దినోత్సవాన్ని ఘటన నిర్వహించారు.ఈసందర్భంగా వాసవి సంఘ అధ్యక్షురాలు పూసర్ల రవికుమార్ మాట్లాడుతూ 1947 జూలై 22న జరిగిన భారత రాజ్యాంగ సభ సమావేశంలో మన మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని స్వతంత్ర భారతదేశ అధికారిక జాతీయ జెండాగా ఆమోదించిన గొప్ప రోజుగా అభివర్ణించారు.బ్రిటిష్ పాలెం నుండి మన దేశానికి స్వాతంత్రం రావడానికి సరిగ్గా 24 రోజుల ముందే ఈచారిత్రాత్మకమైన నిర్ణయం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు అన్నపూర్ణ,ప్రమీల మాజీ అధ్యక్షురాలు కోటి రత్నం దళితులు ఉన్నారు.

## అద్దె భవనాల్లో 487 అంగన్వాడీ కేంద్రాలు : పిడి

**రామభద్రపురం, జూలై 22,ప్రభాత వార్త:**



జిల్లాలో 4 87 అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని పిడి బాలమణి తెలిపారు. బుధవారం కనిమేరక వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిధిలో అంగన్వాడి టీచర్లకు బాల్య వివాహాలు నిర్మూలన, అలాగే అత్యాచారాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమావేశం ఏర్పాటు చేసి ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2,500 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 789 పక్కా భవనాల్లో కేంద్రాలు ఉన్నాయన్నారు. అలాగే అసంపూర్తిగా 242 భవనాలు ఉన్నాయని వీటి మరమ్మతుల కోసం 28 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ దృష్టికి నివేదిక అందజేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన కార్యక్రమాలు ఆంధ్ర రాష్ట్రంలో విజయనగరం జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 34 అంగన్వాడీ టీచర్లు పోస్టు, 2008 హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేయుటకు త్వరలో నోటిఫికేషన్ ఇస్తామన్నారు.2025-26 సంవత్సరంలో 45 బాల్య వివాహాలు అన్ని శాఖల అధికారులతో, ఫోన్ కాల్స్ తో ఆఫ్ చేసామని తెలియజేశారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిరోధించుటకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. 11 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ కోసం తెలియక అసాంఘిక కార్యక్రమాలకు, దురాచారాలకు సెల్ ప్రభావం వలన పాల్పడుతున్నారని, అలాగే అంగన్వాడీ టీచర్లు 18 సంవత్సరములు దాటిన తర్వాతే వివాహం చేసుకోవాలని గ్రామాల్లో తెలియజేసి, సమాజంలో ఉన్న అన్ని రంగాల ప్రజలకు మహిళల భద్రతపై, అలాగే అత్యాచారాలపై టోల్ ఫ్రీ నెంబర్ లు తెలియజేయాలని కోరారు. అలాగే బాలిక వివాహాల నిర్మూలన తదితర అంశాలపై అంగన్వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈమె వెంట సిడిపిఓ సుజాత, నోడల్ అధికారి నాయుడు, సూపర్వైజర్లు కృష్ణకుమారి, సూర్యకుమారి, రత్నకుమారి, రామభద్రపురం, బాడంగి మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు , తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల మోముల్లో తొంగిచూసిన ఆనందం

### విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమైన తల్లికి వందనం నిధులు

**గరివిడి, జూలై 22, ప్రభాత వార్త:**

తల్లికి వందనం నిధులు తమ తమ ఖాతాల్లో జమ కావడంతో విద్యార్థుల తల్లుల మోముల్లో ఆనందం తొంగిచూస్తోంది. తమ బిడ్డల చదువు కి ప్రభుత్వం అందించిన ఆర్థిక చేయూత తో ప్రతీ తల్లి మురిసిపోతోంది. ఎంత మంది పిల్లలు ఉన్నా, ఏ బడిలో చదివినా అర్హులైన విద్యార్థుల అందరికీ 15 వేలు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందివ్వడం పట్ల నిరుపేద విద్యార్థుల కళ్ళల్లో సంతోషం,వారి అమ్మల మోముల్లో దరహాసం వెల్లివిరిస్తోంది. తమ బిడ్డల విద్యాభ్యాసం కి ప్రభుత్వం అందించే సాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని ఆయా కుటుంబాలు ప్రభుత్వానికి కీర్తిస్తూ ఉన్నాయి. రెక్కలు ముక్కలు చేసుకుని ఎంతో శ్రమించి వచ్చే చాలీచాలని జీతపురాళ్లతో తమ పిల్లలకు చదివించుకునే నిరుపేదల కు తల్లికివందనం నిధులు తోడవడంతో పిల్లల చదువుకు ఊతమిస్తుందని ఆ పేద కుటుంబాల్లో ఆనందం పెల్లుబికుతోంది. గరివిడి మండలంలో 8,316 మంది అర్హులైన విద్యార్థులకు 15 వేలు చొప్పున 12 కోట్ల,47 లక్షల 40 వేలు నిధులు మంజూరు అయ్యాయి. (13 వేలు చొప్పున 10 ,కోట్ల 81 లక్షల,8 వేలు నిధులు) కాగా 670 మంది మంది విద్యార్థులు అనర్హులుగా ఉన్నారు. ఆదాయపు పన్ను కట్టే వారు, 300 యూనిట్లు విద్యుత్తు బిల్లు పైబడే వారు,పట్టణాల్లో 750 చదరపు గజాలు ఇంటి స్థలం ఉండే వారు,మూడెకరాల పల్లం భూమి, ఏడెకరాలు మెట్టు భూమి పైబడిన తల్లిదండ్రులు పిల్లలకు తల్లికివందనం అనర్హులుగా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో వారికి తల్లికివందనం అందనంత దూరమైంది. మంత్రి లోకేష్,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ప్రతీ తల్లి ఋణ పడి ఉంటుందని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నారు.

## పంచాయతీ ప్రత్యేక అధికారాలు ఎక్కడ!

**కురుపాం, జూలై 22, ప్రభాతవార్త :**



గిరిజన పంచాయతీ లలో ప్రత్యేక అధికారుల ను నియమించినప్పటికీ అభివృద్ధి జరగటం లేదని ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిక చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్ లు పదవి ముగిసిన నేపథ్యంలో ప్రతి గిరిజన పంచాయతీ కు ప్రత్యేక అధికారాలునియమించినప్పటికీవారికి అధికారం ఇవ్వలేదని అన్నారు.జిల్లాలో వాతావరణం మరి వర్షాలు కురుస్తున్న సందర్భంలో ప్రతి గిరిజన గ్రామాల్లో అనేక మందికి అంటూ వ్యాధులు, వైరల్ లతో పాటు మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయనిన్నారు. అనంతరం మాట్లాడుతూ భోగాపురంలో గిరిజన గ్రామంలో కనీసం పారిశుధ్యం వంటి కార్యక్రమాలు నిర్వహించవలసిన అధికారులు గ్రామాలు వైపు కన్నెత్తి చూసే దాఖలు లేవని డ్రై ఫ్రైడే కార్యక్రమం కేవలం ఫోటో లకే పరిమితమని మండిపడ్డారు. వర్షాలు కురవడంతో త్రాగు నీటి ట్యాంక్ లు పరిశుభ్రత లో విఫలం అయ్యారని పిచ్చి మొక్కలు పెరిగి మురికి కాలువల్లో చెత్త పేరుకుపోవడం దోమలకు శాశ్వత నివాస స్థలంగా మరే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించకపోతే చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## గరుగుబిల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మెరకముడిదాం, జూలై 22, ప్రభాత వార్త :**



గరుగుబిల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు వరి సాగులో తీసుకోవాల్సిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా రైతులు వరి నాట్లు వేసేటప్పుడు నారు కొనల చివర్లను తృంచుకోవాలని, దీనివలన పంట మొదటి దశ లో ఆశించే కాండం తొలుచు పురుగు గుడ్ల ను నాశనం చేయవచ్చని అలాగే వరి పంట ప్రధాన పొలం లో కాండం తొలుచు పురుగు ఉధృతి ని తగ్గించవచ్చు, అదే విధంగా వరి నారు వేర్లను సూడోమోనస్ ద్రావణం 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి లేదా క్లోరోపైరిఫోస్ 2 ఎంల్ లీటర్ నీటికి కలిపి ముంచాలి అని తెలియజేశారు.దీని వలన వేర్ల ద్వారా వచ్చే తెగుళ్లు మరియు పురుగులను నివారించవచ్చు అని తెలియజేసారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.కె. అహ్మద్ గౌస్, గ్రామ వ్యవసాయ సహాయకులు టీ. అనూష , ఎక్స. సర్పంచ్, శనపతి సత్యనారాయణ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాగూరులో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం

**గరుగుబిల్లి, జూలై 22, ప్రభాతవార్త:**



నాగూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పొలాలను సందర్శించి, ప్రస్తుత ఖరీఫ్ పరిస్థితులు, పంటల నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం, చీడపీడల సమగ్ర యాజమాన్యం, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించారు.అలాగే రాష్ట్ర "గట్టు మీద చెట్టు" కార్యక్రమంలో భాగంగా వరి పొలాల గట్లపై బంతి నారు నాటడంతో పాటు కందుల విత్తనాలను కూడా నాటడం జరిగింది గట్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు నేల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు గట్లపై మొక్కలు పెంచి, వాటిని సంరక్షించాలని, వ్యవసాయ శాఖ సూచించిన సాంకేతిక సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని తెలియచేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, శాస్త్రవేత్త స్రవంతి రైతులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓను కలిసిన పిహెచ్‌సి వైద్యులు



**పార్వతీపురం, జూలై 22, ప్రభాతవార్త:**

మండలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి విజయలక్ష్మిని కొమరాడ పి హెచ్ సి వైద్యాధికారులు బుధవారం గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ వారి పిహెచ్సి పరిధిలో ఉన్న పరిస్థితులు తీసుకుంటున్న ఆరోగ్య చర్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో విష జ్వరాలు అవకాశం ఉన్నందున ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా సీజనల్ జ్వరాలైన మలేరియా టైఫాయిడ్ తదితరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. పి హెచ్ సి పరిధిలో ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో తరచూ ఆరోగ్య తనిఖీలు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారు పిహెచ్సి పరిధిలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని ఎక్కడ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని ఆ క్రమంలో జిల్లా వైద్య శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వైద్యాధికారులు డాక్టర్ ఎం శిరీష, డాక్టర్ జి దేవేంద్ర లు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేపట్టామని టైఫాయిడ్ మలేరియా నిర్ధారణ పరీక్షలు ఎప్పటికప్పుడు గ్రామాల్లో చేపడుతూ గిరిజనుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్ ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పాము కాటుతో రెండు ఆవులు మృతి

**శృంగవరపుకోట,జూలై22, ప్రభాతవార్త :**

మండలంలోని కొట్టాం నివాసి అయిన మిడతాన అప్పలనాయుడుకు చెందిన రెండు ఆవులు మంగళవారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందాయి.రెండు ఆవులు సుమారు లక్ష రూపాయలు విలువ చేస్తాయని వీటి వలనే జీవనోపాధి పొందుతున్నానని ఇప్పుడు రెండు మృతి చెందిన వలన జీవనోపాధి కోల్పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధాప్యంలో ఉన్న నాకు ప్రభుత్వం,దాతలు సహకరించి ఆదుకోవాలని అప్పలనాయుడు వేడుకున్నారు.

## వేగావతి నది ఒడ్డున ఇసుక అక్రమ తరలింపు : గుమ్మా

**సాలూరు, జూలై 22, ప్రభాతవార్త :**



సాలూరు పట్టణంలోని ఐదోవార్డ్‌లో నివాసం ఉంటున్న 20 రజక కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా వేగవతినది ఒడ్డున తమవృత్తిలో భాగమైన బట్టలు ఉతుకుతున్నారు. ఈ మధ్యకాలంలో అక్కడ ఏటిబాడవలో రాత్రి సమయంలో పెద్దపెద్ద గుంతలు తీసి ఇసుకను నాటుబళ్లు ఇంకా ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు.దీనివలన వెళ్లే దారిలేక అలాగే రజకులు అక్కడబట్టలు ఉతకడానికి చాలా ఇబ్బందులకు గురౌతున్నారు.దీంతో ఈ విషయాన్ని పట్టణ తాహిసిల్దార్ కు అలాగే అధికారులకు ఎన్ని సార్లు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది. అందువలన బుధవారం జనసేన నాయకులు ఐదోవార్డ్ మాజీ కౌన్సిలర్ గుమ్మా.నాగార్జున ఆధ్వర్యంలో రజక సంఘం ప్రెసిడెంట్ జి.చిన్నా ఇంకా సభ్యులు వేగమతి నదిఒడ్డున ఆందోళన చేసి నిరసన చేపట్టారు.అనంతరం నాగార్జున మాట్లాడుతు ఇక్కడ ఇసుక అక్రమ రవాణా చేయడం వలన పెద్దపెద్ద గుంతలు ఏర్పడు తున్నాయన్నారు.దీనివలన ఈ ప్రదేశంలో ఉన్న ఏటి గుంతలవలన వ్యక్తి మృతి చెందిన ఘటన గుర్తు చేశారు.అలాగే ఎమ్మార్వో అలాగే మైనింగ్ అధికారులు అరికట్టాలని లేదంటే రాబోవు రోజుల్లో మరింత ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన లీడర్ ఐదోవార్డ్ మజీ కౌన్సిలర్ గొల్లపల్లి.వరప్రసాద్, జమ్ము.శ్రీను,శంకర్,తౌడు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమా చేసుకోండి .. ధీమాగా ఉండండి

**దత్తిరాజేరు ,జులై 22, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలో ఉన్నరైతులు పంటల బీమా తప్పనిసరిగా చేసుకోవాలని నాబార్డ్ ఏజీఎం నాగార్జున అన్నారు బుధవారం టీ బూర్జు వలస గ్రామంలో వ్యవసాయ అధికారి కే గోవిందమ్మ ఆధ్వర్యంలో రైతులకు పంటల బీమా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ ప్రతికూల పరిస్థితులు, ప్రభావం వలన పంటలు నష్టపోయే అవకాశం ఉండటం వలన పంట వేసిన ప్రతి రైతు కూడా పంటల భీమా ఫసల్ బీమా యోజన చేయించుకోవాలన్నారు ప్రతి ఒక్కరు పంట రుణ గ్రహీతలు వెంటనే రెన్యువల్ చేసుకున్నట్లయితే బీమా ప్రీమియం కూడా దానితోపాటు కట్టించుకుంటారు. రైతులు పంట రుణాలు తీసుకొని రైతుల దగ్గర్లో ఉన్న సిఎస్సి మీసేవ సెంటర్లో చేయించుకోవాలని తెలిపారు. పంటల బీమా ప్రీమియం ఎకరాకి వారికి 200 మొక్కజొన్నకు 165 నువ్వులకి 65 బతికి 1923 రూపాయలు బీమా చెల్లించాలన్నారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ గ్రామంలో రైతు సేవ కేంద్రాలకు వెళ్లి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ దత్తిరాజేరు గర్భం శ్రీరామరాజపురం బ్యాంక్ మేనేజర్లు గ్రామ పెద్దలు మంత్రి అప్పలనాయుడు బెజవాడ ఈశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి : సీఐ

**గరివిడి, జూలై 22, ప్రభాత వార్త:**



విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థినులు భద్రత తో మెలగాలని ఆయన కోరారు. మీతో మీ ఎస్పీ కార్యక్రమం గరివిడి పోలీసులు ఆధ్వర్యంలో స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ భవిష్యత్ కి వేదికగా నిలిచే కళాశాలలో విద్య పైనే ధ్యాస పెట్టాలని ఆయన కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు, గరివిడి ఎల్ ఐ. బి.లోకేశ్వర రావు, కళాశాల పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్ పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

## బాధిత కుటుంబానికి రూ.7,15,558 బీమా చెక్కు అందజేత



**బొబ్బిలి, జూలై 22, ప్రభాతవార్త:**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.7,15,558 విలువైన భీమా చెక్కును బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ డి. రామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణకలిసి నామినీ ఐ. భారతి అందజేశారు.మృతుడు ఐ. బంగారాజు ఈ ఏడాది మే నెలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.38 వేల ప్రీమియంతో పాలసీ తీసుకున్నారు. అయితే పాలసీ తీసుకున్న మూడు రోజులకే ఆయన అనుకోకుండా మరణించడంతో, కంపెనీ నిబంధనల ప్రకారం నామినీ అయిన ఐ. భారతి కి రూ.7,15,558 బీమా మొత్తాన్ని త్వరితగతిన అందజేసింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రతి కుటుంబం తప్పనిసరిగా జీవిత భీమా చేయించుకోవాలని సూచించారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు వంటి భవిష్యత్ అవసరాలకు భీమా ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే క్లెయిమ్‌ను వేగంగా పరిష్కరించి నామినీకి భీమా మొత్తాన్ని అందజేసిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీని అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ ముందుగానే భీమా చేయించుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ-ావీ ఆర్.ఆర్. నాయుడు, దీవీ ఎస్.ఎస్. ఆంజనేయులు, దీణజు సుకుమార్, దీణజు పవన్, దీణజు ఉదయ్ మరియు వార్డ్ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు అల్లు త్రినాథ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

**కురుపాం, ప్రభాత వార్త:**

పాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని వారికి కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు అన్నారు. శనివారం కురుపాం గ్రామంలోని గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు కలిగివుండాలని, చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని దిశానిర్దేశం విద్యార్థులకు చేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విజయనగరం | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న బంగారు ఋణ ఖాతాలకు సంబంధించి బ్యాంకు వద్ద తనఖా ఉంచబడిన ఆభరణాల బహిరంగ వేలం అమ్మకం దిగువ పేర్కొన్న బ్రాంచ్ ప్రాంగణంలో తేది.27.08.2026 న సా॥ 4.00 గం॥లకు వేలం నిర్వహించబడును.

రింగ్ రోడ్డు బ్రాంచ్, విజయనగరం. ఫోన్: 96526 56442

| క్ర.సం. | అకౌంట్ నెంబరు | ఖాతాదారుల పేరు మరియు చిరునామా | మంజూరు తేది | మంజూరు మొత్తం | స్థూల బరువు |
|---|---|---|---|---|---|
| 1 | 180189686901 | యాతగిరి త్రినాథ్ | 14.06.2023 | 1,46,000.00 | 39.70 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ.25,000/- ధరావత్తు సొమ్మును తేది.27.08.2026 మ॥ 12.00 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. 2) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. 3) విజయవంతమైన బిడ్డర్ వేలంలో పాల్గొనుటకు బిడ్ మొత్తాన్ని ఒకేసారి చెల్లించి, ఆభరణాలను తన సొంత రిస్క్ మరియు బాధ్యతతో స్వీకరించవలెను. ఏ కారణం చేతనైనా సరే, సదరు బిడ్డర్ మా బ్యాంకును ఏ విధంగానూ నిందించడానికి లేదా బాధ్యులను చేయడానికి వీలుండదు. 4) ఖాతాలో తనకా పెట్టబడిన ఆభరణాలన్నింటినీ లేదా వాటిలో కొన్నింటిని వేలం వేయాలని నిర్ణయించుకునే లేదా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా, తన పూర్తి విచక్షణతో ఎప్పుడైనా వేలాన్ని నిలిపివేసే హక్కు బ్యాంకుకు కలదు. 5) ఎటువంటి కారణం చెప్పకుండానే ఏ బిడ్‌నైనా తిరస్కరించే లేదా అంగీకరించే పూర్తి విచక్షణ బ్యాంకుకు ఉంటుంది. 6) బ్యాంకు సౌలభ్యం మేరకు వేలం ప్రక్రియను ఏ దశలోనైనా భవిష్యత్తు తేదీకి వాయిదా వేసే హక్కు బ్యాంకుకు ఉంది. దీనికి సంబంధించి ముందస్తు నోటీసు లేదా ఇతర హక్కులను కోరే అర్హత ఎవరికీ ఉండదు. 7) విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే లేదా వేలం ప్రక్రియ పూర్తి కావడానికి ఆటంకం కలిగించేలా వ్యవహరించి బ్యాంకుకు నష్టం వాటిల్లేలా చేస్తే, ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి సదరు బిడ్డర్ బాధ్యులగుదురు. 8) ఒకవేళ వేలం విఫలమైతే, బ్యాంకు మరొకసారి పత్రికా ప్రకటన జారీ చేసి, ఈ ప్రకటనలో పేర్కొన్న తేదీ తర్వాత ఏదైనా తేదీన వేలాన్ని నిర్వహిస్తుంది.

తేది: 21.07.2026, ప్రదేశం: విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

23-07pg10exHMNWJQE.qxd:23-07pg10exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1





## చైనా ఓపెన్‌లో ఉన్నతి, శెట్టిలను ఓడించిన సింధు

### పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ సంచలనం



**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2026 టోర్నమెంట్‌లో, పీవీ సింధు తన స్వదేశీ క్రీడాకారిణి ఉన్నతి హూడాపై మూడు గేమ్‌ల విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. జపాన్ ఓపెన్‌లో విజయం సాధించి మంచి ఫామ్‌లో ఉన్న ప్రపంచ 15వ ర్యాంకర్ చాంగ్‌జౌలో బుధవారం జరిగిన చైనా ఓపెన్‌లో హూడాను 21-14, 9-21, 21-10 తేడాతో ఓడించింది. అలాగే పురుషుల సింగిల్స్‌లో, ఆయుష్ శెట్టి మొదటి రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ప్రపంచ నంబర్ 11 అల్వి ఫర్హాన్‌ను మూడు గేమ్‌లలో ఓడించి సంచలనం సృష్టించాడు. యువ భారత షట్లర్ మాజీ జూనియర్ ఛాంపియన్‌ను 21-17, 5-21, 21-17 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. చైనా జట్టుతో జరిగిన పోరులో భారత డబుల్స్ జట్టుకు చాలా కష్టంగా గడిచింది. రోహన్ కపూర్-రుత్విక శివాని గద్దె, టాప్ సీడెడ్ జోడీ అయిన యాన్ జె ఫెంగ్-డాంగ్ పింగ్ హువాంగ్ చేతిలో 21-9, 21-16 తేడాతో ఓడిపోయారు. ఇక ధ్రువ్ కపిల-తనిషా క్రాస్టో కూడా జిన్ వా గువో-ఫాంగ్ హుయ్ చెన్‌ల చేతిలో వరుస గేమ్‌లలో 21-18, 21-18తో ఓడిపోయారు. పురుషుల డబుల్స్ జోడీ ఎంఆర్ అర్జున్-హరిహరన్ అమ్సకరుణన్ నాలుగో సీడ్ జోడీ వీ కెంగ్ లియాంగ్-చాంగ్ వాంగ్‌ల చేతిలో ఓటమి పాలయ్యారు.

## ఐసిసి వన్డే ర్యాంకింగ్ టాప్ 4లో

# గిల్, రోహిత్, కోహ్లీ




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌పై అద్భుత ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ ఐసీసీ పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరువయ్యాడు. అదే సమయంలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా తాజా అప్‌డేట్‌లో అగ్రస్థానంలో భారత్ ఉనికిని మరింత బలోపేతం చేశారు. మిచెల్ 802 రేటింగ్ పాయింట్లతో నెం.1 స్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 188 పరుగులు సాధించిన గిల్ ఇప్పుడు కేవలం ఒక పాయింట్ వెనుకబడ్డాడు. కోహ్లీ 767 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతుండగా, రోహిత్ 758 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. భారత్‌తో జరిగిన సిరీస్‌ను ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. సిరీస్ అంతటా నాటౌట్‌గా నిలిచి 249 పరుగులు చేసిన కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ జో రూట్ వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ తరఫున బెన్ డకెట్ 11 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 19వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. భారత్‌పై ఐదు 3 పడగొట్టిన ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఒక స్థానం ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ గుడకేష్ మోతీ ఏడు స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 9వ స్థానానికి చేరుకుని టాప్ 10లోకి ప్రవేశించాడు. భారత ఆటగాడు అక్షర్ పటేల్ కూడా 10 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 32వ స్థానానికి చేరుకుని గణనీయమైన పురోగతి సాధించాడు. బ్రేస్‌వెల్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన మూడవ స్థానానికి చేరుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అజ్మతుల్లా ఒమర్జాయ్ ఈ విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ రెండవ స్థానంలో నిలిచాడు.




## ప్రణేష్ చేతిలో గుకేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో ఎం. ప్రణేష్, ప్రపంచ ఛాంపియన్ డి. గుకేష్‌ను 39 ఎత్తులలో ఓడించి తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో గుకేష్ వరుసగా రెండవ ఓటమిని చవిచూశాడు. అనుకూలమైన స్థితిలో ఉండి ఎరిగైసి అర్జున్ చేతిలో ఓడిపోయిన మరుసటి రోజే, గుకేశ్ మళ్ళీ ప్రణేష్ చేతిలో తన ఆధిక్యాన్ని చేజార్చుకున్నాడు. కరోకాన్‌లో తెల్ల పావులతో ఆడుతున్న ప్రణేష్, మొదట్లో ఆ ఎత్తుగడ తనను ఒత్తిడికి గురిచేసినప్పటికీ, లాంగ్ కాస్లింగ్ చేసి సంక్లిష్టతలను కొనితెచ్చుకున్నాడు. గుకేష్ బలమైన క్యూసి7 మరియు ఎన్‌బి4 ఎత్తుగడలను ఎదుర్కొని, విజయం సాధించేందుకు దగ్గరగా కనిపించాడు. అయితే, డి3 వద్ద సరైన సమయంలో లభించిన పాన్ బ్రేక్ వంటి అవకాశాలను చేజార్చుకోవడంతో, అతను తన పొజిషన్‌ను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను తన రూక్‌ను బి5కు కదిపిన తర్వాత ప్రణేష్ తిరిగి పోటీలోకి వచ్చాడు, కానీ బి5 ఎత్తు ఆ యువ ఆటగాడిని పూర్తి నియంత్రణలో ఉంచింది.

# నేటి నుండి జింబాబ్వేతో టి20 సిరీస్

### టీమిండియాకు హ్యాట్రిక్ క్లీన్ స్వీప్ ముప్పు

### అదే బలహీన స్కెచ్‌తో బరిలోకి జింబాబ్వే




**న్యూఢిల్లీ:** ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో భారత బ్యాటింగ్ విభాగాన్ని కోలుకోలేని దెబ్బతీసిన బౌన్సర్ల ముప్పు, ఇప్పుడు జింబాబ్వే సిరీస్‌లోనూ టీమిండియాను తీవ్రంగా కలవరపెడుతోంది. పరుగుల వేటలో షార్ట్ పిచ్ బంతులను ఎదుర్కోలేక పదే పదే వికెట్లు పారేసుకుంటున్న టీమిండియా యువ బ్యాటర్లపై ఈ నెల 23 నుండి హరారే వేదికగా ప్రారంభమవుతున్న టీ20 సిరీస్‌లో మరోసారి పేస్ దండయాత్రకు ప్రత్యర్థి వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో టీమిండియా ఎదుర్కొన్న వరుస ఓటములకు ప్రధాన కారణం బ్యాటర్ల వైఫల్యమే. ప్రత్యర్థి ఫాస్ట్ బౌలర్లు సంధించిన పవర్ ఫుల్ షార్ట్ పిచ్ బంతులను అంచనా వేయడంలో టీమిండియా బ్యాటర్లు ఘోరంగా తడబడ్డారు. ఈ బలహీనతను పసిగట్టిన జింబాబ్వే బౌలర్లు కూడా అదే అస్త్రాన్ని ఉపయోగించేందుకు సిద్ధమయ్యారు. హరారే మైదానంలోని పిచ్‌లు ఎంతో వేగంతో పాటు అధిక ఉత్సాహపూరితమైన ఎత్తు (బౌన్స్) కలిగి ఉంటాయి. ఇది ప్రత్యర్థి ఫాస్ట్ బౌలర్లకు కొండంత బలాన్ని ఇవ్వనుంది. యూకే సిరీస్‌లో భారత ఆటగాళ్ల పరాభవాన్ని నిశితంగా గమనించిన జింబాబ్వే యాజమాన్యం, తమ జట్టులోని ధాటిగా బౌలింగ్ చేసే ఫాస్ట్ బౌలర్లను రంగంలోకి దించుతోంది. ముఖ్యంగా ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రిచర్డ్ ఎన్గారవా తన యార్కర్లతో పాటు షార్ట్ బంతులతో విరుచుకుపడటంలో దిట్ట. ఇటీవల బంగ్లాదేశ్‌పై హరారేలోనే జరిగిన టీ20 సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే 8 వికెట్లు తీసి ప్రత్యర్థులను వణికించాడు. అతనితో పాటు, పొడవాటి బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ కూడా భారత బ్యాటర్లకు పెద్ద ముప్పుగా మారనున్నాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో కేవలం 5.75 ఎకానమీతో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసి కీలక వికెట్లు పడగొట్టాడు. వీరిద్దరితో పాటు మరో ఫాస్ట్ బౌలర్ బ్రాడ్ ఈవాన్స్ కూడా తన వేగవంతమైన షార్ట్ బంతులతో భారత ఆటగాళ్లను ఇబ్బంది పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాడు.

ఈ పరిస్థితుల్లో భారత జట్టులోని పలువురు కీలక ఆటగాళ్లు ఇటీవల షార్ట్ బంతులకు వికెట్లు సమర్పించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వైభవ్ సూర్యవంశీతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ రకమైన బంతులను ఎదుర్కొనే క్రమంలో ఒత్తిడికి లోనవుతున్నారు.

వీరితో పాటు విస్ఫోటక ఓపెనర్ అభిషేక్ శర్మ, ఆల్‌రౌండర్ శివమ్ దూబే కూడా షార్ట్ పిచ్ బంతులకు ఔట్ కావడం గమనార్హం. జింబాబ్వేతో జరిగే ఈ మ్యాచ్‌లలో మన ఆటగాళ్లు తమ లోపాలను ఎంత త్వరగా సరిదిద్దుకుని, సాంకేతికతను మెరుగుపరుచుకుంటారో అనే దానిపైనే సిరీస్ ఫలితం ఆధారపడి ఉంటుంది.

## ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్ కప్‌లో నిరాశతో ప్రారంభించిన భారత్ షూటర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడల తొలి రోజున చైనా పతకాలను కైవసం చేసుకోగా, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఆఖరి సన్నాహక మ్యాచ్‌లో భారత షూటర్లు తడబడ్డారు. ఈ ఈవెంట్‌లో భారత షూటర్లకు నిరాశాజనకమైన ఆరంభం లభించింది, దేశానికి చెందిన రెండు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ జట్లలో ఏదీ కూడా క్వాలిఫికేషన్ దశను దాటి ముందుకు సాగలేకపోయింది. బుధవారం జరిగిన ప్రపంచ కప్ తొలిరోజు ఆతిథ్య చైనా ఆధిపత్యం చెలాయించి, అందుబాటులో ఉన్న రెండు స్వర్ణ పతకాలనూ కైవసం చేసుకోగా, భారత్ పతకం లేకుండానే సరిపెట్టుకుంది. పలు ప్రపంచ కప్ స్వర్ణ పతక విజేతలైన సురుచి ఇందర్ సింగ్, కేదార్లింగ్ ఉగన్వేల జోడి 577 మొత్తం స్కోరుతో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఇందులో సురుచి 292, కేదార్లింగ్ 285 స్కోరు సాధించారు.

కేవలం మొదటి నాలుగు జట్లు మాత్రమే ముందుకు వెళ్లే క్రమంలో, చైనా రెండు ఫైనల్ స్థానాలను దక్కించుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని చాటుకుంది. వీరిలో ఒకరైన యావో కియాన్‌క్సున్ మరియు హు కై కలిసి 591 స్కోరు సాధించి క్వాలిఫికేషన్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. భారత్‌కు చెందిన రెండవ జోడీ సైన్యం, కమల్‌జీత్ కూడా 577 పరుగులు చేసినప్పటికీ, వరుసగా 288, 289 స్కోర్లతో 11వ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది.




### ముడిచమురు, టారిఫ్ ఎఫెక్ట్:

# ఇన్వెస్టర్ల సంపద 4.2 లక్షలకోట్లు ఆవిరి

### నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి,జులై 22:** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడం, ఇరాన్‌కు సంబంధించిన భౌగోళిక ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చడం, అమెరికా ప్రకటించిన కొత్త టారిఫ్ విధానం ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలతో ముగిశాయి. గత 10 ట్రేడింగ్ సెషన్లలో ఇదే అతిపెద్ద పతనంగా నమోదైంది. మార్కెట్ పతనంతో పెట్టుబడిదారుల సంపదలో సుమారు రూ.4.2 లక్షల కోట్లు ఆవిరైనట్లు బీఎస్ఈ గణాంకాలు వెల్లడించాయి. నిఫ్టీ 50 సూచీ 191.45 పాయింట్లు కోల్పోయి 23,996.25 వద్ద ముగియగా, సెన్సెక్స్ 715.06 పాయింట్లు పడిపోయి 76,755.05 వద్ద స్థిరపడింది. వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ ప్రధాన సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.అమెరికా మరోసారి ఇరాన్‌పై వైమానిక దాడులు జరపడంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా ఎగిశాయి. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతి చేసుకునే జనరిక్ ఔషధాలపై దశలవారీగా భారీ టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించడం కూడా పెట్టుబడిదారుల ఆందోళనను పెంచింది. ఇరాన్‌కు సంబంధించిన భౌగోళిక పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండటంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరిగింది.ముడి చమురు ధరలకు మళ్లీ జోష్అమెరికా వరుసగా 11వ రాత్రి కూడా ఇరాన్‌పై సైనిక దాడులు నిర్వహించడంతో బుధవారం అంతర్జాతీయ ముడి చమురు ధరలు దాదాపు 4 శాతం ఎగిశాయి.ప్రపంచ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 3.5 శాతం పెరిగి 94.20 డాలర్లకు చేరగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 3.8 శాతం పెరిగి 87.56 డాలర్ల వద్ద ట్రేడైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతి చేసుకునే జనరిక్ ఔషధాలపై కొత్త టారిఫ్ విధానాన్ని ప్రకటించారు. దీనితో ఫార్మా రంగ షేర్లపై కూడా ఒత్తిడి పెరిగింది.ట్రంప్ ప్రకటించిన ప్రణాళిక ప్రకారం ంచ్చే ఆగస్టు 1 నుంచి వచ్చే రెండేళ్ల పాటు దిగుమతి జనరిక్ ఔషధాలపై సున్నా శాతం టారిఫ్ కొనసాగుతుంది. ఆ తరువాత ఒక సంవత్సరం పాటు 100 శాతం టారిఫ్ అమల్లోకి వస్తుంది.అనంతరం 200 శాతం టారిఫ్ విధించబడుతుంది.ఈ నిర్ణయం భారతీయ జనరిక్ ఔషధ ఎగుమతులపై భవిష్యత్తులో ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళనతో మార్కెట్లలో ప్రతికూల ప్రభావం కనిపించింది. మార్కెట్లకు ప్రధానంగా ఐసిఐసిఐబ్యాంకు 1.60శాతం, రిలయన్స్ 1.51శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.99శాతం నిఫ్టీపై ఒత్తిడి తెచ్చాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.05శాతం, స్మాలక్‌క్యాప్‌సూచీ 1.39శాతం క్షీణించింది. బిఎస్ఇలో 1458 కంపెనీలు పెరిగితే 2780 కంపెనీలు క్షీణించాయి. 193 స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు సెప్టెంబరు ఫ్యూచర్‌ధరలు బ్యారెల్‌కు 94.77 డాలర్లుగా ఉన్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 96.59గా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ల 1.22శాతంపెరిగి రూ.1,44,623కి చేరాయి.




### వార్ ఎఫెక్ట్:

# బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ 95.19 డాలర్లు




**ముంబయి,జులై 22:** అమెరికాఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఆరు వారాల తర్వాత తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును దాటి ట్రేడవుతూ ప్రపంచ ఇంధన మార్కెట్లలో ఆందోళనలను పెంచింది. మధ్యప్రాచ్య ప్రాంతం నుంచి చమురు సరఫరాలకు అంతరాయం ఏర్పడే అవకాశాలపై పెట్టుబడిదారులు ఆందోళన చెందడంతో ధరలు వేగంగా పెరిగాయి.రియల్‌టైమ్ మార్కెట్ డేటా ప్రకారం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:15 గంటల సమయంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 95.19 డాలర్ల వద్ద ట్రేడవుతూ 4.23 శాతం లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో అమెరికా ప్రమాణ ముడి చమురు వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర కూడా గణనీయంగా పెరిగింది. అమెరికాదాడులతో ముడి చమురు ధరల పెరుగుదల మరింత వేగం అందుకుంది.ఇక ఎర్ర సముద్రం ప్రాంతంలో కూడా ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న యెమెన్ హౌతీ తిరుగుబాటు దళాలు, సౌదీ అరేబియాతో సంబంధాలు ఉన్న నౌకలపై నౌకాదళ దిగ్బంధనం విధిస్తామని హెచ్చరించాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో కొన్ని చమురు ట్యాంకర్లు తమ ప్రయాణ మార్గాలను మార్చుకున్నట్లు వార్తలు వచ్చాయి. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి ప్రాంతాల్లో ఒకటైన మధ్యప్రాచ్యం నుంచి ముడి చమురు ఎగుమతులకు అంతరాయం ఏర్పడే అవకాశాలపై ఆందోళనలు పెరిగాయి. ఇదిలా ఉండగా, ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు ప్రయత్నించిన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెండు చమురు ట్యాంకర్లను అడ్డుకుని నిలిపివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. దీంతో ప్రపంచ చమురు సరఫరాలపై కొత్త ఆందోళనలు నెలకొన్నాయి.తాజా పరిణామాల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ ధరలు జూన్ ప్రారంభం తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. అమెరికాఇరాన్ మధ్య ఘర్షణలు మరింత ముదిరితే ప్రపంచ చమురు సరఫరాలకు దీర్ఘకాలిక అంతరాయం ఏర్పడే ప్రమాదాన్ని మార్కెట్లు ముందుగానే అంచనా వేస్తూ ధరలను పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులుఅంచనావేస్తున్నారు.

## పేస్ స్టాక్‌బ్రోకింగ్‌పై సెబీ రూ.4 లక్షల జరిమానా

**ముంబై:** యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ ట్రేడింగ్ ఫ్రంట్‌రన్నింగ్ కేసు దర్యాప్తులో రికార్డుల నిర్వహణలో లోపాలు, అలాగే విచారణ సమయంలో తప్పుదారి పట్టించే సమాచారం అందించినందుకు పేస్ స్టాక్ బ్రోకింగ్ సర్వీసెస్ సంస్థపై సెబీ రూ.4 లక్షల జరిమానా విధించింది. ఈ ఉత్తర్వులో పేస్ స్టాక్ బ్రోకింగ్ సంస్థ ఫ్రంట్‌రన్నింగ్‌కు పాల్పడిందని సెబీ నిర్ధారించలేదు. సంస్థ నిబంధనలకు




అనుగుణంగా రికార్డులను నిర్వహించకపోవడం, దర్యాప్తుకు అవసరమైన కీలక సమాచారాన్ని సమర్పించడంలో విఫలమవడంపైనే చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. దర్యాప్తు సందర్భంగా మొత్తం 93 ట్రేడింగ్ లావాదేవీలకు సంబంధించిన ట్రేడర్‌ప్రత్యేక ఐపి అడ్రస్ వివరాలను పేస్ సమర్పించలేదని సెబీ తెలిపింది. ప్రతి ఆర్డర్‌ను ఏ డీలర్, ఏ ట్రేడింగ్ టెర్మినల్ ద్వారా అమలు చేశారో స్పష్టంగా గుర్తించగలిగే విధంగా రికార్డులు నిర్వహించడం స్టాక్ బ్రోకర్ల బాధ్యత అని నియంత్రణ సంస్థ గుర్తుచేసింది. ఈ విషయంలో పేస్ స్టాక్ బ్రోకింగ్ తన వాదనలో, సాంకేతిక పరిమితులు మరియు కోవిడ్ మహమ్మారి కాలంలో ఏర్పడిన ఇబ్బందుల కారణంగా నిర్దిష్ట ట్రేడర్లు ఉపయోగించిన ఐపిఅడ్రస్‌లను గుర్తించడం సాధ్యం కాలేదని తెలిపింది. ఆ వాదనలకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ సెబీ ఆ వివరణను తిరస్కరించింది. సెబీ ఉత్తర్వు ప్రకారం, ప్రతి వ్యక్తిగత ట్రేడర్‌కు సంబంధించిన మ్యాక్ ఐడి, ఐపి అడ్రస్లను ఖచ్చితంగా గుర్తించి అనుసంధానించలేకపోయామని పేస్ స్వయంగా అంగీకరించింది. దీంతో స్టాక్ బ్రోకర్లకు వర్తించే రికార్డు నిర్వహణ నిబంధనలను సంస్థ ఉల్లంఘించినట్లు సెబీ తేల్చింది. అదనంగా, ట్రేడింగ్ టెర్మినల్ రిజిస్ట్రేషన్ల నిర్వహణలో కూడా పేస్ నిర్లక్ష్యం వహించిందని సెబీ గుర్తించింది.




## నిరాశపరిచిన డాక్టర్ రెడ్డీస్

### నికర లాభం రూ.444 కోట్లు

**ముంబయి,జులై 22:** డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ తొలి త్రైమాసికం ఫలితాల్లో బలహీన పనితీరును నమోదు చేసింది. ఆపరేటింగ్ మార్జిన్లు భారీగా క్షీణించడంతో కంపెనీ సమీకృత నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 68.7 పడిపోయి రూ.444 కోట్లకు పరిమితమైంది. మార్కెట్ అంచనాలప్రకారం కంపెనీ రూ.737 కోట్ల నికర లాభాన్ని నమోదు చేస్తుందని భావించినప్పటికీ, వాస్తవ ఫలితం రూ.444 కోట్లుగానే నమోదైంది.ఆదాయం కూడా తగ్గింది. గత ఏడాది తొలి త్రైమాసికంలో రూ.8,572 కోట్లుగా ఉన్న ఆదాయం ఈసారి 5.5 తగ్గి రూ.8,100 కోట్లకు చేరింది. నికర లాభం: రూ.1,418 కోట్ల నుంచి రూ.444 కోట్లకు తగ్గితే ఆదాయం రూ.8,572 కోట్ల నుంచి రూ.8,100 కోట్లకు చేరింది. ఎబిడిటా రూ.2,173 కోట్ల నుంచి రూ.861 కోట్లకు చేరింది. విశ్లేషకులు రూ.1,398 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. ఎబిడిటా మార్జిన్ కూడా గత ఏడాది 25.3 నుంచి 10.6 కు పడిపోవడం ఆపరేటింగ్ పనితీరులో బలహీనతను స్పష్టంగా చూపించింది. మార్కెట్ అంచనా 17శాతం గా ఉండగా, వాస్తవ మార్జిన్ దానికంటే చాలా తక్కువగా నమోదైంది. ఇతర ఆదాయం మాత్రం పెరిగింది. గత ఏడాది రూ.290 కోట్లుగా ఉన్న ఇతర ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.355 కోట్లకు చేరింది.

## ఇండస్ ఇండ్ బ్యాంక్ నికరలాభం రూ.1003 కోట్లు

**ముంబయి,జులై 22:** ప్రైవేట్ రంగంలోని ఇండస్‌ఇండ్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. బ్యాంక్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 46.5 శాతం పెరిగి రూ.684 కోట్ల నుంచి రూ.1,003 కోట్లకు చేరుకుంది.బ్యాంక్‌కు సంబంధించిన నికర వడ్డీ ఆదాయం కూడా స్వల్పంగా పెరిగి రూ.4,640 కోట్ల నుంచి రూ.4,685 కోట్లకు చేరింది. ఇదే సమయంలో ఆపరేటింగ్ లాభం 1.2 శాతం వృద్ధితో రూ.2,652 కోట్ల నుంచి రూ.2,683 కోట్లకు పెరిగింది.ఆస్తుల నాణ్యత లో కూడా మెరుగుదల కనిపించింది. గ్రాస్ ఎన్‌పీఏ 3.43 శాతం నుంచి 3.25 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 1 శాతం నుంచి 0.95 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ 3.46 శాతం నుంచి 3.57 శాతానికి మెరుగుపడింది.ఇక రానిబాకీలకోసం కేటాయింపులు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ త్రైమాసికంలో బ్యాంక్ రూ.1,340 కోట్ల ప్రొవిజన్లు చేయగా, గత త్రైమాసికంలో ఇవి రూ.1,484 కోట్లు ఉన్నాయి.




## ఉద్యోగులకోసం ఏఎస్ఎంఎల్ రూ.22 లక్షల స్టాక్‌గ్రాంట్ బోనస్!

**న్యూఢిల్లీ,జులై 22:** సెమీకండక్టర్ రంగంలో చిప్ తయారీ కంపెనీ ఏఎస్ఎంఎల్ హోల్డింగ్ ఎన్వీ తమ ఉద్యోగులను కాపాడుకునేందుకు ఒక భారీ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. కంపెనీలో దీర్ఘకాలం పాటు కొనసాగే ఉద్యోగులకు 20,000 యూరోలు అంటే రూ. 22 లక్షలవరకూ షరతులతో కూడిన స్టాక్ గ్రాంట్‌ను అందించనున్నట్టు వెల్లడించింది. కృత్రిమ మేధ కారణంగా ఆధునాతన చిప్‌లకు డిమాండ్ విపరీతంగా పెరగడంతో ఈ రంగంలో ఏర్పడిన తీవ్రమైన నిపుణుల కొరతను అధిగమించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ టెక్నాలజీ దిగ్గజం, ఈ రిటెన్షన్ బోనస్ పథకాన్ని 2027 జనవరి 1 నుంచి ప్రారంభించనుంది. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే ఉద్యోగులు 2030 చివరి వరకు కంపెనీలో కొనసాగాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఎస్ఎంఎల్‌లో సుమారు 44,500 మంది ఉద్యోగులు ఉండగా, అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని కంపెనీ స్పష్టం చేసింది. ఉద్యోగుల గత పనితీరుకు గుర్తింపుగా, భవిష్యత్తులో పెరగనున్న పనిభారానికి ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను అందిస్తున్నట్లు వివరించింది. ఈ స్టాక్ గ్రాంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఏఎస్ఎంఎల్ ఉద్యోగుల్లో సగానికి పైగా నెదర్లాండ్స్‌లో పనిచేస్తుండగా, సుమారు 8,500 మంది అమెరికాలో ఉన్నారు. ఇటీవల ఏఎస్ఎంఎల్ బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ 2.92 బిలియన్ యూరోల నికర లాభాన్ని ఆర్జించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.